## దళారుల దోపిడీని అరికట్టేందుకే ధాన్యం కొనుగోలు కేంద్రాలు



నవతెలంగాణ-నెక్కొండ రూరల్

ఆరుగాలం శ్రమించిన అన్నదాతను సరుకు నాణ్యతలేమి పేరుతో దళారుల దోపిడీని అరికట్టేందుకే రైతు ఉత్పత్తిదారుల, సొసైటీల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తూ గరిష్ట మద్దతు ధరకు కొనుగోలు చేస్తోందని వెంకటాపురం సర్పంచ్ జి.కుమార్, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ యాసం బాలకృష్ణలు అన్నారు. మండలంలోని వెంకటాపురంలో రైతు ఉత్పత్తిదారుల సంఘం( ఎఫ్‌సిఎల్) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ గుండవరం అపర్ణ రవీందర్‌రావు, సొసైటీ వైస్ చైర్మన్ రోజనాల సంపత్ కుమార్, సీఈఓ ఒర్రె అజిత్, కొనుగోలు సెంటర్ నిర్వాహకులు బోళ్ల భూపాల్, రైతులు యాదగిరి, జంపన్న, సుంకరి సత్యం, డైరెక్టర్లు యాసం కుమారస్వామి, కొండపల్లి. శోభరాణి, తొగరు. యాకయ్య కదిరే . వీరన్నలు పాల్గొన్నారు.


# నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

ఆదివారం 21 మే 2023




## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన నాగుర్ల



నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రానికి చెందిన గోనెల అశోక్ ముదిరాజ్ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర రైతురుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పరామర్శించి, ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ నాగుర్ల వెంకన్న మాట్లాడుతూ అవసరం ఉన్నప్పుడు నన్ను సంప్రదించాలని, ఆపత్కాలంలో మీకు పెద్దన్నల అండగా ఉంటానని, ఏ కష్టం వచ్చినా నేనున్నానని, అధైర్యపడవద్దని భరోసానిచ్చారు. నాగూర్ల వెంట బీసి రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వరికెల కిషన్ రావు, ఆరె సంఘం జిల్లా కార్యదర్శి నాగుర్ల సంతోష్, ముదిరాజ్ సంఘం సొసైటీ వైస్ చైర్మన్ గోనెల రమేష్, డైరెక్టర్ తాళ్ళ రవి, గోనెల సంతోష్, గోనెల రమేష్, తాళ్ళ శంకర్, తాళ్ళ పున్నంచందర్, లోకటి నగేష్, రంజిత్, అట్టెం బాబు, చెన్నబోయిన రాజు, రాకేష్, కిషోర్, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం షరతులు ఎత్తివేయాలి

### వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రసాద్





నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం జీవో 58, 59లలో పేర్కొన్న షరతులను ఎత్తేసి పేదలకు పట్టాలివ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రసాద్ డిమాండ్ చేశారు. శనివారం హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలకేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులు సారంపల్లి వాసుదేవరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం షరతులు ఎత్తివేయకపోతే ఎల్కతుర్తిలో ఇండ్లను కట్టించినట్టే అంతటా కట్టిస్తామన్నారు. పట్టాలు ఇవ్వకపోగా బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఇలాంటి బెదిరింపులకు, కేసులకు భయపడమన్నారు. గుడిసెలు వేసుకున్న భూములను వదిలేప్రసక్తే లేదన్నారు. గుడిసెవాసులు వేసుకున్న స్థలాల్లో సర్వే చేసి కలెక్టర్ వెంటనే పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ పేదల పక్షానవుంటారా? లేక భూ కబ్జాదారుల పక్కన వుంటారో తేల్చుకోవాలన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామి మేరకు ప్రతియేటా 1 లక్ష ఇండ్ల చొప్పున 8 లక్షల డబుల్ బెడ్రూంఇండ్లను నిర్మించి ఇవ్వాల్సి వుండగా, కేవలం 3 లక్షల ఇండ్లను మాత్రమే పూర్తిచేశారన్నారు. ఎల్కతుర్తి సుందరయ్యనగర్‌లో పేదలు నిర్మించుకున్న కాలనీకి మంచినీటి వసతిని కల్పించాలని, వీధి దీపాలతోపాటు రోడ్లను నిర్మించాలని స్థానిక అధికారులు, సర్పంచ్‌ను డిమాండ్ చేశారు.

### 'పుచ్చలపల్లి' ఆదర్శప్రాయుడు : బొట్ల చక్రపాణి

కులవ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన పుచ్చలపల్లి సుందరయ్య అందరికీ ఆదర్శప్రాయుడు అని సిఐటియు హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి అన్నారు. ఎల్కతుర్తిలో సుందరయ్యనగర్‌గా వెలిసిన ఈ ప్రాంతంలో ప్రారంభించుకున్న ఈ కార్యాలయం విజ్ఞాన కేంద్రంగా వెలసిల్లాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులు సారంపల్లి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ మీ పోరాటం వృథాకాలేదని, మీరు చేసిన పోరాట ఫలితంగా 120 ఇండ్లను నిర్మించుకోవడమే కాకుండా వ్యవసాయ కార్మిక సంఘానికి కార్యాలయాన్ని నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. తొలుత ఈ కార్యక్రమంలో పతాకాన్ని సారంపల్లి వాసుదేవరెడ్డి ఆవిష్కరించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుమ్మడిరాజుల రాములు మాట్లాడుతూ ఇక్కడ భూపోరాటం ఈస్థాయికి చేరుకోవడానికి ఎన్నో వ్యయప్రయాసాలను ఎదుర్కొన్నామన్నారు. పేదలకు పట్టాలివ్వాలని ఈనెల 29న తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడిలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు స్వరూప, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అశోక్, స్వరూప, సతీష్, మమత, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సిద్ధాంతం ఆదర్శప్రాయం



### ఎమ్మెల్యే, మంత్రిని అయ్యానంటే అంబేద్కర్ పుణ్యమే

### ప్రతి ఒక్కరూ అంబేద్కర్ సిద్ధాంతాన్ని పాటించాలి

### కేశవపురంలో విగ్రహం ఏర్పాటు అభినందనీయం

### పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-రాయపర్తి

సమాజంలో విశాలభావాలు పెంపొందించేందుకు అంబేద్కర్ సిద్ధాంతాలు ఎప్పటికీ అమరం, ఆదర్శప్రాయమని దేశ ప్రజలందరికీ స్వేచ్ఛ, సాంఘిక, ఆర్థిక, రాజకీయ సమ న్యాయం చేకూర్చేందుకు డాక్టర్ బీఆర్.అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయం అని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం మండలంలోని కేశవపురంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీఆర్.అంబేద్కర్ గ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అంబేద్కర్ సిద్ధాంతం విశ్వజనీయం అన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకోసం తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది అని తెలిపారు. అంబేద్కర్ దళితుల విమోచనానికి ప్రవచించిన సిద్ధాంతాలు నేడు విశ్వవ్యాప్తంగా ఆచరించడం జరుగుతుందన్నారు. ప్రపంచంలో ఏ మూలలో నైనాసరే అణగారిన వర్గాల వారు ఉన్నారంటే వారి జీవితాల్లో వెలుగు నింపేందుకు అంబేద్కర్ సిద్ధాంతాల వైపు ఎదురుచూడ్డం జరుగుతున్నది అని తెలిపారు. డాక్టర్ బీఆర్.అంబేద్కర్ కొందరివాడు కాదని అందరివాడన్నారు. బహుజనలు అన్నిరంగాల్లో రా జించాలంటే విద్య అవసరమని భావించి డాక్టర్ బీఆ ర్.అంబేద్కర్ విద్య,ఉద్యోగాల కోసం రాజ్యాంగంలో రిజర్వేషన్లను కల్పించారని అన్నారు.

రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ద్వారానే మనకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సీఎం కేసీఆర్ దళిత బంధు పథకాన్ని ప్రారంభించారని వివరించారు. దేశంలో ఏరాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణలో దళితుల ఆర్థిక ప్రగతికోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకమైన పథకాలను ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. కేశవపురం గ్రామానికి మరిన్ని డబల్ బెడ్ రూమ్‌ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అతి త్వరలో సాగునీరు అందిస్తానని తెలిపారు. నేనుసైతం ఎమ్మెల్యే, మంత్రిని అయ్యానంటే అది భారతరత్న డాక్టర్ బీఆర్.అంబేద్కర్ పుణ్యమే అని చెప్పారు. ఆయన సిద్ధాంతం నిత్యనూతన ప్రవాహం వంటిదని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, రాయపర్తి జెడ్పీటీసీ రంగుకుమార్, తొర్రూరు జెడ్పిటిసి శ్రీనివాస్, పొలిటికల్ జేఏసీనాయకుడు కత్తి వెంకటస్వామి, తహశీల్దార్ కుసుమ సత్యనారాయణ, ఎంపీడీఓ కిషన్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు నర్సింహానాయక్, సర్పంచ్ ఎల్లమ్మ యాకయ్య, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, యూత్ మండల అధ్యక్షుడు సాగర్‌రెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కృష్ణ, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బంది కలిగించవద్దు : అడిషనల్ కలెక్టర్



నవతెలంగాణ-ఎల్కతుర్తి

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి ఆదేశించారు. శనివారం మండలకేంద్రంలోని మార్కెట్ యార్డ్‌ను ఆమె పరిశీలించారు. సంబంధిత అధికారులతో మాట్లాడుతూ వరిధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు పంపించాలని సూచించారు. లారీలను పంపిస్తామని హామీ ఇచ్చారు. రైతులు కూడా ధాన్యాన్ని తేమ లేకుండా, తాలు లేకుండా తీసుకురావాలన్నారు. మిల్లర్లు ఎలాంటి ఇబ్బంది పెట్టిన తమ దష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం గ్రామంలోని సొసైటీ ఆధ్వర్యంలో, చేపట్టిన వారి దానిని కొనుగోలు కేంద్రాలను సైతం పరిశీలించారు.

అదనపు కలెక్టర్ వెంట తహశీల్దార్ గుజ్జుల రవీందర్‌రెడ్డి, ఎంపీపీ మేకల స్వప్న, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు కడారి రాజు, ఎంపీడీవో తూర్పాటి సునీత ,ఐకెపి ఎపిఎం రవీందర్ ,సర్పంచ్ నిరంజన్ రెడ్డి, కవిత, తదితరులున్నారు.

# అర్ధరాత్రి దాడులు.. బెదిరింపులు ఎవరి కోసం..?



### రెవెన్యూ, పోలీసులు ఎవరి పక్షమో తేల్చుకోవాలి

### చట్టాన్ని ఉన్నోడికి చుట్టంలా చేస్తే ఊరుకునేది లేదు..

### పేదల ప్రతిఘటనకు అధికారులదే బాధ్యత

### సీపీఎం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య

నవతెలంగాణ-నర్సంపేట

రెవెన్యూ, పోలీసులుభూకబ్జాదారుల పక్షమా. .పేదల పక్షమో తేల్చుకోవాలి..అర్ధరాత్రి గుడిసెల్లో చొరబడి భయభ్రాంతులకు గురిచేసే చర్యలకు ప్రతిఘటించడానికి సిద్ధంగాఉన్నామని సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య అన్నారు. శనివారం ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రంగయ్య మాట్లాడు తూ పట్టణంలోని కాకతీయనగర్ వద్ద సర్వే నెంబర్ 601 లోని 1.39 ఎకరాల ప్రభుత్వభూమిలో పేదలు గుడిసెలువేసుకొని రెండున్నరేళ్లుగా నివాసం ఉంటున్నారన్నారు. భూకబ్జాదారులు పేదలపై దాడులు చేసి భయాభ్రాంతులకు గురిచేశారని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో తహశీల్దార్ సర్వేచేసి ప్రభుత్వ భూమిగా తేల్చి ఖాళీచేయమని సీపీఐ(ఎం) నాయకత్వం, పేదలపై కేసులు పెట్టారని గుర్తుచేశారు. ఇటీవల అకాల, వడగండ్లవర్షాలకు గుడిసెలు కొట్టుకపోగా అదే స్థానంలో పేదలు తిరిగిమరమత్తులు చేసుకొని సరిచేసుకొంటున్నారని దీనిని సీఐ కొంత మంది భూకబ్జాదారులను వెంటేసుకొని అర్ధరాత్రి వచ్చి ఖాళీ చేయాలంటూ బెదిరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. భూకబ్జాదారులతో పోలీసుకు ఉన్న సంబంధం ఏంటాని ప్రశ్నించారు. పేదల గుడిసెలను కాపాడాలని కోర్టును ఆశ్రంచగా స్టే ఇచ్చి ఇట్టి భూమి ప్రభుత్వానికి అవసరం ఉన్నట్లయితే మరోచోట పేదలకు ప్రత్యామ్నాయం చూపాలని రెవెన్యూశాఖను ఆదేశించిందన్నారు.

గుడిసెల వద్దకు మరోసారి వచ్చి బెదిరింపులకు పాల్పడితే కంటెం ఆఫ్ ద కోర్టుకు వెళ్లాల్సి వస్తుందని స్పష్టం చేశారు. భూకబ్జాదారులతో పోలీసులు కుమ్మక్కై పేదలపై అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. ఇటివల పట్టణనడిబొడ్డున సర్వే నెంబర్ 204లోని ప్రభుత్వ భూమిలో అక్కడ ఉన్న పేదలను కొందరు రియల్టర్లు బెదిరించి ఖాళీ చేయించి మొరం పోసి చదును చేశారని దానిని రెవెన్యూ పోలీసులు ఎందుకు అడ్డుకొనే చర్యలు ఎందుకు చేపట్టలేదన్నారు. అదే పేదలు ఉండేం దుకు 60గజాల భూమిలో గుడిసెలు వేసుకొని మాత్రం అధికారులు ఖాళీ చేయించడానికి నానాపాట్లు పడడం వెనుక మతలబు ఏంటాన్నారు. ప్రభుత్వం పేదలకు ఇండ్లు, ఇండ్లస్థలాలు ఇస్తామని హామీఇచ్చిందని 8 ఏళ్లగా ఆశగా ఎదురుచూసి ఎక్కడికక్కడా ప్రభుత్వ భూముల్లో తలదాచుకొనేందుకు గుడిసెలువేసుకొనినివసిస్తున్నారన్నారు.

వరంగల్ నగరంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో 10వేల మందిపేదలు గుడిసెలు వేసుకొని ఉంటున్నారని చెప్పారు. ఇదే పోరాట స్ఫూర్తితో రాష్ట్రంలోని 27జిల్లాలలో 67కేంద్రాలలో అక్కడి పేదలు గుడిసెలు వేసుకొని జీవనాన్ని సాగిస్తున్నారన్నారు. అనేక భూకబ్జాదారుల, పోలీసుల దాడులను ఎదుర్కొంటూ ఇక్కడి నుంచి ఖాళీచేసి వెళ్లేది లేదని ప్రాణాలను లెక్కచేయకుండా పేదలు గుడిసెలను కాపాడుకుంటు న్నారని తెలిపారు.చివరకు రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చి జివో 58 ద్వారా పట్టాలు ఇచ్చిఇంటి నిర్మాణానికి రూ.3 లక్షల ఆర్థిక సహాయం చేస్తామని ప్రకటించిందన్నారు. ఇలా ప్రభుత్వమే పేదల పట్ల సానుకూలంగా ఉంటే నర్సంపేటలో మాత్రం అందుకు భిన్నంగా అధికారులు వ్యవహరిస్తూ గుడిసెలను ఖాళీ చేయించేందుకు పూనుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.

చట్టాన్ని ఉన్నోడికి చుట్టంగా చేస్తే ఊర్కునే ప్రసక్తేలేదని స్పష్టంచేశారు. గుడిసెలలను కాపాడుకోవడానికి ఎంతటి త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నామని పోలీసుదాడులను తిప్పికొట్టే ప్రతిఘటనలో జరిగే పరిణామాలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. సీపీఐ(ఎం) పట్టణకార్యదర్శి హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ పట్టణంలోని సర్వే నెంబర్ 702, 111,204,56,813 సర్వేనెంబర్‌లోని కోట్ల విలువైన భూములను కబ్జా చేస్తుంటే కాపాడలేని అధికారులు జానెడు జాగలోగుడిసెలు వేసుకొని నివస్తున్న పేదలపై జులుం ప్రదర్శించడం అన్యాయమన్నారు. వెంటనే జిల్లా అధికారులు స్పందించాలని పేదల గుడిసెలను కాపాడి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే తీవ్రపోరాటాలు చేసైనా రక్షించుకోవడానికి వెనుకాడమన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొరబోయిన కుమారస్వామి, జిల్లా కమిటి సభ్యులు నమిండ్ల స్వామి, ముంజాల సాయిలు, అనంతగిరి రవి, పట్టణ నాయకులు గడ్డమీద బాలకృష్ణ, కందికొండరాజు పాల్గొన్నారు.

## సీపీఐ ప్రజా గర్జన విజయవంతం చేయండి

### సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి




నవతెలంగాణ-నెక్కొండ

జూన్ 4న కొత్తగూడెంలో జరుగు భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ప్రజా గర్జన మహా సభను లక్షలాది మందితో జయప్రదం చేయాలని సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పనికిర గుట్ట కింద గుడిసెల దగ్గర సీపీఐ నెక్కొండ మండల కార్యదర్శి కామ్రేడ్ కందిక చెన్నకేశవులు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కార్యదర్శి మేకల రవి మాట్లాడుతూ కేంద్రంలో కుల, మత బేధాలతో ప్రజలను రెచ్చగొట్టి ఓటు బ్యాంకుకోసం ఇబ్బంది తహతహలాడుతున్న మతోన్మాద బీజేపీని బొంద పెట్టాలని బీజేపీ హటావో దేశ్‌కె రక్షావో నినాదంతో సీపీఐ చేపట్టిన ఇంటింటికి ప్రజాపోరు యాత్ర ముగింపు సభను కొత్తగూడెంలో ప్రజాగర్జన పేరుతో నిర్వహించే సభను అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని మతోన్మాద ఉన్మాదుల నుండి ఈ దేశాన్ని రక్షించాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ దేశానికి కీర్తి ప్రతిష్ట తీసుకువచ్చేందుకు బంగారు పతకాలను సాధించే మహిళ రెజర్లపై లైంగిక వేధింపులు జరిగిన పట్టించుకునే నాధుడే లేడని బిజెపి దుర్మార్గపు ఆలోచనలను తుంచి వేసేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కామ్రేడ్ పంజాల రమేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను తుంగలోతొక్కాయని, కర్ణాటకలో ఓటమిని జీర్ణించుకోలేక కొత్త నాటకీయ రాజకీయ పరిణామాలతో 2000 నోట్ల రద్దుపేరుతో ప్రజల ఆలోచనలను మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. గుడిసెలు వేసుకున్న ప్రతిఒక్కరికి 58 జీవో ప్రకారం పట్టాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాలను డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మియాపురం గోవర్దనచారి, ఎస్ఐఎఫ్‌డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు పాలకకవిత, జిల్లా సంపత్‌రెడ్డి, కనుకుల దేవపాల, మెరుగు మల్లయ్య, మనుబోతుల ఉప్పలయ్య, మైదం యాకయ్య, సింగం వెంకటలక్ష్మి, ముడుసు నరసింహస్వామి, లక్ష్మీ, నీరటి రజిత, ఏడరాధిక, ముడుసు పద్మ, మొగపోతుల సావిత్ర , ఎండిఫయాజ్, బక్కి నర్సయ్య, బాగాతి బిక్షపతి, కనుకుల బాబు పాల్గొన్నారు.

## అధికారుల అలసత్వంతోనే బాలుడిపై కుక్కల దాడి

### సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నలిగంటి రత్నమాల



నవతెలంగాణ-వరంగల్

బాలుడిపై కుక్కల దాడి అధికారుల అలసత్వమేనని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నలిగంటి రత్నమాల అన్నారు. ఏసీరెడ్డినగర్ సీపీఎం కార్యాలయం శనివారం దుర్గయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా నలిగంటి రత్న మాల హాజరై మాట్లాడారు. ఎక్కడ కూడా కుక్కలు, కోతులు విపరీతంగా పెరుగుతున్నా యని, వీటిని అరికట్టడంలో బల్దియా అధికారులు విఫలమయ్యారన్నారు. ఎంజీఎంలో కుక్క కాటుకు కనీసం మందులు లేవన్నారు. ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధిని తెలుపాలి. కుక్కల దాడికి మృతి చెందిన బాలుడికి రూ.పది లక్షల ఎక్స్ గ్రేషియ చెల్లించాలని డిమాండ్ చేశారు. మరోబాలుడికి ఇలాంటి సంఘటనలు ఎదురు కాకుండా చుడాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు పిట్ట మహేందర్, సుతారి సారంగపాణి, ఉదయ్, వేణు, ఎల్లయ్య, రాధక్క తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ రోడ్డు పనులను తనిఖీ చేసిన క్వాలిటీ కంట్రోల్ అధికారులు



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని ప్రగతి సింగారం నుండిపత్తిపాక, శాయంపేట మీదుగా మాందారిపేట వరకు నిర్మించిన డబుల్ రోడ్డు నిర్మాణ పనులను శనివారం నేషనల్ క్వాలిటీ కంట్రోల్ అధికారులు సందర్శించి తనిఖీ చేశారు. నేషనల్ క్వాలిటీ మానిటర్ రామ్ అవతార్ శర్మ ఆధ్వర్యంలో బంద సభ్యులు బీటీ రోడ్డును పరికరాలతో తవ్విఎంత మోతాదులో క్వాలిటీ మెటీరియల్ వినియోగించారో పరీక్షించారు.నాణ్యత ప్రమా ణాలు పాటించకుండా రోడ్డు నిర్మాణం చేపట్టినట్లయితే కాంట్రా క్టర్ పై చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.కార్యక్రమంలో పిఆర్ డిఈ లింగారెడ్డిలు పాల్గొన్నారు.

## గన్నీ సంచుల కోసం రైతుల ఇక్కట్లు

నవతెలంగాణ-శాయంపేట

రైతులు ఆరుగాలం శ్రమించి అప్పులు తెచ్చి పంటలు పండించడం ఒకఎత్తు అయితే, పండించిన పంటను విక్రయించడం మరొక ఎత్తు అవుతుంది. వరి పంటలు కోసి కొనుగోలు కేంద్రాల వద్ద నిలువలుచేపట్టగా, ఏఈవోలు టోకెన్ల జాబితా కొనుగోలు కేంద్ర నిర్వాహ కులకు అప్పగించడంతో శనివారం మండలంలోని మాందారిపేట స్టేజి వద్ద గన్ని సంచుల కోసం ఉదయం నుండి నిరీక్షించగా, నిర్వాహకులు 10 గంటలకు గన్ని సంచులు పంపిణీ చేశారు. దీంతో రైతులు ఎగబడి గన్ని సంచులు తీసుకొని వెళ్ళడం 'నవతెలంగాణ' క్లిక్ మన్పించింది. గన్నీ సంచుల కోసం రైతులు పడుతున్న ప్రయాసలు అధికారులకు కనిపించకపోవడం కడుసోచనీయం.







## అభివృద్ధి పనులను సత్వరమే పూర్తిచేయాలి

### దిశా కమిటీ చైర్మన్ పసునూరి దయాకర్



నవతెలంగాణ-సుబేదారి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పనులను సత్వరమే పూర్తి చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యులు, దిశా కమిటీ చైర్మన్ పసునూరి దయాకర్ అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, జిల్లా అధికారులతో జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ కమిటీ దిశ సమావేశం నిర్వహించారు. ఈసమావేశం లో వ్యవసాయశాఖ, ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, గనులు, భూగర్భశాఖ, పౌర సరఫరాల శాఖ, ఆరోగ్యమిషన్ పథకాల అమలు తీరుపై చైర్మన్ సమీక్షించారు. ఈ సందర్భంగా దిశ చైర్మన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే పథకాలు సక్రమంగా అమలు జరిగేలా దిశా కమిటీ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. అలాగేఅధికారులు పథకాలు సక్రమంగా అమలయ్యేలా కృషి చేయాలని, క్షేత్రస్థాయిలో పథకాల అమలు తీరులో ఏమైనా ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. కేంద్రస్థాయిపథకాలు అనేకం ఉన్నాయని, జిల్లావ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన కొన్ని పథకాలు విజయవంతంగా నిర్వహించబడుతున్నాయని, మిగతా పథకాలు కూడా అదేస్థాయిలో అమలు చేసేలాఅధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు ప్రోటోకాల్ పాటించాలని చైర్మన్ ఆదేశించారు.

అక్రమ మైనింగ్‌ను అరికట్టాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ వచ్చే నెలలో లోగా మన ఊరు-మన బడి పనులన్నింటిని పూర్తి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ సభ్యుల పలుసమస్యలకు వివరణ ఇచ్చారు. ఈకార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్‌డీఏ పీడీ ఆకవరం శ్రీనివాస్ కుమార్, డీఎంహెచ్ వో సాంబశివరావు, మెప్మా పీడీ భద్రు నాయక్, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మేన శ్రీను, మైనింగ్ ఎడినర్సిరెడ్డి, ఇతర జిల్లా అధికారులు, ఎంపీ పీలు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రారంభానికే పరిమితమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలు





నవతెలంగాణ-ఖానాపురం

మండలంలో ధాన్యం కొనుగోలు సెంటర్లకు వరి ధాన్యం చేరి రోజులు గడుస్తున్న ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలు దాన్యం కొనుగోళ్ల మొదలు కాలేదని మండల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో అశోక్ నగర్, మనుబోతులగడ్డ, కొత్తూర్, ఖానాపూర్ పరిధిలోకొనుగోలు కేంద్రాలను ప్రారం భించామని అధికారులు, ప్రజాప్రతినిధులు చెబుతున్నా ధాన్యం కొనుగోలు చేయక పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. మండలంలో వందల మంది రైతులు వేలఎకరాలలో వరిసాగుచేసి ధాన్యం కొనుగోలు కోసం ఎదురు చూస్తున్నారు. వివిధ రకాల కారణాలతో ధాన్యం కొనుగోలు ఆలస్యమవుతుండటంతో రై తులు ధాన్యంరాశుల దగ్గర రాత్రుళ్ల కాపలా ఉండాల్సిన పరిస్థితి వస్తోంది. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యంఆరబోసి కాంటా వేయడానికి సిద్ధంగా ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయడంలేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. వాతావరణ పరిస్థితులు మారిపోయి వరుణుడు రైతును ఏరీతిలో ఇబ్బందులకు గురి చేస్తాడో అని ప్రస్తుత వాతావరణ పరిస్థితులు అర్థం కాక రైతులు ఆందోళనలో రైతులు పడ్డారు. ప్రభుత్వం కేటాయించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో కొంత మంది రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోయే పరిస్థితి ఎదురవుతుందని వారు తెలుపుతున్నారు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా ప్రయోజనం ఉండడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### 80 శాతం పూర్తయిన వరికోతలు

మండలంలో పాకాల ఆయకట్టు కింద రైతులు సాగు చేసిన సుమారు 35 వేల ఎకరాలకు గాను 80శాతం పంట పొలాలు కోతకోయపడ్డాయని రైతులు తెలిపారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో ఆలస్యం చేయడంతో రైతులు కోసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో, రోడ్లపై ఆరబోసి ఉంచారు.

గడియ గడియకు గండం వలె వాతావరణం మార్పులతో ఏ రాత్రి వర్షం విలయతాండవం చేస్తుందోనని, చేతికొచ్చిన పంటను చేజార్చుకుంటామనే ఆందోళనలో రైతులు అరచేతిలో ప్రాణంపెట్టుకుని ధాన్యం కొనుగోలు కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. ధాన్యం బస్తాల క్వాంటాలో తరుగు తీయొద్దని ప్రభుత్వం నిఎదించడంతో మిల్లర్లకు ధాన్యంకొనుగోలుకు వెనకడుగు వేస్తున్నారని, బస్తాకు 4 నుండి 5 కిలోల తరుగుతీయాలని మిల్లర్లు నిబంధనలు పెడుతున్నారని రైతుల నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### యాసంగిలో అత్యధిక దిగుబడి..

ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో రామప్ప నుండి పాకాలకు గోదావరి జలాలను తరలించారు. పాకాల సరస్సులో సమృద్ధిగా నీరు ఉండడంతో ఆయకట్టు రైతులు గతఏడాది కంటే ఎక్కువ మొత్తంలో వ్యవసాయాన్ని సాగు చేయడంతో వరిధాన్యం దిగుబడి పెరిగింది. పెరిగిన దిగుబడితో రైతులు లాభప డే విధంగా సరైన సమయంలో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు లబ్ది చేకూర్చాలని పలు రైతులు ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు.

ఇకనైనా ఆరుకాలం కష్టించి పండించిన రైతులకు అన్యాయం జరగకుండా వెంటనే కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని మండలంలోని రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## టెండర్లు పిలిచి పనులు ప్రారంభించండి : ఏఎంసీ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి

**కాశిబుగ్గ** : మార్కెట్ లో అభివృద్ధి పనులకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభమయ్యేలా చూడాలని వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దిడ్డి భాగ్యలక్ష్మి ఇంజనీరింగ్ అధికారులను కోరారు. శనివారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దిడ్డి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు హైదరాబాదు లోని అగ్రికల్చర్ మార్కెటింగ్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ రాధా కృష్ణమూర్తిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో అభివృద్ధి, మెయింటెనెన్స్ పనులకు ఇటీవల రూ.17 కోట్లు మంజూర య్యాయని ఇందులో కొన్ని పనులకు టెండర్లు పూర్తి కాగా, మరికొన్ని టెండర్‌కాలేదని, కానీవాటికి టెండర్లు పిలిచి పనులు ప్రారంభమయ్యేలా చూడాలని కోరడం జరిగిందన్నారు. అందుకు సూపరింటెండింగ్ ఇంజనీర్ సానుకూలంగా స్పందించి అందుకు కావలసిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాలేరు కరంచంద్, కమిటీ సభ్యులు పల్లెపాటి శాంతి రతన్ రావు, గోలి రాజయ్య, పట్టాపురం ఏకాంతం గౌడ్, ఉన్నత శ్రేణి కార్యదర్శి బివి రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు



నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని కుదురుపల్లి గ్రామంలో శనివారం కార్డన్ సెర్చ్ నిర్వహించడం జరిగింది. మావోయిస్టులు సమాచారం మేరకు గ్రామంలో సోదాలు చేసి ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగింది. అనంతరం గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి ఎస్సై రాజ్ కుమార్ మాట్లాడుతూ అభివద్ధి నిరోధకులైన మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించడం జరిగింది. గ్రామంలో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించడం జరిగింది. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి విక్రయాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే తమ దష్టికి తీసుకురావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ,సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ

ములుగు, భూపాలపల్లి

ఆదివారం 21 మే 2023



# కర్ణాటక సీఎం కు మంథని ఎమ్మెల్యే శుభాకాంక్షలు

నవతెలంగాణ-మల్హర్ రావు.



కర్ణాటక రాష్ట్ర సీఎంగా సిద్ద రామయ్య, ఉపముఖ్యమంత్రిగా శివకుమార్ లు ప్రమాణ స్వీకారం చేశారు.ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొని వీరికి జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, కర్ణాటక రాష్ట్ర ఇంచార్జి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాను శుభాకాంక్షలు తెలిపారు.కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు అహర్నిశలు కషి చేసిన శ్రీదర్ బాబును సోనియా, రాహుల్,ప్రియాంక అగ్రనేతలు, అధిష్టానం అభినందించడంపై మంథని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,యూత్,మహిళ కార్యకర్తల ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తిరిగి మంతనికి రానున్న శ్రీదర్ బాబుకు పెద్దయెత్తున స్వాగతం పలకడానికి సిద్ధమైనట్లుగా తెలుస్తోంది.

# నవతెలంగాణను ఆదరించండి.. చందాదారులుగా చేరండి...

## సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నవతెలంగాణ దినపత్రికను ఆదరించి చందాదారుల చేరాలని సిపిఐ (ఎం)జిల్లా కార్యదర్శి బందు సాయిలు కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనీలో నవతెలంగాణ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎర్రం సతీష్ కుమార్ తో కలిసి నవతెలంగాణ దినపత్రిక క్యాంపెయిన్ నిర్వహించారు. చందాదారులకు అవగాహన కల్పిస్తూ చందాలు చేర్పించి రసీదులను పంపిణీ చేశారు .ఈ సందర్భంగా బందు సాయిలు మాట్లాడుతూ...గత ఎనిమిది సంవత్సరాల కిందట ఆరంభమైన నవతెలంగాణ నేడు నాలుగు ఎడిషన్లతో అనేక సవాళ్లనధిగమిస్తూ సాగుతున్నదన్నారు. ప్రజాభిప్రాయానికి పెద్దపీట వేస్తున్నదని. గొంతులేని వాడి గొంతుక నవతెలంగాణ అని కొనియాడారు. సకల జనుల గుండెచప్పుడు నవతెలంగాణ. మన నదీజలాలు, ప్రాజెక్టులు, పరిశ్రమలు, వాటి అభివద్ధి వంటి వాటిపై అటు ప్రభుత్వానికి, ఇటు ప్రభుత్వేతర సంస్థలకు -సూచనలు, సలహాలు ఇవ్వడం నవతెలంగాణ దిన చర్య అని వివరించారు. తెలంగాణ గడ్డపై జనుల జీవనానికి సంబంధించిన అన్ని అంశాలను అందిస్తోందన్నారు. ప్రజల సమస్యలకు అద్దం పట్టి అధికార యంత్రాంగం దష్టికి తీసుకెళుతోందని, పరిష్కారాలకు మార్గం పరుస్తోందన్నారు. తెలంగాణ ప్రజలు నిత్యమూ, నిరంతరమూ చైతన్యంతో మెలగాలన్న అవసరాన్ని గుర్తు చేస్తున్నది. మన వనరుల్ని కబళించే కుట్రల్ని గమనించి ప్రజా సమూహాల్ని అప్రమత్తం చేస్తున్నదన్నారు. ప్రజల గమనం, గమ్యానికి వెలుగు దారెటో సూచిస్తున్నదన్నారు. ప్రజల సంవేదనల్నీ, ఆందోళనల్నీ, ఉద్యోగుల, కార్మికులు, కర్షకుల, మహిళల బాధల గాధలను లోకానికి ఎరుకపరుస్తున్నది. నీళ్లు, నిధులు, నియామకాల లక్ష్య సాధన కోసం ఏంచేస్తున్నామో, ఏం చేయాలో అనే విషయా లను నిర్భయంగా నిజాలను వినిపిస్తున్నది. అణచివేతకు, వివక్షతకు గురయ్యే వర్గాలకు అండగా నిలబడుతున్నదన్నారు. మభ్యపెట్టే ప్రభుత్వ వర్గాల గారడీలను ప్రశ్నిస్తున్నదన్నారు. నదులు, జలాశయాలు, చెరువులు జలపాతాలతో అలరారే తెలంగాణ, అడవులలో జీవనం సాగించే ఆదివాసీలు, మైదాన ప్రాంత గిరిజనులు, కొండలు కోనలు, పల్లెలు, పట్టణాలు, పంటలు, పరిశ్రమలు, గనులు, శ్రమలు, బతుకు ఒడిదుడుకులు... ప్రతి సందర్భం ప్రతి సందోహం, ఆందోళన, ఉత్సవం అన్ని నవతెలంగాణ వార్తా ప్రపంచంలో చోటు చేసుకుంటున్నాయన్నారు. భిన్న మతాలు, తెగలు, సాంప్రదాయాలు, సంస్కతులు వున్నా, అందరు కలిసిమెలసి ఉండటం, కలివిడిగా బతకటం తెలంగాణ రీతి. పండగలు, పబ్బాలు, ఉత్సవాలు, సామూహిక సంబరాలు ఈ నేలలోని లౌకిక స్వభావానికి సంకేతం. ఆ భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రతిబింబించే కథనాలు, వ్యాసాలు, వార్తలు నవతెలంగాణ ప్రత్యేకతలు అని వివరించారు. ఆధునిక సాంకేతికత పరిజ్ఞానంతో, నిజాయితీ, నిర్భీతి, నిబద్ధతతో కూడిన పాత్రికేయ బందం కషితో ప్రతి ఉదయం మీ ముందుకు వస్తున్న సమగ్ర తెలుగు దిన పత్రిక అని కావున ప్రతి ఒక్కరు ఆదరించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) జిల్లా నాయకులు వెలిశెట్టి రాజయ్య నవ తెలంగాణ టౌన్ రిపోర్టర్ పుల్ల సజన్ తదితరులు ఉన్నారు.

# షీ టీమ్స్ తో నిరంతర నిఘా

## జిల్లా ఎస్పి జె. సురేందర్ రెడ్డి




నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో షి టీమ్స్ తో మహిళలకు, విద్యార్థులకు, బాలికలకు భరోసా కల్పిస్తున్నామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి జె. సురేందర్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో షీ టీమ్స్ వాల్ పోస్టర్లను అదనపు ఎస్పీలతో కలిసి ఎస్పి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షీ టీమ్స్ మహిళలు బాలికలు విద్యార్థుల రక్షణ కోసం నిరంతరం పనిచేస్తుందని, మహిళల భద్రత కై ఏర్పడిన జిల్లా లో షీ టీం ఏర్పాటు నుండి ఇప్పటివరకు 200 పైగా అవగాహన కార్యక్రమాలు చేయడం జరింగిందని, దాదాపుగా 1000 కి పైగా హాట్స్పాట్ గస్తీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే దాదాపు 20 కేసులు నమోదుతో పాటు 20 పైగా ఈవ్ టిజర్లకు కౌన్సిలింగ్ కండక్టు చేయడమైనదని వెల్లడించారు. మహిళలు, పిల్లల నుండి మొదలుకొని పెద్దవారి వరకు తరచుగా ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలు అయినట్టి ఈవ్ టీజింగ్ , పరువు ప్రతిష్టలకు భంగం కలిగించడం, ప్రేమ పేరుతో మోసం , వెంబడిచడం , ఫోన్ చేయడాలు, అసభ్యకరమైన ఫోటోలు, వీడియోలు, సందేశాలు పంపడం, విద్యాసంస్థలకు, ఉద్యోగాలకు మరియు ఇతర పనుల మీద బయటకు వెళ్తున్నపుడు ఇబ్బందులు కలిగించడం వంటి చర్యలకు పాల్పడిన వ్యక్తుల పైన చట్ట పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పి గారు హెచ్చరించారు. ఎలాంటి ఇబ్బందులకు గురైన వెంటనే 8712658162 షీ టీం కి గానీ స్థానిక పోలీసులకు గానీ సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. షీ టీం కి సమాచారం ఇచ్చిన వ్యక్తుల పేర్లు మరియు బాధితుల పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.



# ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం

## ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

## భూపాలపల్లి నుండి చత్తీస్గడ్ కు బస్సు ప్రారంభం

నవతెలంగాణ-భూపాలపల్లి

ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితమని వారి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం నుండి ఛత్తీస్గడ్ రాష్ట్రం బీజాపూర్ కి నూతన సూపర్ లగ్జరీ బస్సు సర్వీసును ఎమ్మెల్యే రమణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దినదిన అభివద్ధి చెందుతున్న భూపాలపల్లిలో అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లాభాల బాటలో నడుస్తున్న ఆర్టీసీ డిపోలలో భూపాలపల్లి ఉండడం చాలా హర్షనీయమని డిపో మేనేజర్ మరియు కార్మికులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.ఈ బస్ సర్వీసును స్థానికంగా ఉండే ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి జిల్లా నుండి పొరుగు రాష్ట్రాలకు సర్వీసులు ప్రారంభించుకోవడం చాలా శుభ పరిణామం అని తెలిపారు. మరిన్ని సూపర్ లగ్జరీ బస్సులు త్వరలో అందుబాటులో రానున్నాయని గుర్తు చేశారు. అప్పటికైనా ఇప్పటికైనా ఎప్పటికైనా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చాలా సురక్షితమని అన్నారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు, జెడ్పి వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభ రఘుపతిరావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కొత్త హరిబాబు, బి ఆర్ ఎస్ టౌన్ అధ్యక్షుడు కటకం జనార్ధన్, ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం ఢీకొని చిన్నారి మృతి


నవతెలంగాణ-భూపాలపల్లి



ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో 18 నెలల చిన్నారి అక్కడికక్కడే మృతి చెందగా.. తన తల్లీకి స్వల్పగాయాలైన ఘటన జిల్లా కేంద్రంలోని భాస్కరగడ్డలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్సై ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్కు చెందిన అమరజీత్ శర్మ గత కొంతకాలం కుటుంబంతో సహా క్రితం జిల్లా కేంద్రానికి వచ్చి జేసీబీ డ్రైవర్గా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అతని భార్య నేహా శర్మ వారి కుమార్తె రాణి (18 నెలలు), శుక్రవారం రాత్రి కిరాణ సామాను నిమిత్తం గ్రామంలోని కిరాణం దుకాణానికి వెళ్లి తిరిగి ఇంటికి వెళ్తుండగా ఎదురుగా ఇదే గ్రామానికి ఎందిన చింతల గణేష్ అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంతో వేగంగా వచ్చి తల్లీ, కూతుళ్లను ఢీకొట్టాడు. దీంతో ఇరువురు కిందపడిపోగా చిన్నారి రాణి తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మత్యువాత పడింది. తల్లీనేహా శర్మకు చేయి విరుగగా స్వల్ప గాయాలయ్యాయి. కాగా, ఆమె గర్భంతో ఉండగా ప్రాణాపాయం నుంచి బయటపడింది. ప్రస్తుతం వంద పడకల ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆమె పరిస్థితి నిలకడగానే ఉంది. వారికి ఒకే ఒక్క కూతురు కాగా ఆ చిన్నారి మృతి చెందడం పట్ల తల్లిదండ్రులు ఇద్దరూ బోరున విలపించడం ప్రతీ ఒక్కరిని కంటనీరు పెట్టించింది. ఈ మేరకు అమర జిత్ శర్మ ఇచ్చిన ఫిర్యాదు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

# షార్ట్ సర్క్యూట్‌తో పూరి గుడిసెలు దగ్ధం

నవతెలంగాణ-చిట్యాల



విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి ఓ ఇంట్లో మంటలు చెలరేగి పూరి గుడిసెలు దగ్ధమైన ఘటన మండలంలోని కైలాపూర్ గ్రామ పంచాయతీ శివారు శాంతినగర్ గ్రామంలో జరిగింది. స్థానికులు గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన దానవీన తిరుపతి ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి ఇంట్లో మంటలు చెలరేగాయి ఈ క్రమంలో ఇంట్లో ఉన్న గ్యాస్ పేలడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగి ప్రక్కకు వ్యాపించడంతో ప్రక్కనే ఉన్న చింత నిప్పుల దశరథం ఇల్లు మంటల్లో కాలిపోయింది దానవీర తిరుపతి దశరథం ఇండ్లు పూర్తిగా కాలిపోయి ఈ మంటల్లో ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో విషయం తెలుసుకున్న భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు ఘటనా స్థలాన్ని సందర్శించి బాధితులను పరామర్శించి భరోసా కల్పించారు ప్రభుత్వం వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం భూపాలపల్లి జిల్లా బిజెపి పార్టీ ఇంచార్జ్ చందుపట్ల కీర్తి రెడ్డి సంఘటన స్థలాన్ని సందర్శించి బాధితులను పరామర్శించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో స్థానికులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మధువంశీకష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-టేకుమట్ల



మండలంలోని రామకష్టాపూర్ టి గ్రామానికి చెందిన మచ్చ గిరి రాయమల్లు (70) శనివారం ఉరి వేసుకుని మృతి చెందడం జరిగింది. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మతుడి రాయమల్లు కాలుకు సంవత్సరం క్రితం సెప్టిక్ కాగా హనుమకొండలోని దక్ష ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్న నయం కాకపోవడంతో మనస్థాపానికి గురై మండల కేంద్రంలో తనకు ఉండబడిన హోటల్లో ఉదయం 8.30 గంటలకు ఉరి వేసుకుని మృతి చెందినట్లు తెలిపారు. కాగా మృతుడి కుమారుడు ప్రశాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై చల్ల రాజు తెలిపారు.

# జిల్లా స్థాయి శిక్షణ తరగతులు జయప్రదం చేయండి

## ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్



నవతెలంగాణ-మహాదేవ్‌పూర్

భూపాలపల్లి జిల్లా భారత విద్యార్థి సమైక్య ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్థాయి విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ అన్నారుఆదివారం మండల కేంద్రంలోవిలేకరులతో మాట్లాడుతూ మహాదేవపూర్ మండల కేంద్రంలో ఈనెల 24 25 26 తేదీ నుండి జిల్లా స్థాయి విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని వారన్నారు అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు కనీస మౌలిక వసతులు ఏర్పాటు చేయకుండా ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఫిట్నెస్ లేని బస్సులు నడపడం లైసెన్స్ లేని డ్రైవర్లతోటి విద్యాసంస్థలు నడుపుతున్నప్పటికీ జిల్లా విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తూ ఉన్నారని వారన్నారు 20 రోజులలో పాఠశాలలో ప్రారంభం కాబోతున్నాయి కాబట్టి ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు వెంటనే జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలలో ప్రభుత్వ నిబంధనకు విరుద్ధంగా నడుపుతున్నటువంటి పాఠశాలలపై చట్టరీత్యా చర్యలు తీసుకొని వాటి గుర్తింపు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు అదేవిధంగా జిల్లాలో వివిధ పాఠశాలల్లో సమ్మర్ క్యాంపుల పేరుతోటి క్లాసులు నిర్వహిస్తున్నప్పటికీ జిల్లా విద్యాశాఖ అధికారులు మండల విద్యాశాఖ యంత్రాంగం పట్టించుకున్న పాపాన పోలేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు వెంటనే సమ్మర్ సెలవులు ఇవ్వలని క్లాసులు నిర్వహిస్తున్నటువంటి పాఠశాల యొక్క గుర్తింపు రద్దు చేయాలని వారు ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు లేనియెడల భారత విద్యార్థి సమైక్య ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరన్ జిల్లా సహాయ కార్యదర్శి చెన్నూరి రాజు తదితరులు పాల్గొన్నారు.



## ప్లాస్టిక్ ను నిషేధించండి పర్యావరణాన్ని కాపాడండి


నవతెలంగాణ-చిట్యాల

ప్లాస్టిక్ ను నిషేధించి పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మండల స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి అన్నారు శనివారం ప్రపంచ పర్యావణ దినోత్సవం ను పురస్కరించుకుని మండలంలోని ఒడితల గ్రామంలో ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించారు గ్రీన్ రాలీ లో భాగంగా గ్రామం లో స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు పర్యావరణం పై అవగాహన కల్పించారు ప్లాస్టిక్ నిషేధించి ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకోవాలని పర్యావరణాన్ని కాపాడాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పచ్ ఎర్రబెల్లి సాంబ లక్ష్మి, ఎంపీడీవో రామయ్య ఏపీఓ అబ్దుల్ హలీం పంచాయతీ కార్యదర్శి వార్డు సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## కొలతల ప్రకారం పనులు చేసి, తగిన కూలీ పొందండి

నవతెలంగాణ-మల్హర్‌రావు

జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకంలో భాగంగా కూలీలకు ఉపాధిహామీ సిబ్బంది ఇచ్చిన కొలతల ప్రకారం పనులు చేస్తే రోజు కూలి రూ.272 పొందాలని మండల ఎంపిడిఓ నరసింహమూర్తి చెప్పారు. గ్రామాల్లో కూలీల సంఖ్యను పెంచాలనే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం ఏపీఓ గిరి హరీష్‌తో కలిసి తాడిచెర్లలో కూలీలు చేస్తున్న పని ప్రదేశాలను పర్యవేక్షణ నిర్వహించారు. మండలంలో అన్ని గ్రామాల్లో ఉపాది పనులు జోరుగా కొనసాగుతున్నాయని, మొత్తం కూలీలు 2,982 మంది పనులకు వెల్లుతున్నారని చెప్పారు. కూలీలకు రోజు ప్రభుత్వం అందించే రూ.272 కూలి రావాలంటే ప్రతి కూలి కొలతలు ప్రకారం పని చేయాలని తగు సూచనలు,సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాది సిబ్బంది పాల్గొన్నారు.



# క్విజ్ పోటీలను సద్వినియోగం చేసుకోవాలి

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయితే ప్రకాష్ రెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జిల్లాలోని యువతీ యువకులు పోటీలలో పాల్గొని సద్వినియం చేసుకొని బహుమతులు గెలుచుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయితే ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశానికి ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు....తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగినటువంటి యూత్ డిక్లరేషన్ లో భాగంగా విద్యార్థులను యువతి యువకులను యొక్క మేధో సంపత్తిని గుర్తించి వప్రోత్సహించడానికి రాజీవ్ గాంధీ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ యొక్క క్విజ్ కాంపిటీషన్ పాల్గొనాలంటే 7661899899 అనే నెంబర్కు మిస్డ్ కాల్ ఇస్తే ఫోన్ రింగ్ అయి కట్ అవుతుంది వెంటనే మీకు టెక్స్ మెసేజ్ ద్వారా ఒక లింకు వస్తుందని, ఆ లింకును ఓపెన్ చేసి సంబంధించినటువంటి వివరాలను పొందుపరిచి లాస్ట్ లో రిఫరల్ ఐడి అడుగుతుందన్నారు. అందులో 0066 అనే నెంబర్ను పొందపరిచి నమోదు చేసినట్లయితే మీకు వెంటనే హాల్ టికెట్ నెంబర్ వస్తుందన్నారు. ఈ క్విజ్ కాంపిటీషన్లో మీ యొక్క పేరు నమోదు చేయబడుతుంది కాబట్టి అందరూ గమనించి ఈ యొక్క రాజీవ్ గాంధీ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్లో పాల్గొనాలంటే జూన్ 1 వరకు ఆన్లైన్లో నమోదు చేసుకొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. జూన్ 2వ తేదీన ఆన్లైన్లో పరీక్ష నిర్వహించబడుతుందన్నారు. మొదటి బహుమతి ల్యాప్ టాప్, రెండవ బహుమతి స్మార్ట్ ఫోన్, మూడవ బహుమతి టాబ్లెడ్ బహుమతులు ఇవ్వడం జరుగుతుం దన్నారు. ప్రోత్సాహ బహుమతుల కింద పది స్మార్ట్ వాచ్లు ,10 ఇయర్ పార్ప్ ,10 హార్డ్ డ్రైవ్ల ,10 పవర్ బ్యాంక్స్ ,మరియు ప్రతి నియోజకవర్గంలో మహిళా టాపర్గా నిలిచినటువంటి మహిళా అభ్యర్థికి ఎలక్ట్రిక్ బైకును అందజేయడం జరుగుతుందన్నారు. ఈ క్విజ్ కాంపిటీషన్లో పాల్గొనేవారి వయసు 16 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల వరకు అర్హులు అని తెలిపారు. సందేహాలు ఉంటే 7893308756 అనే నెంబర్ కు కాల్ చేసి సందేహాలను నివత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంపటి భువన సుందర్, భూపాలపల్లి రూరల్ అధ్యక్షుడు సుంకరి రామచంద్రయ్య, గణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేపాక రాజేందర్, రేగొండ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య, మహా ముత్తారం అధ్యక్షుడు పక్కల సడవలి, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, పట్టణ కాంగ్రెస్ నాయకులు పొనకంటి శ్రీనివాస్, కంచర్ల సదానందం, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు.

# అవస్థల ఉపాధి

## కనీస వసతులు కరువు    రోజు కూలి రూ.70 మాత్రమే

## ఎంపిడిఓ కార్యాలయం ముందు ఉపాధి కూలీల ఆందోళన



నవతెలంగాణ-మల్హర్‌రావు.

వలసల నివారణే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కూలీలు మండిపడుతున్నారు.పనిచేసే ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో కూలీలు అనేక అవస్థలు పడుతున్నారు.కూలీల సేద తీరేందుకు టెంట్లు,దప్పిక తీర్చడానికి తాగునీరు,ప్రథమ చికిత్స నిమిత్తం మెడికల్ కిట్లు లేవని, అన్నింటికొర్చుకొని మండుటెండలో పనిచేస్తే ప్రభుత్వం అందుచే సకాలంలో అందకపోగా,రోజువారీ కూలి రూ.70 మాత్రమే పడుతోందని అసహనం వ్యక్తం చేస్తున్నారు. కనీస వేతనం రోజుకు రూ.272, వారానికి రూ.1600 ఇవ్విస్తాని, వారానికి రూ.450, రోజుకు రూ.70 మాత్రమే ఇస్తూ అధికారులు తమను మోసం చేశారంటూ శనివారం తాడిచెర్లలో ఎంపిడిఓ కార్యాలయం ముందు ఉపాది కూలీలు నిరసన, ఆందోళన చేపట్టారు.

**వారానికి రూ.450 మాత్రమే.**

అధికారులు ఇచ్చిన కొలతల ప్రకారం మండుతున్న ఎండల్లో సైతం అడవుల్లో కందకాలు,చెరువుల్లో బంటాలు తమ పారలు, గడ్డపారలు తీసుకెళ్లి తవ్వుతున్నట్లుగా చెప్పారు. ప్రభుత్వం అందించే కనీస వేతనం రావడం లేదని, వారానికి కేవలం రూ.450 నుంచి రూ.650 మాత్రమే వస్తోందని ఉపాధిహామీ కూలీలు ఆందోళన చెందుతున్నారు.స్థానిక పిల్డ్ అసిస్టెంట్, టెక్నీకల్ అసిస్టెంట్ బినామీలతో (పనికిరాని వాళ్లతో) కుమ్మకై 50 మంది కూలీలు పనిచేస్తే మరో 50 మంది బినామీ పేర్లను అదనంగా రాస్తున్నారని ఆరోపించారు. దీంతో తమకు నష్టం జరుగుతుందన్నారు.వారం రోజులు పనిచేస్తే ట్రాక్టర్ కిరాయికి రూ.200 పోను రూ.450 మాత్రమే మిగలడంతో రోజుకు రూ.70 మాత్రమే పడుతున్న పరిస్థితని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేయాలి.**

పని ప్రదేశంలో సంబంధించిన ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేసి,రోజువారీ కూలీల రికార్డులను తనిఖీ చేయాలని కూలీలు డిమాండ్ చేస్తున్నారు. తనిఖీల్లో బినామీలు బయటపడే అవకాశం ఉందన్నారు.బినామిలకు సహకరిస్తున్న ఉపాది సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కూలీలు కోరుతున్నారు.



# ఏటీఎంలలో సీసీ కెమెరాలను పర్యవేక్షించాలి

## భూపాలపల్లి సిఐ రామ్ నరసింహారెడ్డి

## పోలీస్ స్టేషన్లో బ్యాంక్ మేనేజర్లకు అవగాహన..

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లా కేంద్రంలోని బ్యాంకుల, ఏటీఎంలలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను ప్రతిరోజు పర్యవేక్షించాలని భూపాలపల్లి సిఐ రామ్ నరసింహారెడ్డి బ్యాంక్ అధికారులకు సూచించారు. శనివారం భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ బ్యాంకుల మేనేజర్ల తో జరిగిన సమావేశంలో సీఐ రామ్ నరసింహారెడ్డి మాట్లాడుతూ..బ్యాంకు లలో ఏటీఎం లలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను ప్రతిరోజు పర్యవేక్షిస్తూ పనిచేసే విధంగా చూసుకోవాలన్నారు.ఎవరైనా అపరిచిత వ్యక్తులు ఉంటే తక్షణం పోలీసులకు తెలుపాలని కోరారు.బ్యాంకు అలారం, సెక్యూరిటీ పరంగా పూర్తి జాగ్రత్త చర్యలు పాటించాలని సూచించారు.అలాగే 2000 నోటు రద్దు అయిన కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఖాతాదారులకు పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు.పోలీస్ పరంగా పూర్తి బందోబస్తు ఏర్పాట్లు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో ఎస్సైలు రామకష్ణ, స్వప్నకుమారి, బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

# చెరువులకు మరమ్మత్తులు చేయించి సాగునీరందించాలి

## బీడుభూములు లేకుండా పంటల సాగుతో సశ్యశ్యామలం కావాలి

## ఈఎన్‌సీలకు విన్నవించిన జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

నవతెలంగాణ - కాటారం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో గల మంథని నియోజకవర్గంలోని తూర్పు డివిజన్ కాటారం ప్రాంతంలోని చెరువులకు మరమ్మత్తులు చేయించి పంట భూములకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ఈఎన్‌సీలకు మంథని నియోజకర్గ భిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ విన్నవించారు.

హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్ జలసౌధలో ఈఎన్‌సీలు మురళీధర్‌రావు, వెంకటేశ్వర్లను మర్యాద పూర్వకంగా కలిసి పంటల సాగుకు సాగునీరు అందించేందుకు సహకారం అందించాలని కోరారు. కాటారం మండలంలోని గూడూరు,బస్వాపూర్, వీరాపూర్, ఒడిపిలవంచ చెరువులకు మరమ్మత్తులు చేయించి సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ చెరువులకు మరమ్మత్తులుచేయిస్తే అనేక ఎకరాల భూములు సాగులోకి వస్తాయని, చివరి ఆయకట్టుకు సాగునీరు అందుతుందని ఆయన వివరించారు. కాటారం మండలంలోని రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన ఈసందర్భంగా వారికి విన్నవించారు. వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన నియోజకవర్గంలో బీడు భూములకు పూర్తి స్థాయిలో సాగునీరు అందించి సాగులోకి తీసుకువచ్చి సశ్యశ్యామలం చేయాలని, ఇందుకు అవసరమైన కషి చేయాలని వారిని కోరారు.

# గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

## జడ్పీ వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభ రఘుపతిరావు


నవతెలంగాణ-భూపాలపల్లి



గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని జెడ్పీ వైస్ చైర్ పర్సన్ కల్లెపు శోభ రావుపతి రావు అన్నారు. శనివారం భూపాలపల్లి మండలంలోని గుడాడ్ పల్లి గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... శ్రీ సీతారామ ఆంజనేయ దేవాలయపునర్నిర్మాణానికి కమిటీ ఆధ్వర్యంలో 9,60,000 డిపాజిట్ చేయగా ప్రభుత్వ నుండి 38 లక్షల 40 వేలు నిధులు మంజూరయ్యాయని తెలిపారు.మొత్తం 48 లక్షలు నిధులతో దైవ కార్యక్రమానికి టెండర్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి కావాలని మరియు నిర్మాణానికి ఎలాంటి ఆటంకాలు జరగకుండా శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. గుడి నిర్మాణానికి నిధుల కేటాయింపుకు సహకరించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి కి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉడుతలక్ష్మి ఐలయ్య, ఉపసర్పంచ్ తడుపునూరి స్వప్న వెంకటేష్, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# ఓసి త్రీ కార్మికుల సమస్య లు పరిష్కరించాలి

నవతెలంగాణ-గణపురం



కేటీకే ఓసిత్రీలో అపరిస్కతంగా ఉన్న కార్మికుల సమస్య లను వెంటనే పరిష్కరించాలని శనివారం టీబిజి కే ఎస్ ఆధ్వర్యంలో ఏరియా గని మేనేజర్ భాను ప్రసాద్ కు వినతి పత్రం అందించారు ఓసి త్రీ మజ్దూర్ ల, ఎలక్ట్రిషన్ లను, డ్రైవర్ ల సంఖ్య ను పెంచాలని, షేడే లను పెంచాలని, సర్వే సిబ్బంది కి, ట్రేడ్ మెన్ లకు, జెనరల్ మజ్దూర్ లకు రెస్ట్ రూమ్ లను ఏర్పాటు చేయాలని, కోరారు. అలాగేబ్లాస్టింగ్ సమయం లోసేఫ్టీ గా ఉండే%శీ%దుకు షెల్టర్ లను ఏర్పాటు చేయాలనీ పంపు ఆపరేటర్ లకు కూడా షేడే లను వేరుగా ఇవ్వాలని, వేసవి లో షిఫ్ట్ టైమ్స్ మార్చాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా కార్మికుల ను ద్దేశించి టీబిజి కే ఎస్ ఇంచార్జి ఏబూసి ఆగయ్య మాట్లాడు తూ కార్మికుల హక్కుల సాధన కోసం టీబిజి కే ఎస్ నిరంతరం పనిచేస్తుందని అన్నారు ఈ కార్యక్రమం లో టీబిజి కే ఎస్ ముఖ్య నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, బాగోతుల కుమారస్వామి, ఎం. సుదర్శన్, ఆర్ శంకర్, మురళి కష్ణ, రాంచేందర్, చేరాలు పాల్గొన్నారు.

## ఈనెల 31లోగా పాఠశాల విద్యార్థులకు యూనిఫాం అందించాలి : డీఈవో



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈనెల 31లోగా పాఠశాల విద్యార్థులకు యూనిఫాం అందించాలని మహబూబాబాద్ డీఈవో రామారావు ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. శనివారం ఆయన కేసముద్రం మండలం కేసముద్రం విలేజ్‌లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల యూనిఫాం బట్టలు కుట్టుచున్న టైలర్ కీర్తి సురేందర్ కేంద్రాన్ని సందర్శించి, కుట్టిన యూనిఫాంలను పరిశీలించి ఈనెల 31 లోపు విద్యార్థులకు రెండు జతల యూనిఫాం అందజేయాలని సూచించడం జరిగింది. మండల కేంద్రంలోని కేసముద్రం స్టేషన్‌హైస్కూల్‌లో విద్యార్థులకు నిర్వహించుచున్న సమ్మర్ క్యాంప్‌ను సందర్శించి, విద్యార్థులకు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరల్ అధికారులు ముకేష్, సదయ్య, మండల నోడల్ ప్రధానోపాధ్యాయులు జగన్మోహన్ రెడ్డి, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ ఖాదర్, సిఆర్‌పి సరిత పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవు



నవతెలంగాణ-కొత్తగూడ

కాలం చెల్లిన పురుగుమందులు, నకిలీ విత్తనాలు విక్రయిస్తే శాఖ పరమైన కఠిన చర్యలు తప్పవని ఎస్సై నగేష్, మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్‌లు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ షాప్‌లలో తనిఖీలు నిర్వహించి స్టాక్ రిజిస్టర్‌లతో పాటు పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో కల్తీ విత్తనాలు, కాలం చెల్లిన విత్తనాలను విక్రయించకుండా, దుకాణాలలో ఉంచకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని దుకాణ వ్యాపారులను ఆదేశించారు. రైతులను మోసం చేయకుండా మంచి విత్తనాలను మాత్రమే విక్రయించాలని సూచించారు. అంతేకాకుండా ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్ మేన్‌టైన్ చేయాలని, మందులు కానీ, విత్తనాలు కానీ విక్రయించిన వెంటనే రైతులకు రసీదులు ఇవ్వాలని అన్నారు. నిబంధనలు ఎవరు ఉల్లంఘించిన తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారి వెంట ఏఈఓ రాజు, పోలీసు సిబ్బంది గణపతి తదితరులు పాల్గొన్నారు.



## రిజర్వాయర్ పనులను పరిశీలించిన మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-కొడకండ్ల

చెన్నూర్ రిజర్వాయర్ నుండి వచ్చే నీటికి అంతరాయం లేకుండా మండలంలోని లక్ష్మక్కపెల్లి గ్రామంలో డిఎల్ఆర్బి రోడ్డుపై నిర్మించే బ్రిడ్జి నిర్మాణ పనులను శనివారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను వేగవంతం చేయాలని ఆలస్యం చేస్తే ఉపేక్షించేది లేదని అధికారులను కాంట్రాక్టర్లను హెచ్చరించారు. అనంతరం లక్ష్మక్కపెల్లి గ్రామంలో బొడ్రాయి పున ప్రతిష్ఠ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పుస్కూరి శోభారాణి సంపత్‌రావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. రోడ్డు మార్గంలో వస్తుండగా రామన్నగూడెం గ్రామంలో రోడ్డు ఇరువైపులా జరుగుతున్న ప్లాంటేషన్‌లో పనిచేస్తున్న ఉపాధి కూలీలతో కలిసి ముచ్చటించారు. కూలీలను కూలీ, ఎంత గిట్టుబాటు ధర అవుతుందని అడిగి తెలుసుకున్నారు. ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు చురుగ్గా పనిచేస్తే కూలీ గిట్టుబాటు ధర లభిస్తుంది అన్నారు. అనంతరం మండలంలోని నర్సింగాపురం గ్రామంలో ఇటీవల టిఆర్ఎస్ కార్యకర్త పడమటిరెడ్డి వీరస్వామి అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ డిసిసిబి వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ధాన్యాన్ని తూకం వేసి మిల్లులకు తరలించాలి

### మండల వ్యవసాయ అధికారులు కుమార్ యాదవ్, రవీందర్ రెడ్డి



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

రైతుల ధాన్యాన్ని కొనుగోలు సెంటర్లకు రాగానే తూకం వేసి మిల్లులకు తరలించాలని మండల వ్యవసాయ అధికారి కుమార్ యాదవ్ అన్నారు. శనివారం మండలంలోని మడిపల్లి గ్రామంలో ఐకెపి మక్కల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈసందర్భంగా వ్యవసాయ అధికారులు కుమార్ యాదవ్, నెల్లికుదురు వ్యవసాయ అధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పంట నమోదు చేసుకున్న రైతులకు వెంటనే కూపన్లను ఇచ్చి ధాన్యాన్ని తూకం వేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రికార్డులు పక్కాగా నిర్వహించాలని కొనుగోలు సెంటర్ నిర్వాకురాలు మంజులకు సూచించారు. ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా రైతులకు న్యాయం చేయాలన్నారు. కొనుగోలు కేంద్రంలో నెల్లికుదురు, నరసింహులపేట, తొర్రూర్ మండలాలకు చెందిన రైతులు మడిపల్లి కొనుగోలు కేంద్రంలో అమ్మకానికి తీసుకురావడంతో కొంత ఇబ్బందులు పడుతున్నారని అధిగమించడానికి అధికారులు కృషి చేయాలని, ఏఈఓలు రైతులకు మొక్కల కొనుగోలు కేంద్రం టోకెన్లు రాసి ఇవ్వాలని సూచించారు. మడిపల్లి ఐకెపి మక్కల కొనుగోలు కేంద్రంలో ఇప్పటికే పదివేల బస్తాలు కొనుగోలు చేసి మిల్లులకు తరలించినట్లు కొనుగోలు సెంటర్ నిర్వాహకురాలు మంజుల తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రవితేజ, రైతులు పీర్యాక సుధాకర్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులను విస్మరిస్తే ప్రభుత్వ పతనం తప్పదు



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

తెలంగాణ ఉద్యమకారులను విస్మరిస్తే రాష్ట్ర ప్రభుత్వ పతనం తప్పదని కేసముద్రం మండల ఉద్యమ మలిదశఉద్యమకారులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కేసముద్రంలో శనివారం తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సమావేశం బొమ్మనబోయిన అనసూయ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్ హక్ కమిటీ కన్వీనర్ చాగంటి కిషన్ మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఎన్నో కష్టనష్టాలకోర్చి పోరాటం చేశామని తెలిపారు. పోలీసు కేసులు, రైల్వే కేసులపాలై ఆర్థికంగా, మానసికంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారులదే ప్రధాన భూమిక అని అన్నారు. ఉద్యమకారుల త్యాగాలతోనే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని తెలిపారు. అలాంటి ఉద్యమకారులను ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన కోరారు. వచ్చే జూన్ 2 రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున ఉద్యమకారులను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమకారులను ఉపయోగించుకొని,అధికారంలోకి వచ్చి విస్మరించడాన్ని ప్రజలు గమనిస్తున్నారని, ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ పతనం తప్పదని ఆయన హెచ్చరించారు. త్వరలోనే ఉద్యమకారుల కమిటీని వేసి ఉద్యమకారుల సంక్షేమం కోసం మరో పోరాటానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ఈనెల 28న కేసముద్రంలో జరిగే ఉద్యమకారుల సమావేశానికి తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఉద్యమకారులు టీపీసీసీ సభ్యుడు గుగులోత్ దస్రూనాయక్, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా నాయకుడు కన్మంతరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న, సోమారపు వెంకటయ్య, వేంనర్సింహారెడ్డి, కల్వాగర్ బాల్‌మోహన్, తోట సుధాకర్, పాకనాటి కృష్ణారెడ్డి, వేంనారాయణ రెడ్డి, ఎస్కే మౌలానా తదితరులు పాల్గొన్నారు.

## కోఆర్డినేటర్-1(ప్లానింగ్)గా అర్షం రాజు నియామకం



నవతెలంగాణ-ములుగు

జిల్లా విద్యాశాఖ కార్యాలయంలోని సమగ్ర శిక్ష విభాగంలో ఖాళీగా ఉన్నటువంటి కోఆర్డినేటర్-1(ప్లానింగ్)కు గతంలో నిర్వహించబడినటువంటి పరీక్షలో మొదటి స్థానంలో నిలిచిన అర్షం రాజును డీఈవో పాణిని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఉత్తర్వుల అనుసారం నియామక పత్రంను శనివారం అందించారు. అనంతరం డిఇఓ పాణిని మాట్లాడుతూ సమగ్ర శిక్ష విభాగంలో ముఖ్యమైన విభాగం అయినటువంటి కోఆర్డినేటర్-1 విధులు సమర్థవంతంగా నిర్వహిస్తారని ఆశిస్తూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమగ్ర శిక్ష కార్యకలాపాలు వెనువెంటనే పూర్తిచేస్తూ రాష్ట్రంలో ములుగు జిల్లాను అన్ని అంశాలలో ముందంజలో ఉంచాలని కోరారు. అనంతరం కో-ఆర్డినేటర్-1గా నియమించబడిన అర్షం రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్ప చెప్పినటువంటి జిల్లా విద్యాశాఖ అధికారి పాణినికి కృతజ్ఞతలు తెలిపారు. సమగ్ర శిక్ష కార్యకలాపాలు ఎప్పటికప్పుడు సకాలంలో పూర్తి చేస్తూ జిల్లాకు మంచి పేరు తీసుకురావడానికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం కోఆర్డినేటర్-1గా ఎంపిక కాబడినటువంటి రాజుకి సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు సుదర్శన్ రెడ్డి, రమాదేవి, సాంబయ్య, ములుగు మండల విద్యాశాఖ అధికారి సామల శ్రీనివాసులు, జిల్లా సైన్స్ అధికారి జయదేవ్, డిసిఇబి కార్యదర్శి విజయమ్మ కార్యాలయ సిబ్బంది, వివిధ సంఘాల నాయకులు అభినందించారు.

## ముమ్మరంగా ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలో ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలను ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు పంచాయితీ కార్యదర్శి దేగల శంకరయ్య తెలిపారు. శనివారం ఎన్టీఆర్ కాలనీ సమీప వీధుల్లో పిచ్చి మొక్కల తొలగింపు చేపట్టినట్లు అదేవిధంగా పంచాయతీ వ్యాప్తంగా మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో నీరు నిలువ లేకుండా చేసే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈనెల 22 వరకు జరిగే పారిశుధ్య కార్యక్రమాలలో ప్రజలు ప్రజాప్రతినిధులు సలహాలు సూచనలు శ్రమదానంతో విజయవంతంగా ముగించాలని సూచించారు.



# రహదారులే రైతుల ధాన్యం కల్లాలుగా..!



నవతెలంగాణ-గోవిందరావుపేట

రహదారులే రైతులకు దాన్యం కల్లాలుగా మారుతున్నాయి. రహదారుల వెంట పొడవున ఖాళీ స్థలం కనిపించడంతో ధాన్యాన్ని ఆరబోసేందుకు అనువుగా ఉందని రైతులు రహదారులను ఆశ్రయిస్తున్నారు. మండల వ్యాప్తంగా రైతులు సుమారు 15 వేల ఎకరాలకు పైగా వరి పంట సాగు చేస్తున్నారు. గతంలో రైతులు ఎవరి పొలంలో వారు పంట కోసి కుప్ప వేసి నూర్పిడి చేసుకునేవారు.ప్రస్తుత పరిస్థితుల్లో మారిన కాలానికి అనుగుణంగా యాంత్రిక విధానం అమలులోకి వచ్చినాటి నుండి యంత్రాలు పంటను కోయడం వల్ల కొయ్యకాలు ఎత్తుగా ఉండి రైతుల పొలంలో ధాన్యం ఆరబోసేందుకు అనుకూలంగా లేని పరిస్థితులు నెలకొన్నాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోకి తోలుదామంటే ఎక్కడా కూడా విశాలమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలు లేవు. ఒక 20 మంది రైతులు 50 ఎకరాల ధాన్యాన్ని ఆరబోశారంటే ఆ కొనుగోలు కేంద్రంలో ఆ ధాన్యం ఆరి కాంటాలు,లోడ్ అయివెళ్లిన తర్వాతే మరి కొంతమంది రైతులకు ధాన్యం ఆరబోసుకునే అవకాశం లభిస్తుంది. ఒకే గ్రామంలో వేలాది ఎకరాల్లో రెండు మూడు రోజుల్లోనే పంట పొలాలను కోయడం వల్ల దాన్యం ఆరబోసుకునేందుకు స్థలాల కరువు నెలకొంది. తప్పని పరిస్థితిలో రైతులు రహదారులను ఆశ్రయిస్తున్నారు. కలెక్టర్ అధికారులు మంత్రులు సంవత్సరాల తరబడి చూస్తున్న రహదారుల వెంట ప్రమాదాలు జరుగుతున్న ప్రత్యామ్నాయ మార్గాలను రైతులకు సూచించకపోవడం విచారకరమని రైతు సంఘాల నాయకులు అంటున్నారు. ఇప్పటికైనా రైతులకు ప్రత్యామ్నాయ మార్గాలను చూపించి రహదారుల వెంట ధాన్యాన్ని ఆరబోసే విధానానికి స్వస్తి చెప్పించి ప్రమాదాల నివారణకు సహకరించి వాహనచోదకులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలనీ రైతులు అంటున్నారు. ధాన్యం కోసి పొలంలో ఆరబోయేలేని పరిస్థితి, ఇంటికి తోలి ఆరపోద్దామంటే ఇంటి వద్ద ఖాళీ స్థలం ఉండదు, స్థలం ఉన్నవారికి తరలించేందుకు వాహనం వచ్చే పరిస్థితి ఉండదు. ఇలాంటి గత్యంతరం లేని పరిస్థితుల్లోనే రహదారుల వెంట ఉండే ఖాళీ స్థలాన్ని ఆశ్రయిస్తున్నామని రైతులు తెలుపుతున్నారు. ప్రస్తుతం చలువాయి ప్రాంతంలో చల్వాయి నుండి మొదలుకొని గోవిందరావుపేట వరకు రైతులు జాతీయ రహదారి వెంట ఇరువైపులా ఉన్న ఖాళీ స్థలంలో ధాన్యాన్ని ఆరపోసుకొని ఆరిన వెంటనే కాంటాలు వేసి తరలిస్తున్నారు. ఇది తాత్కాలిక మే అని శాశ్వతంగా పర్మినెంట్‌గా రైతాంగం ధాన్యం ఆరబోసుకునేందుకు అవసరమైన స్థల సేకరణ ప్రభుత్వం చేసి అందించినట్లయితే ప్రభుత్వ ప్రయత్నాలు హర్షిస్తామని రైతు సంఘాల రైతులు అంటున్నారు.

**ప్రతీ గ్రామానికి ధాన్యం ఆరబోసుకునేందుకు పది ఎకరాల స్థలాన్ని కేటాయించాలి : బుడిగె రఘు, చల్వాయి రైతు**



రైతులు పండించిన ధాన్యాన్ని ఆరబోసుకునేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతి గ్రామంలో 10 ఎకరాల స్థలాన్ని కేటాయించాలి. ప్రతి గ్రామానికి పల్లె ప్రకృతి వనం క్రీడ మైదానాలను నిర్మించినట్లే రైతులకు సదుపాయాలను కల్పిస్తూ ధాన్యం ఆరబోసుకునేందుకు వీలు కల్పించాలని,అక్కడే ధాన్యం ఖరీదులు కాంట లోడు చేయించే విధంగా చర్యలు చేపట్టాలి. రైతులు ఎదుర్కొంటున్న ధాన్యం ఆరబోత సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి.

# బచ్చన్నపేట ఎస్సై నవీన్ కుమార్‌ను సస్పెండ్ చేయాలి

### సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.కనకారెడ్డి



నవతెలంగాణ-జనగామ

అధికార పార్టీకి అనుకూలంగా ఉంటూ భూకబ్జాదారులకు కొమ్ముగాస్తున్న బచ్చన్నపేట ఎస్సైని వెంటనే సస్పెండ్ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక పార్టీ జిల్లా కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం రాపర్తి రాజు అధ్యక్షతన జరగగా కనుకారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బచ్చన్నపేట మండలానికి చెందిన అధికార పార్టీ నాయకుడైన గిరబోయిన అంజయ్య అక్రమాలకు భూకబ్జాలకు పాల్పడుతుంటే అతనికి సహకరిస్తూ రాజ్యాంగ విలువలను కాపాడకుండా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, రామగల్ల అశోక్, మినులపురం ఎల్లయ్య, కంత్రి ఐలయ్య, నరసింహులుపై అక్రమంగా బైండోవర్ కేసులు పెట్టి ఎస్సై అప్రజాస్వామ్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బచ్చన్నపేట మండలం చిన్న రామచంద్రం గ్రామ రెవెన్యూ పరిధిలో ప్రస్తుతం గోపాల్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలోగల 174 సర్వే నెంబర్లు ప్రభుత్వ భూమిని ప్రభుత్వ అధికారులు గత సంవత్సరం క్రితమే ప్రభుత్వ స్థలమని బోర్డు పెట్టడం జరిగిందని తెలిపారు. అయినప్పటికీ అధికార పార్టీకి చెందిన అంజయ్య కుటుంబం అక్రమంగా సాగుచేస్తూ భూమి ఆక్రమించుకొని అక్రమాలకు పాల్పడుతుంటే అట్టి భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని అక్కడ ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఎం మండల కమిటీ గత సంవత్సర కాలంగా ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకుపోవడం జరుగుతుందన్నారు. అయినప్పటికీ అధికారులు అట్టి భూమిని స్వాధీనం చేసుకోకుండా నిర్లక్ష్యంగా ఉండడం ఫలితంగా కోట్ల విలువ చేసే భూమి కొల్లగొట్టే ప్రయత్నంలో అధికార పార్టీ నాయకుడు చేస్తున్నారని అన్నారు. దానికి ఎస్ఐ నవీన్ కుమార్ సహకరిస్తూ భూమి మీద పోరాటం చేస్తున్న నాయకులను ప్రజలను బెదిరిస్తున్నారన్నారు. భూ పోరాటం చేస్తున్న సీపీఎం నాయకులతో ఏసిపి మాట్లాడతాడట అని ఫోన్ చేసి పిలిపించుకొనిఅక్కడ వెళ్లిన తర్వాతబలవంతంగా తహసిల్దార్ వద్దకు తీసుకెళ్లి సీపీఎం నాయకులపై బైండోవర్ కేసు పెట్టడం అప్రజాస్వామికమన్నారు. ఇలాంటి కేసులకు సీపీఎం భయపడేది లేదని ఆ భూమి పేదల దక్కింతవరకు సీపీఎం పోరాటం చేస్తుందని చెప్పారు. ప్రభుత్వం పంచకపోతే సీపీఎం ఆధ్వర్యంలో పేదల గుడిసెలు వేయించి అట్టి భూమిని పేదలకు పంచుతామని హెచ్చరించారు. బచ్చన్నపేట ఎస్సైనీ సస్పెండ్ చేయాలని ఆదివారం రోజున జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాల్లో నిరసన తెలియజేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, అహల్య, జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్, సుంచు విజేందర్, పి.ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రక్త దానం మరొకరికి ప్రాణదానం

### కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తాం - కాంగ్రెస్ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క





నవతెలంగాణ-ములుగు

రక్త దానం మరొకరికి ప్రాణం ధానమని, రక్తాన్ని దానం చేయడం ద్వారా ఇతరుల ప్రాణం కాపాడడమంటే మానవాళికి సేవ చేసనట్లేనని కాంగ్రెస్ జాతీయ నేత, ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు.ములుగు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గొల్లపెల్లి రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ1200 మంది ప్రాణ త్యాగాలను చూసి చలించిన సోనియాగాంధీ తెలంగాణ ఇస్తే వచ్చిన తెలంగాణలో కెసిఆర్ కుటుంబ పాలన కొనసాగిస్తూ రైతులను మోసం చేస్తున్న కెసిఆర్‌కు రాబోయే రోజుల్లో గుణపాఠం చెప్పడం ఖాయమని, రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన యవుసం బాగు పడ్డ చరిత్ర లేదన్నారు. అమ్మపోతే అడవి కొనబోతే కొరివి అన్నట్లు ఉంది రైతుల దుస్థితి రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న సీఎం కేసీఆర్ రైతు ఆత్మ హత్యాల్లో దేశంలోనే రెండవ స్థానంలో ఉన్నాం అని సీతక్క అన్నారు.గడిచిన తొమ్మిదిన్నర యేండ్ల కాలంలో ఆత్మ హత్యలు చేసుకున్న రైతులను ఆదుకున్న పాపాన పోలేదు. ఆత్మ హత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు ప్రతి కుటుంబానికి 20 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు ప్రభుత్వం రావాలంటే రైతును రాజును చేయాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ని ఆశీర్వదించాలని పిలుపు నిచ్చారు.

**కాంగ్రెస్ శ్రేణులు 80 మంది రక్త దానం**

పెద్ద ఎత్తున తరలి వచ్చి మెగా రక్త దానం శిబిరం విజయవంతం చేసిన రైతులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా హాస్పటల్ సూపర్ డెంట్ జగదీష్‌తో పాటు హాస్పటల్ సిబ్బంది, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కవాత్ భేష్ : జిల్లా ఎస్పీ గౌష్ ఆలం



నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు అర్మడ్ రిజర్వు అధికారులైన కమాండంట్ సదానందం, ఆర్ఐ అడ్మిన్ వెంకటనారాయణ, ఆర్ఐ ఎమ్టీఓ కిరణ్ లచే శనివారం నెలవారి పరేడ్ నిర్వహించగా జిల్లా ఎస్పీ గౌస్ఆలం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సిబ్బంది యొక్క డ్యూటీ డిస్పొజిషన్ రిజిస్టర్లు తనిఖీ చేసి సిబ్బంది యొక్క కవాతు ప్రదర్శనకు ఆదేశాలు ఇచ్చారు. ఆర్ఐ అడ్మిన్ పేరెడ్ కమాండర్‌గా వ్యవహరించి ఎస్పికి గౌరవ వందనం సమర్పించి సిబ్బందితో కవాతు ప్రదర్శనను ప్రారంభించారు. సిబ్బంది కవాతు ప్రదర్శనను వీక్షించినఎస్పీ తగు సూచనలను సలహాలను అధికారులకు సిబ్బందికి ఇచ్చారు. రెగ్యులర్‌గా పరేడ్ సాధన చేయాలని అమలుపరిచే బాధ్యత కమాండెంట్‌కి అప్పగించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి రివార్డ్స్ ప్రతిభ కనబరచని వారికి పనిష్మెంట్‌ఉంటాయని హెచ్చరించారు. సిబ్బంది సమస్యలను పేరుపేరునా అడిగి తెలుసుకున్న ఎస్పీ, పరిష్కారం దిశగా అధికారులకు సూచనలు చేశారు. సిబ్బందితో మాట్లాడుతూ తమకు ఉద్యోగరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్న తనకు నేరుగా కానీ కంప్లైంట్ బాక్స్ లేదా ఫోన్ కాల్ ద్వారా గాని, తెలియజేయవచ్చునని శాఖ పరంగా తమ పిల్లల చదువులకు సంబంధించి మెరిట్ స్కాలర్షిప్స్‌గాని, కుటుంబ ఆరోగ్య భద్రత బిల్స్ సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (కమాండెంట్) సదానందం, ఆర్ఐ అడ్మిన్ సిహెచ్ వెంకటనారాయణ, ఆపరేషన్ (ఎంటిఓ) కిరణ్, ఆర్ఎస్ఐ సమ్మయ్య, ఆర్ఎస్ఐ సంపత్ రావు, ఆర్ఎస్ఐ సోమన్న, ఏఆర్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## 22న జీఎంపీఎస్‌ల ధర్నా : మోహన్‌రావు



నవతెలంగాణ-బయ్యారం

గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీలో భాగంగా నగదు బదిలీ చేయాలని, 18 సంవత్సరాల నిండిన యాదవ, గొల్ల కురుమలకు ప్రతి ఒక్కరికి ఈ పథకం అమలు అయ్యే విధంగా చూడాలని డిమాండ్ చేస్తూ మే22న మహబుబబాద్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దుదిమెట్ల మోహన్ రావు యాదవ్ పిలుపు నిచ్చారు.

శనివారం మండలంలోని బయ్యారం, రామచంద్రపురం, పెత్తలగడ్డ, లక్ష్మి నరసింహపురం, గౌరారం, వీనోభనగరం, గోరీమెల్ల, బాలాజీపెట, ఇర్సులపురం, గందంపల్లి గ్రామాలలో ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. గొల్ల కురుమల లబ్ధి పొందాలంటే నగదు బదిలీ ఏకైక మార్గమని ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు నద్దునూరి లింగయ్య, ఉపాధ్యక్షుడు బయ్య శ్రీను, తోట్టి అనిల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై కఠిన చర్యలు

### సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి.మాధవి



నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లాలోని బాల రక్ష భవన్‌లో ములుగు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జిల్లా బాలల పరిరక్షణ విభాగం సమన్వయంతో డిసిపియు, చైల్డ్ లైన్, సఖి సిబ్బందికి న్యాయవిజ్ఞాన సదస్సు,సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లా సంక్షేమాధికారి ఈపి ప్రేమలత అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టీ.మాధవి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణలో క్షేత్ర స్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులను గురించి క్షేత్ర స్థాయి సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో చట్టాలపై అవగాహన కల్పించడానికే జిల్లా న్యాయ సేవాధికా సంస్థ ఆధ్వర్యంలో ఈ న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళలు, పిల్లల హక్కులను పరిరక్షించడం, వారు స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవించేలా చేయడమే మన అందరి ఉమ్మడి లక్ష్యం అని, వారి హక్కుల ఉల్లంఘనలకు కారకులైన వారు ఏలాంటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. ముఖ్యంగా బాల్య వివాహాలు జరగడానికి కారణమైన వారు, బాలల పై శారీరక, మానసిక, లైంగిక హింసకి పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి జే. ఓంకార్ మాట్లాడుతూ జిల్లా బాల పరిరక్షణ విభాగం ములుగు ద్వారా క్షేత్ర స్థాయిలో బాలల హక్కుల పరిరక్షణ కోసం చేపడుతున్న కార్యక్రమాలను గురించి వివరించారు. జిల్లా సంక్షేమాధికారిణి ఈపి ప్రేమలత మాట్లాడుతూ జిల్లాలో ముఖ్యంగా మైనర్ బాలలు ప్రేమ పేరుతో మోసపోవడం జరుగుతుందని, అటువంటి బాలికల తరపున మాశాఖ అన్ని విధాలుగా సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కుమారి జె.సౌఖ్య, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది,ప్రొటెక్షన్ ఆఫీసర్లుపి.కృష్ణవేణి, ఎన్.హరికృష్ణ, డి.సంజీవ, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ విక్రమ్, సఖి సిఏ (ఇన్చార్జి) కల్పన, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ లైన్, బాల సదనం ములుగు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ వేట వేంకటేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు



నవతెలంగాణ-గార్ల

మండల పరిధిలోని మద్రిగూడెం సమీపంలో ఉన్న శ్రీ వేట వెంకటేశ్వర స్వామి ఆలయ హుండిలను లెక్కించగా 3 లక్షల 45 వేల 315 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి నందనం కవితా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో గత ఆరు నెలల తరువాత లెక్కించిన హుండి ఆదాయాన్ని దేవస్థానం ఖాతాలో జమా చేయనున్నట్లు తెలిపారు. హుండి లెక్కింపులో సర్పంచ్ భూక్య బుజ్జి, మరిపెడ ఇవో కె.వేణుగోపాల్, అర్చకులు, మాజీ ధర్మకర్త మండలి చైర్మన్, సభ్యులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి రగ్బీ క్రీడలకు క్రీడాకారుల ఎంపిక

నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్ర స్థాయి రగ్బీ క్రీడలకు జనగామ జిల్లా నుండి క్రీడాకారులను ఎంపిక చేశామని రగ్బీ క్రీడా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దొంతమల్ల గణేష్ తెలిపారు. శనివారం మండలంలోని చెన్నూరు ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయిలో రగ్బీ క్రీడాకారులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాస్థాయి రగ్బీ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి క్రీడలు చేశారు. ఈనెల 22 నుండి 24 వరకు మేడ్చల్‌లో జరిగే రాష్ట్రస్థాయి రగ్బీ క్రీడలకు జిల్లా స్థాయిలో ప్రతిభకనపరిచిన క్రీడాకారులను ఎంపిక చేశామన్నారు. జిల్లా స్థాయి క్రీడాకారుల ఎంపికలో 40 మంది క్రీడాకారులుపాల్గొన్నారు. జిల్లాస్థాయి నుండి రాష్ట్రస్థాయిలో ఆడే క్రీడాకారులు ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుస్కూరి పార్వతి రాజేశ్వర్‌రావు, ఎంపీటీసీ పుస్కూరి కళింగరావు, పాలకుర్తి సొసైటీ వైస్ చైర్మన్ కారుపోతుల వేణు, అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి బాలబోయిన సందీప్, ఉపాధ్యక్షుడు జోడు సంతోష్, బాలబోయిన నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతుకు మంత్రి ఎర్రబెల్లి భరోసా



నవతెలంగాణ-పాలకుర్తి

మొక్కజొర్నాల కొనుగోళ్లలో అలసత్వం చేయరాదని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హెచ్చరించారు. పాలకుర్తి సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ మొక్కజొన్న పంట కొనుగోళ్లలో రైతులు అధైర్య పడరాదని, రైతులకు అండగా ప్రభుత్వం ఉంటుందని మంత్రి రైతులకు భరోసా ఇచ్చారు. రైతులు మధ్య దళారుల చేతుల్లో మోసపోకూడదు అనే సదుద్దేశంతో రైతులు పండించిన మొక్కజొన్నకు మద్దతు ధర కల్పించాలని లక్ష్యంతో ప్రభుత్వం మొక్కజొన్నలను కొనుగోలు చేస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసి మక్కల కొనుగోలు ఏర్పాటు ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులు ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో బస్తాలు కాంటాలైనప్పటికీ లారీలు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. సంబంధిత అధికారులకు, రైతులు ఎలాంటి ఇబ్బందులు పడొద్దని తెలిపి తక్షణమే సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్వతి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, టిఎస్‌కే తండా సర్పంచ్ బాలు నాయక్, రైతులు భూక్య ఆలు నాయక్, బానోతు బాలునాయక్,తమ్మి రాంబాబు, సిరిసన్న గూడెం మాజీ సర్పంచ్ తొట్టె కొమురుమల్లు, ఎండి యాకూబ్ పాల్గొన్నారు.

## తండాల అభివృద్ధికి ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలి





నవతెలంగాణ-బయ్యారం

రాష్ట్రంలో ఉన్న గిరిజన తండాలు, గూడాల అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించడంతో పాటు తండాలకు రెవెన్యూ హెూదా కల్పించి ప్రత్యేక అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేయాలని సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని సేవాలాల్ సేన ముఖ్య కార్యకర్తల సమావేశంలో భూక్య రవి నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో చిన్నవి పెద్దవి సుమారు 13 వేల తండా గూడాలు ఉన్నాయని, తరతరాలుగా మౌలిక సదుపాయాలు లేక అభివృద్ధిలో వెనకబాటుకు గురయ్యాయని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలుగ్రామ పంచాయతీలకు అర కొరగా ఇస్తున్న నిధులతో తండాలు అభివృద్ధి కావడం లేదని జనరల్ గ్రామ పంచాయతీలకు ఇచ్చినట్లుగానే నూతనంగా ఏర్పాటైన తండాల గ్రామపంచాయతీలకు కూడాఇవ్వడం వలనమౌలిక సదుపాయాలకు ఏమాత్రం సరిపోవడం లేదన్నారు. ఒక్కొక్క తండా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయల చొప్పున నిధులను ఇచ్చేలాగా నిధులు కేటాయించాలని, తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన వాటికి రెవిన్యూ హెూదా ఇవ్వకపోవడంతో గ్రామంలో జరిగే భూమి లావాదేవీలు, ఇతర ఆదాయ వనరులు రావడం లేదని అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తండాల గ్రామ పంచాయతీలకు రెవిన్యూ హెూదా కల్పించడంతోపాటు తండాల అభివృద్ధికి ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలని సీఎం ఇచ్చిన వాగ్దానానం ప్రకారం తక్షణమే గిరిజనులకు గిరిజన బంధు పథకాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగ నాయక్, భాస్కర్, చిరంజీవి, కిమ్యా తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ నిర్లక్ష్యం వీడాలి



నవతెలంగాణ-గార్ల

వరి ధాన్యం కొనుగోలు చేయడంలోనూ, కాంటాలు పెట్టిన ధాన్యం బస్తాలను తరలించడంలోను ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వీడి రైతులకు న్యాయం చేయాలని అఖిలపక్షం నాయకులు కందునూరి శ్రీనివాస్, మాళోత్ వెంకట్‌లాల్, జి.సక్రు, కృష్ణారెడ్డిలు డిమాండ్ చేశారు. స్థానిక మార్కెట్ యార్డ్‌లో యాసంగి వరి ధాన్యం రైతుల ఇబ్బందులను శనివారం సీపీఎం, కాంగ్రెస్, న్యూడెమోక్రసి, సీపీఐ, టిడిపి, బిఎస్‌పి పార్టీల ఆధ్వర్యంలో క్షేత్ర స్థాయిలో పరిశీలించి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షం కారణంగా యాసంగి వరి పంటలు దెబ్బతిని ఇప్పటికే పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వరి ధాన్యాన్ని వేగంగా కొనుగోలు చేయకపోవడం, కాంటాలు పెట్టిన వరి ధాన్యాన్ని సకాలంలో ఎగుమతులు చేయకపోవడంతో అన్న దాతలు అరిగోసపడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. సకాలంలో వరి ధన్యాం కొనుగోలు చేయకపోవడం వలన, తీవ్రమైన ఎండలకు వరి ధాన్యం ఆరిపోయి తూకం తక్కువగా వచ్చి కనీసం పంటల పెట్టుబడికి పెట్టిన డబ్బులు సైతం రాని పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి వరి ధాన్యం కొనుగోలును వేగవంతంగా చేయాలని, కాంటాలు పెట్టిన వరి ధాన్యాన్ని మార్కెట్‌కు తరలించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు అజ్మీర వెంకన్న, యం.లోకేష్, ఐ.రవి, భీముడు పాల్గొన్నారు.

## ఇంటింటికీ సంక్షేమ పథకాలు ప్రచారం చేయాలి



నవతెలంగాణ-గార్ల

తెలంగాణలో సీఎం కేసీఆర్ ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకవెళ్ళి బిఆర్ఎస్ పార్టీని మూడవ సారి అధికారంలోకి తీసుక వచ్చే విధంగా కృషి చేయాలని ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరి ప్రియా, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, జడ్పీ చైర్ పర్సన్ అంగోత్ బిందులు అన్నారు. స్థానిక కృష్ణతార ఫంక్షన్ హాల్‌లో శనివారం ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతు భీమా పథకాలను ప్రవేశపెట్టి వేల కోట్ల రూపాయలను రైతులకు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్ దేనని అన్నారు. ఇల్లందు నియోజకవర్గంలో సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించేందుకు కృషి చేస్తామని, మండలంలో ప్రధాన సమస్యగా ఉన్న రాంపురం హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం త్వరలోనే చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, ఎంపీపీ మూడ్ శివాజీ చౌహన్, సర్పంచ్‌లు అజ్మీర బన్సీలాల్, భూక్య మోతీలాల్, నూనావత్ జ్యోతి, బుజ్జి,భారతి, శ్రీను, సక్రు, జానకిరాణి,తారాబాయి, ఉష, శంకర్, రాంబాయి, లావణ్య మండల కోఆప్షన్ సభ్యులు ఖదీర్ బాబా, ఎంపీటీసీలు శీలం శెట్టి రమేష్, మంజుల, రైతుబంధు కోఆర్డినేటర్ పానుగంటి రాధాకృష్ణ, నాయకులు లింగాల ఉమేష్, బుడిగ మురళి, మీగడ శ్రీనివాస్, నరసింహ, కిషన్, హరి కిషన్ జాటోత్ రమేష్, లక్ష్మారెడ్డి, బయ్యారం మండల అధ్యక్షుడు తాత గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లును ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**నవతెలంగాణ-జనగామ**



జనగామ పట్టణంలోని వీరభద్ర రైస్ మిల్లును శనివారం కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ఏడాది 2021-22 సంవత్సరానికి సంబంధించిన పెండింగ్‌లో ఉన్న సిఎంఆర్ రైస్ (32) ఏసీకె బియ్యాన్ని మూడు రోజుల్లో పూర్తి చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన దాన్యం లారీలను ఓపిఎంఎస్, ఆన్లైన్లోఎంటర్ చేసి వెంటనే ధాన్యాన్ని అన్లోడ్ చేయాలని సూచించారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల అధికారిని ఎం.రోజారాణి, డిఎం సివిల్ సప్లై సంధ్యరాణి, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**నవతెలంగాణ-తొర్రూరు**



మున్సిపల్ కార్మికులకు వల్లభమిల్క్ సెంటర్ నిర్వాహకుడు పెరుమాండ్ల సాగర్ సౌజన్యంతో శనివారం మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసినట్లు సీఐటీయూ మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్, సీపీఎం మండల కార్యదర్శి ఎండి యాకూబ్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొమ్ము దేవేందర్‌లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయాలని మంచి భావన కలిగి పంపిణీ చేసిన వల్లభా మిల్క్ సెంటర్ నిర్వాహకుడికి ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరూ సేవా భావం పెంపొందించుకొని చేతనైన సహాయం చేసేందుకు ముందుకు రావాలని అన్నారు. వల్లభ మిల్క్ సెంటర్ నిర్వాహకుడు గత మూడు సంవత్సరాల నుండి మున్సిపల్ కార్మికులకు మజ్జిగ పంపిణీ చేస్తున్నాడని, ముందు ముందు వ్యాపారంలో మరింత పైకి ఎదిగి మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బీఎల్‌వో, రాజకీయ ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలి

### రాష్ట్ర జాయింట్ ముఖ్య ఎన్నికల అధికారి రవికిరణ్

**నవతెలంగాణ-ములుగు**

నియోజకవర్గం బూత్‌లెవెల్ అధికారులను రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని రాష్ట్ర జాయింట్ ముఖ్య ఎన్నికల అధికారి రవికిరణ్ తెలిపారు. 109-ములుగు నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి, డిఆర్ఓ కుతాటి రమాదేవి రాష్ట్ర ముఖ్య ఎలెక్టోరల్ అధికారితో శనివారం వీడియో కాన్ఫరెన్స్ జరిగిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. దీనిలో భాగంగా ములుగు నియోజకవర్గంలోని బూత్ లెవల్ అధికారులను, వారి వివరాలు, మొబైల్ నంబర్, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి సరిచూడాలని జాయింట్ ముఖ్య ఎన్నికల అధికారి రవికిరణ్ తెలిపారు. 1 నుండి 5 విధానం వివరాలను బిఎల్‌ఓలు తమ ఇంటింటి సర్వేలో జాగ్రత్తగా పరిశీలన చేయాలని అన్నారు. ములుగు నియోజకవర్గ ప్రాంత ఓటర్లందరూ వారి ఓటును తమ తమ బూత్ లెవల్ అధికారి, సహాయ ఓటరు నమోదు అధికారి(తహసిల్దారు), ఓటరు నమోదు అధికారి(రెవెన్యూ డివిజనల్ అధికారి)ములుగు నియోజకవర్గం కార్యాలయం నందు గల ఓటరు జాబితాలో సరి చూసుకోవాలని తెలిపారు. కొత్తగా ఓటరుగా నమోదుకై ఫారం 6పెట్టుకోవాలని, ఓటరు జాబితాలో గల ఓటర్ల వివరాల సవరణలు ఫారం 8 పెట్టుకోవాలని, 109 ములుగు నియోజకవర్గం బూత్ లెవల్ అధికారులంతా కొత్త బిఎల్‌ఓ అప్లికేషన్ 3.2 వెర్షన్ ప్లేస్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకోవాలని, ములుగు నియోజకవర్గం ఓటర్ నమోదు అధికారి రమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, వి.మనోహర్ ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులను దోపిడీ చేస్తున్న కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, మిల్లర్లు : జవహర్ లాల్

**నవతెలంగాణ-ములుగు**

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైస్ మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు కుమ్మక్కై రైతన్నలను నిలువు దోపిడీ చేస్తున్నారని, రాష్ట్రంలో కెసిఆర్ పాలనలతో అన్నదాతలు ఆగమవుతున్నారని బిజెపి మండల అధ్యక్షుడు భూక్య జవహర్ లాల్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని కేశవాపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను బిజెపి ములుగు జిల్లా అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు జినుకల కృష్ణాకర్ రావులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నామని చెప్పి ప్రభుత్వం మోసం చేస్తోందని, క్షేత్రస్థాయిలో మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. దీంతో రైతన్నలు హమాలి(ట్రాన్స్ పోర్ట్ ఖర్చులు భరించడంతోపాటు క్వింటాకు మూడు, నాలుగు వందల రూపాయలు తక్కువకు విక్రయించాల్సిన దుస్థితి నెలకొందన్నారు. రైతన్నలు ధాన్యాన్ని నిలువ చేసుకునేందుకు లక్షల రూపాయలు వెచ్చించి గోదాములు నిర్మించినా వాటిని వినియోగంలోకి తీసుకురాకపోవడంలో అధికారులు, ప్రభుత్వం వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. దీంతో రైతన్నలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న అక్రమాలను అధికారులు పట్టించుకుని రైతులకు న్యాయం చేయకపోతే బిజెపి ఆధ్వర్యంలో రైతుల పక్షాన ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కాసర్ల సురేష్, కిసాన్ మోర్చా జిల్లా నాయకుడు పెరుక ధర్మయ్య, కోశాధికారి పైడాకుల మల్లేష్, బూత్ అధ్యక్షుడు పచ్చిమట్ల తిరుపతి, శక్తి కేంద్రం ఇన్చార్జి గొల్లపల్లి రవి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రమేష్, సోషల్ మీడియా ఇన్చార్జి ఫణీశ్వర్ రెడ్డి, రైతులు జంబుల నరసయ్య, శ్రావణ్, తీగల బాబురావు, ఇట్టవేణి రాయమల్లు, పెరుక కాంతారావు, భాషవేని పెద్ద స్వామి, తొగరి సాంబయ్య పల్లేవేని రవి, రాజు, పచ్చిమట్ల అజయ్ తదితరులున్నారు.

## ధాన్యం కట్ చేస్తే కఠిన చర్యలు

### జెడ్పీ సర్వసభ్య సమావేశంలో చైర్మన్ సంపత్ రెడ్డి

**నవతెలంగాణ-జనగామ**

రైతులు పండించిన పంటను కొనుగోలు చేసిన అనంతరం రైస్ మిల్లర్లు ధాన్యం కేజీలు కట్ చేస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని జనగామ జెడ్పీ చైర్మన్ పాకాల సంపత్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక జడ్పీ సమావేశపు హాల్లో జడ్పీ సర్వసభ సమావేశం జడ్పీ చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ శివలింగయ్య అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి పాల్గొని మాట్లాడారు. అంతకు అంతకుముందు జెడ్పీ టీసీలు శ్రీనివాస్ గుడి వంశీధర్ రెడ్డి శ్రీనివాస రావులు మాట్లాడుతూ రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన దాన్యంలో మిల్లర్లు రెండు నుండి మూడు కేజీల వరకు కట్ చేస్తున్నారన్నారు. వడగళ్లతో ఇప్పటికే నష్టపోయిన రైతులకు ధాన్యం కట్ చేయడం వల్ల తీవ్ర నష్టం వాటిల్లుతుందని ధ్వజమెత్తారు. వెంటనే రైస్ మిల్లలతో మాట్లాడాలని కోరారు. రఘునాథ్‌పల్లి జడ్పీటిసి మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా కిలా షాపూర్‌తో పాటు మండలంలోని పలు గ్రామాల్లో మంచినీరు అందడం లేదన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ సంపత్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం తూర్పాల పట్టేందుకు కొనుగోలు చేసిన ప్యాడి క్లీనర్లు సక్రమంగా పనిచేయడం లేదన్నారు. వెంటనే వెంటనే రిజెక్ట్ చేసి తిరిగి పంపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పార్టీలకతీతంగా జిల్లా అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కట్ చేయకుండా సంబంధిత రైస్ మిల్లర్లతో ఇప్పటికే మాట్లాడామన్నారు. అలాంటిది జరుగుతే రైస్ మిల్లర్ల పై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈనెల 31వ తేదీ వరకు జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో దాన్యంకొనుగోలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లర్లపై టాస్క్ ఫోర్స్ కమిటీ వేసేమన్నారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాబోయే వర్షాకాలంని దృష్టిలో పెట్టుకొని సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామాల్లో అన్ని చర్యలు తీసుకోవాలని అందుకు జెడ్పిటిసి, ఎంపీపీలు ప్రజాప్రతినిధులు సహకరించాలని కలెక్టర్ కోరారు.

## నీ కోటి-నా కోటి... ఇరువర్గాలకు సమ్మతమేనా..?

### సోషల్ మీడియాలో ప్రచారం - ఇదీ జనగామ కాంగ్రెస్ రాజకీయం

**నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్**

జనగామ కాంగ్రెస్‌లో వింత పరిస్థితి ఏర్పడింది. ఎవరు ఎందుకు తెచ్చారో కానీ ఈ ప్రతిపాదన సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. పొన్నాల లక్ష్మయ్య వర్గానికి చెందిన వ్యక్తిగా, అయనకు అనుంగ శిష్యునిగా చెబుతున్న మల్లేశం అనే కార్యకర్త ఈ ప్రతిపాదన తెచ్చినట్లుగా మీడియాలో రింగు రింగున తిరుగుతోంది. అదేంటంటే మల్లేశం చేశాడా..? లేక అధినాయకుడు చేయించాడా..? తెలియదు కాని బయటకు మాత్రం వచ్చింది. నీ కోటి-నా కోటి, నీకు డిసిసి - నాకు ఎమ్మెల్యే టికెట్, లేదంటే నీకు ఎమ్మెల్యే టికెట్-నేను చెప్పినోళ్ళకు డిసిసితో పాటు జిల్లా రాజకీయం అంటూ పొన్నాల లక్ష్మయ్య చెబుతున్నట్లుగా వేముల మల్లేశం అనే కార్యకర్త సోషల్ మీడియాలో ప్రతిపాదించారు. ఇందులో ఎంత నిజం ఉందో..? ఎంత వాస్తవం ఉందో..? ఎవరికి తెలియదు. ఈ విషయమై మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్యను సంప్రదించేందుకు ప్రయత్నించగా కర్ణాటక సిఎం సిద్ధరామయ్య ప్రమాణ స్వీకరాంలో బెంగుళూరులో ఉన్నాననే సమాధానం వచ్చింది. ఇదే విషయమై మాజీ శాసన సభ్యులు కోమ్మూరి ప్రతాప్‌రెడ్డిని ఫోన్‌లో సంప్రదించగా తనకు ఎలాంటి ప్రతిపాదన రాలేదని, అటువంటి ప్రతిపాదన వస్తే 100 శాతం అంగీకరిస్తానని చెప్పారు. రెండు రోజులుగా ఈ విషయమై స్థానికంగా భారీ చర్చ జరుగుతోంది. ఈ విషయాన్ని ఇంత కంటే ఎక్కువగా సాగదీస్తే అర్థాలే మారిపోతాయి.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే

**నవతెలంగాణ-గూడూరు**



మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ జన్మదిన పురస్కరించుకొని గూడూరు మండల పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు మట్టేవాడ, శ్రీ హనుమాన్ తండా గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఏపూరు, చక్ర తండా గ్రామపంచాయతీలో నూతన భవనాలకు శంకుస్థాపన చేశారు. మట్టేవాడ గ్రామంలో జెడ్పి కోఆప్షన్ మెంబర్ ఎండి కాసిం ఆధ్వర్యంలో గజమాలతో సత్కరించారు. జన్మదిన పురస్కరించుకొని మండల కేంద్రంలో అన్నదాన కార్యక్రమాలు పండ్ల పంపిణీ కార్యక్రమాలు వివిధ గ్రామాలలో కేక్ కట్ చేసి బర్త్ వేడుకలను ఆయా గ్రామాల ప్రజాప్రతి నిధులు కార్యకర్తలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్ నెంబర్ ఎండి కాసిం, ఎంపీపీ బానోత్ సుజాత మోతిలాల్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వేం వెంకటకృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్ మండల సర్పంచ్లు ఫోరం అధ్యక్షులు ముక్క లక్ష్మణరావు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు : సీపీ రంగనాథ్









**నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్**

ప్రభుత్వ నిబంధనలకు లోబడి వరి ధాన్యంలో తరుగు తీయాల్సి ఉంటుందని, అంతకు మించి ఎక్కువ మొత్తంలో తరుగును తీస్తే తక్షణమే స్థానిక పోలీస్ అధికారులతో పాటు, వరంగల్ పోలీస్ కమిషనర్, టాస్క్ ఫోర్స్ స్పెషల్ బ్రాంచ్ ఏసీపిలకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ రైతులకు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని పోలీస్ కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించడంతో పాటు, కేంద్రానికి ధాన్యం తెచ్చిన రైతులతో ధాన్యం కొనుగోలుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అధిక మొత్తంలో తరుగు పేరుతో రైస్ మిల్లర్లు దోపిడీకి పాల్పడుతున్నట్లుగా రైతులు, పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్‌పూల్‌సింగ్, ఏసీపీ రఘుచందర్, టాస్క్ ఫోర్స్, స్పెషల్ బ్రంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి, తిరుమల్, సీఐ రాఘవేందర్, డీటీ రవీందర్, ఏపీఎం కవిత, తదితరులు పాల్గొన్నారు.

**జనగాం :** ఆరుకాలం కష్టపడి ధాన్యం పండించిన రైతులను రైస్ మిల్లర్లు మోసం చేస్తే చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి.రంగనాథ్ అన్నారు. శనివారం జనగామ జిల్లా పరిధిలోని శ్రీదేవి రైస్ మిల్లును వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ అధికారులతో తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఇప్పటి వరకు మిల్లు వచ్చిన ధాన్యం, వచ్చిన ధాన్యంలో తరుగు వివరాలతో పాటు ధాన్యం తూకం నిర్వహిస్తున్న తీరును పోలీస్ కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ రైతులను మోసం చేయకుండా రైస్ మిల్లర్లు నిబంధన ప్రకారం వ్యవహరించాలని సూచించారు. ఈ పరిశీలనలో టాస్క్‌ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీలు జితేందర్‌రెడ్డి, తిరుమల్ పాల్గొన్నారు.

**నర్మెట్ట :** ఐకెపి కొనుగోలు కేంద్రాలలో తరుగు పేరుతో అధిక తరగతి ఇస్తే సమాచారం ఇవ్వండి నర్మెట్ట ఎస్సై అనిల్ కుమార్ అన్నారు. శనివారం నర్మెట్ట మండలంలోని మచ్చుపహాడ్, బొమ్మకుర్, హనుమంతపూర్, వెల్దండ, మలకపేట, గండిరామారం అమ్మాపూర్ గ్రామాలలోని వడ్ల కొనుగోలు కేంద్రాలు సందర్శించి అక్కడ ఫ్లెక్సీలు కట్టి రైతులకు, కొనుగోలు దారులకు సూచనలు చేయడం జరిగింది.

**లింగాలఘనపురం :** మండలంలోని వనపర్తి, పటేల్ గూడెం గ్రామాలలోని ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాలను ఎస్ఐ ప్రవీణ్ శనివారం పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత తొందరగా సమస్యలను పరిష్కరించాలని కోరడం జరిగింది. మండలంలోని నెల్లుట్ల గ్రామంలో మణికంఠ రైస్‌మిల్ సందర్శించి బిల్లు బుక్కులు చెక్ చేసి రైతులకు అన్యాయం జరగకుండా వారు పంపించిన వడ్లను, తరుగు తీయకుండా కొనవాల్సిందిగా ఆదేశించారు. తరుగు తీసి రైతులను మోసం చేస్తే వారి పై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

# కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

**నవతెలంగాణ-పెద్దవంగర**





కల్తీ విత్తనాలు, నిషేధిత క్రిమిసంహారక మందులు అమ్మితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుని, కేసులు నమోదు చేస్తామని మండల వ్యవసాయ అధికారి కుమార్ యాదవ్, ఎస్ఐ రాజు హెచ్చరించారు. వ్యవసాయ, పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా మండలంలోని ఎరువులు, విత్తనాల షాపులను శనివారం తనిఖీ చేశారు. స్టాక్ రికార్డులను పరిశీలించి, మాట్లాడారు. విత్తనాలు అమ్మే ప్రతి దుకాణం విత్తన లైసెన్స్ కనపడే విధంగా ప్రదర్శించాలన్నారు. స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు సరి చేయాలన్నారు. విత్తనాలు తీసుకున్న రైతుకు బిల్లు తప్పనిసరిగా ఇవ్వలన్నారు. కాలం చెల్లిన విత్తనాలను ఎట్టి పరిస్థితిలో అమ్మకూడదన్నారు. విత్తన చట్టం ప్రకారం నిబంధనలు ఉల్లంఘించి నకిలీ విత్తనాలు విక్రయిస్తే షాపు యజమానులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

**నర్మెట్ట :** నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలతో పాటు లైసెన్స్ రద్దు చేస్తామని నర్మెట్ట ఎస్సై జి .అనిల్ కుమార్ అన్నారు. శనివారం నర్మెట్ట మండలం కేంద్రంలో ఉన్న ఫర్టిలైజర్ షాపులను ఆకస్మికంగా నర్మెట్ట మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ధరావత్ సంతోషితో కలిసి నర్మెట్ట ఎస్సై అనిల్ కుమార్ సాయిరాం ఫర్టిలైజర్స్, అన్నపూర్ణ ఫర్టిలైజర్స్‌లో ఆకస్మిక తనిఖీ చేశారు. ఎస్ఐ అనిల్ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు ఎక్స్‌పైయిరీ అయిన విత్తనాలు రైతులకు విక్రయించొద్దని, షాపులలో నిలువ ఉంచకూడదని షాపు యజమానులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్, సిబ్బంది పాల్గొన్నారు.

# సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమించాలి : సాదుల శ్రీనివాస్

**నవతెలంగాణ-మహబూబాబాద్**



పేదల పక్షపాతి పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభ సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి. అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ జమీందారి కుటుంబంలో పుట్టిన పుచ్చలపల్లి సుందరరామిరెడ్డి సాధారణ నిరాడంబరుడుగా సుందరయ్య అనే పేరును సార్ధకం చేసుకున్నాడని కొనియాడారు. చిన్ననాడే తన ఇంటి నుండి వర్గ దూపిడిని కుల దోపిడిని తరిమికొట్టారని అన్నారు. తన గ్రామం నుండి పేదలకు కూడు గూడు నీడ విద్య వైద్యం అందించాలని తపన పడి మొట్ట మొదలు స్వాతంత్రానికి ముందే వ్యవసాయ కూలీలకు 1934 లో దేశంలోనే మొట్టమొదటిసారిగా కూలి సంఘాన్ని ఏర్పాటు చేశారని, ఆకూలీ సంఘమే నేడు వ్యవసాయ కార్మిక సంఘంగా దేశవ్యాప్తంగా పేదల హక్కుల కోసం పోరాడుతుందని తెలిపారు. తిండి అయిన పెట్టాలి పనైనా చూపించాలని 2004లో సుందరయ్య స్ఫూర్తితో యూపీఏ గవర్నమెంట్ చేత గ్రామీణ ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం, అటవీ హక్కుల చట్టం రావడంలో మహనీయుడు సుందరయ్య దిశనిర్దేశం ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం, బానోత్ ప్రకాష్, మూతిలాల్, కుమారస్వామి, అనిత, విజయ, రుక్మిణి, రాజేశ్వరీ పాల్గొన్నారు.

## కాంటాలైన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి

### ఆర్డీఓ కృష్ణవేణి

**నవతెలంగాణ-పాలకుర్తి**



కంటాలైన ధాన్యాన్ని మిల్లులకు తరలించే విధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు చర్యలు చేపట్టాలని స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవో కృష్ణవేణి సూచించారు. శనివారం మండలంలోని బొమ్మెర రాఘవపురం, ఈరవెన్ను, తొర్రూరు, చెన్నూరు గ్రామాలను తహసిల్దార్ భూక్యపాల్ సింగ్ నాయక్‌తో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. కంటాలైన ధాన్యం వివరాలను నిర్వాహకుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాచర్ వచ్చిన ధాన్యాన్ని కాంటాలు వేసి తరలించేందుకు దృష్టి పెట్టాలని సూచించారు. రైతులు తమ ధాన్యాన్ని తరలించేందుకు ప్రైవేటు వాహనాలను సమకూర్చుకుంటే ప్రభుత్వం వాహన ఖర్చులను అందజేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చే రైతులు తేమ శాతం 17 మించరాదని, తాలులేని ధాన్యాన్ని, నాణ్యత ప్రమాణాలతో కూడిన తీసుకురావాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ద్వారానే రైతులకు మద్దతు ధర ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఏఈఓలు శ్రావణి, సంధ్య, కీర్తితో పాటు రైతులు పాల్గొన్నారు.

## చెరువులు, కుంటలను పరిశీలించిన నీటిపారుదల శాఖ స్పెషల్ ఆఫీసర్ల బృందం

**నవతెలంగాణ-తాడ్వాయి**

మండలంలోని బీరెల్లి, రంగాపూర్ గ్రామపంచాయతీలలో గల చెరువులు, కుంటలను నీటిపారుదల శాఖ అధికారులు, తాడ్వాయి ప్రత్యేకఅధికారి, అల్లెం అప్పయ్య స్థానిక సర్పంచులు, ప్రజాప్రతినిధులతో శనివారం పర్యటించి, కుంటలను, చెరువులను పరిశీలించారు. గతంలో నీటిపారుదల శాఖ అధికారులు బీరెల్లి కొత్త కుంట 8.4 లక్షలు, వీరాపూర్ లక్ష్మికుంట 31.6 లక్షలు, రంగాపూర్ పెరమళ్ళ కుంట 29 లక్షలు, రంగాపూర్ నారాయణగుంట 13.4 లక్షలు, నర్సాపూర్ గౌరారం ఆనకట్ట 2.85 లక్షలు ఎస్టిమేషన్(ప్రతిపాదన) పంపారు. వాటిని పరిశీలించడానికి కలెక్టర్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో చెరువులు, కుంటలను పరిశీలించడానికి నీటిపారుదల శాఖ డిఇ ఎగ్గడి సదయ్య, ఏఈలతో కలిసి మండల ప్రత్యేక అధికారి, జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య బృందం, స్థానిక సర్పంచులు, బీరెల్లి సర్పంచ్ జాజ చంద్రం, రంగాపూర్ సర్పంచ్ అశ్విని సూర్యనారాయణలతో కలిసి కుంటలు చెరువులను మండుటెండలో కూడా లెక్కచేయకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రత్యేక అధికారి అల్లెం అప్పయ్య మాట్లాడుతూ చెరువులు కుంటలకు మత్తడులు, తూములు, కట్టలు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసి వచ్చే వర్షాకాలం రైతులకు సాగునీరు అందించడం జరుగుతుందని తెలిపారు. చెరువులు కుంటలతో రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. రైతుల సంక్షేమం గురించి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వచ్చే వరి కాలం సీజన్లో పంటలు సమృద్ధిగా పండించుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు జాజ చంద్రం, ఇర్ప అశ్విని సూర్యనారాయణ, నరసింహ స్వామి, ఐబీఏఈలు అరవింద్, ప్రశాంత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## మండల సమస్యల పై ప్రశ్నించిన జెడ్పీటీసీ

**నవతెలంగాణ-లింగాలఘనపురం**



మండలం నెలకొన్న ప్రధాన సమస్యల పై జిల్లా పరిషత్ సమావేశంలో జడ్పీటీసీ సభ్యులు గుడి వంశీధర్ రెడ్డి ప్రశ్నించారు. శనివారం జనగామ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశం జిల్లా పరిషత్ చైర్మన్ పాగల సంపత్‌రెడ్డి అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య పాల్గొన్నారు. లింగాలఘనపూర్ జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ మండలం కేంద్రంలో పాక్స్ ద్వారా ధాన్యం సేకరణ చేస్తున్నప్పటికీ అక్కడ రోడ్డుకు కిందకు గోదాం ఉండడం మూలంగా మొన్న కురిసిన అకాల వర్షానికి రైతులు చాలా ఇబ్బందులకు గురి కావడం జరిగింది. కావున దీనికి గాను శాశ్వత పరిష్కారానికి ఆలోచించి ఐకేపీలు కొనుగోలు సెంటర్లకు వెసులుబాటు కల్పించేలా చర్యలు తీసుకోవాలని, వనపర్తి గ్రామం, ఆ పంచాయితీకి అమ్మేటు అయినా మర్రితండాకు నీటి సౌకర్యం కల్పనలో అంతరాయం గురించి శాశ్వత పరిష్కారం చేయాలని కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మండలంలో సుమారు 43 మంది వివోఏలు వారిని గ్రేడ్‌కి అనుగుణంగా గౌరవ వేతనాలు పెంచాలని సమ్మె నిర్వహించడంతో ప్రభుత్వ ప్రతినిధులుగా మేము వారు కోరిన దానికిగాను సంబంధిత అధికారులతో మాట్లాడడంతో సమ్మె విరమింపజేశారు.

## ప్రతీ గ్రామానికి రహదారి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

**నవతెలంగాణ-నెల్లికుదురు**



ప్రతీ గ్రామానికి తండాకి గూడాలకు రోడ్డు సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మహబూబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. మండలంలోని నల్లగుట్ట తండా, మీట్యతండా నరసింహుల గూడెం గ్రామంలో సబ్ స్టేషన్‌కు శంకుస్థాపనలు జెడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరుపాటి వెంకటరెడ్డిలతో కలిసి శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతపాలకులు గ్రామాల అభివృద్ధిని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. నియోజకవర్గానికి కోట్ల రూపాయలను ఇచ్చి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు సహకరిస్తున్న కేసీఆర్‌కి రుణపడి ఉంటామన్నారు. మండలంలోని నల్లగుట్ట తండా మీట్యతండా గ్రామపంచాయతీలకు రోడ్డు సౌకర్యం లేక ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని ఆ గ్రామస్తులు అక్కడ ప్రజాప్రతి తెలపగానే వెంటనే స్పందించి ఆ గ్రామాలకు రహదారి ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, సర్పంచులు, ఎంపీటీసీలు, రైతు సమన్వయ సమితి జిల్లా మండల గ్రామ కోఆర్డినేటర్లు, ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్ సారంపల్లి వెంకటరెడ్డి పాల్గొన్నారు

## ప్రతీ విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలి...

ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ అన్నారు. మండలంలోని కాసియా తండా గ్రామపంచాయతీ పరిధిలోని ధర్మ తండాలో మనఊరు-మనబడి కార్యక్రమాన్ని జెడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్‌రావు, సర్పంచ్ బానోతు బుజ్జి వెంకన్నలతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదవడానికి విద్యార్థులకు అన్ని రకాల మౌలిక వసతలు ఉండాలని ఉద్దేశంతో మన ఊరు మన బడి అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి కొంత నిధిని కేటాయించి పాఠశాలలను అభివృద్ధి పరచడంతో విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నంత స్థాయికి ఎదగడానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. మన ధర్మాతండాలో పాఠశాలను ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బాణోతు బుజ్జి వెంకన్ననాయక్, ఎంపీటీసీ వేసాల కృష్ణయ్య, ఎంఈఓ గుగులోతు రాము, ఉపాధ్యాయులు సురేష్ రెడ్డి, రాజు, ఉప సర్పంచ్ వీరన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు మంగీలాల్, గ్రామ పార్టీ కార్యదర్శి కాసిం, జగన్, మాంగీలాల్, సూర్య, కిషన్, నర్సింహ, సుధాకర్, వీరన్న, లీంగ్య సుక్యా రెడ్యా, హట్య, కోటి, రామోజీ, గోజి, సోని, సరోజ తదితరులు పాల్గొన్నారు.



## వృధాగా పోతున్న బయ్యారం చెరువు నీరు

### పట్టించుకోని ఐబి, రెవెన్యూ అధికారులు

**నవతెలంగాణ-బయ్యారం**

ఈ మధ్యకాలంలో కురిసిన అకాల వర్షాలకు బయ్యారం పెద్ద చెరువులోకి వరదనీరు సుమారుగా 8:30 అడుగుల నీరు చేరుకున్నది. అట్టి నీరుని వృథా కాకుండా చూడాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం వలన మే నెల నుండి నేటి వరకు అడుగున్నర నీరు వృథాగా పోయింది. ఏ రైతుకు నీరు అవసరం లేక పోయినా, చాపల కాంట్రాక్టర్ లాభాల కోసం చెరువులో నీటిని తూముల ద్వారా వృథాగా పంపించారు. వృథాగా పోతున్న నీటిని చూసిన రైతులు అధికారులకు తెలియపరచినప్పటికీ అధికారులు చోద్యం చూస్తున్నారని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. తూములను ఆపరేట్ చేసే బావులు అధికారుల దగ్గర ఉండాల్సినవి కానీ ఇతరుల దగ్గర ఉండడం వలన ఎవరికి ఇష్టం వచ్చినట్లుగా వారు ఆపరేట్ చేసి నీటిని వృథా చేస్తున్నారని, చెరువు పైన సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని, చెరువులో నీరు ఉండడం మూలాన పశువులకు, పక్షులకు జంతువులకు, నీటి కొరత లేకుండా జీవిస్తున్నాయని ఆయన అన్నారు. మంచి నీటి బావులలో నీటి సామర్థ్యం నిలకడగా ఉందని, ఖరీఫ్ సీజన్‌లో ముందుగా వరినాట్లు పెట్టుటకు ఈ నీరు ఎంతో ఉపయోగపడుతుందని, ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి బయ్యారం చెరువులో నీరుని వృథా చేసిన వారి పై తగిన చర్యలు తీసుకోవాలని, చెరువులో ఉన్న నీటిని కాపాడాలని కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన గోవింద్ నాయక్

**నవతెలంగాణ-ములుగు**



వెంకటాపూర్ మండలంలోని నల్లగుంట గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డితో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా గోవింద్ నాయక్ మాట్లాడుతూ మిల్లర్లు రైతులను ఉద్దేశపూర్వకంగానే ఇబ్బంది పెడుతున్నారని ఇలా రైతులకు సంబంధించిన అనేక సమస్యలు తూకం వేస్తూ పంపించిన ధాన్యంలో కటింగ్ పేరుతో ఇబ్బందులు పెడుతూ లారీలు రావడంలేదని, ఇప్పటికైనా మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టకుండా ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, పది రోజుల్లో వివిధ సమస్యలు పరిష్కరించాలని, లేనిచో కలెక్టర్, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకోవడానికి ఏమాత్రం వెనుకడుగు వేసేది లేదని హెచ్చరించారు. మండల అధ్యక్షులు రమణారెడ్డి మాట్లాడుతూ రైతులకు అన్నివేళలా అండగా నిలిచే ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ మాత్రమే అని అన్నారు. రైతులు ఆందోళన చెందవద్దని రైతు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొంటుందని కొందరు రాజకీయ పబ్బం కట్టుకోవడానికి చిల్లర మాటలు మాట్లాడుతున్నారని ఆ మాటలు నమ్మవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మండల సుచరిత శ్రీధర్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు సాదా రమేష్, ఎంపిటిసి జనగాం రవీందర్, ఐకెపి సిబ్బంది, వివో లీడర్లు, రైతులు పాల్గొన్నారు.

## అన్నంపల్లి గ్రామాన్ని ప్రత్యేక జీపీగా గుర్తించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ వైవి గణేష్, డీపీఓ వెంకయ్యకు వినతి

**నవతెలంగాణ-ములుగు**



జగ్గన్నపేట గ్రామ పంచాయతీ పరిధిలోని శివారు గ్రామమైన అన్నంపల్లిని ప్రత్యేక గ్రామ పంచాయతీగా గుర్తించాలని మాజీ ఎంపీ అజ్మీర్ సీతారాం నాయక్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా అదనకు కలెక్టర్ వైవి గణేష్, జిల్లా పంచాయతీ అధికారి కొండ వెంకయ్యకు గ్రామస్తులతో కలిసి వినతిపత్రం అందించారు. అన్నంపల్లి ప్రజలు జగ్గన్నపేట గ్రామపంచాయతీకి వెళ్లి ఆసరా పింఛన్, ఇతరత్రా సర్టిఫికెట్లు తీసుకోవాలంటే తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న విషయం తెలుసుకున్న మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీర సీతారాం నాయక్ జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి అన్నంపల్లిని ప్రత్యేక జీపీగా గుర్తించాలని కోరారు. దానికి తగిన నివేదికను ప్రభుత్వానికి సిఫార్సు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అన్నంపల్లి ప్రజలు పోరిక రమేష్ నాయక్, పాడియా చంటి, సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పోరిక రాహుల్ నాయక్, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## కేజీబీవీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి : యూటీఎఫ్

**నవతెలంగాణ-మంగపేట**





కేజిబివి యుఆర్ఎస్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుతం వెంటనే పరిష్కరించాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు గొప్ప సమ్మారావు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో గుండం పురుషోత్తం అధ్యక్షతన జరిగిన మండల కమిటి సమావేశంలో సమ్మారావు పాల్గొని మాట్లాడుతూ కేజిబివి, యుఆర్ఎస్‌లలో పని చేస్తున్న ఎస్ఓ, సిఆర్టిలు ఇతర సిబ్బందికి ప్రభుత్వం ఇచ్చిన పిఆర్సీకి అనుగునంగా బేసిక్ పే వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి 22న యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నా కార్యక్రమంలో కెజీబీవీ, యుఆర్ఎస్ సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శులు కొండ చెంచయ్య, ములుకాల వెంకట స్వామి, పొదెం సమ్మయ్య, మండల ప్రధానకార్యదర్శి శ్రీరాముల సతీష్ కుమార్, టి.నాగేశ్వర్ రావు, ఎస్.నాగేశ్వర్‌రావు, పూనెం శ్రీనివాసరావు, చింత క్రిష్ణమూర్తి, ఆగబోయిన వెంకటేశ్వర్లు, గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాలు ఒడిసి పట్టాలి

### కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ మాణిక్ రాజ్

**నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్**



భూగర్భ జలాలు అడుగంటి పోకుండా ఇంకుడు గుంతలను వందశాతం సద్వినియోగం చేసుకుని, భూగర్భ జలాలు ఒడిసి పట్టాలని కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ మాణిక్ రాజ్ అన్నారు. అమృత్ సరోవర్ పథకంలో భాగంగా మండలంలోని మీదికొండ, తాటికొండ, జిట్టేగూడెం, గండిరామారం రిజర్వాయర్ గ్రామాల్లో అమలవుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీటి వనరులను ప్రతి ఒక్కరూ సమృద్ధిగా ఉపయోగించుకోవాలని సూచించారు. భూగర్భ జలాలను పెంచేందుకు అమలు చేస్తున్న పథకాలపై రైతులు, ప్రజలకు సంపూర్ణ అవగాహన ఉండాలని, ఇంద కు కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో వర్షపు నీటిని ఇంకుడు గుంతల్లోకి మళ్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయనతోపాటు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ గూడూరి రామి రెడ్డి, ఏఎస్‌ఈ సుధీర్, అధికారులు, పలు విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

**నవతెలంగాణ-ములుగు**



ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ మృతురాలి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందించారు. ములుగు మండలం ఇంచర్ల గ్రామానికి చెందిన మారపాక లక్ష్మి ఇటీవలే అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న తస్లీమా శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె మరణం బాధాకరమన్నారు. ఇలాంటి సందర్భంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను తస్లీమా ఓదార్చారు. సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం అందించారు. తస్లీమావెంట సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా



**నవతెలంగాణ-పర్వతగిరి**

ధాన్యం కొనుగోలులో జరిగిన జాప్యానికి నిరసనగా శనివారం రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో హైదరాబాద్ సివిల్ సప్లై ఆఫీస్ దగ్గర ధర్నా చేపట్టారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేసి బొల్లారం పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్టయిన వారిలో జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోదండ రెడ్డి, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకేట అన్వేష్‌రెడ్డి, వరంగల్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్‌రావు, ఇతర జిల్లాల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

## పుచ్చలపల్లి సుందరయ్యకు ఘన నివాళి



**నవతెలంగాణ-నెక్కొండ**

అమరజీవి కామ్రేడ్‌పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి నెక్కొండలోని ఖచ్చిర్ బండ ప్రాంతంలో సీపీఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు భూక్య సమ్మయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం భారతదేశంలో మతాలు, కులాల మధ్య చిచ్చుపెడుతూ ప్రభుత్వరంగ సంస్థలను అప్పనంగా అమ్మేస్తున్నారని దుయ్యపట్టారు. ఈకార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి పలుసం ముత్తయ్య, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఈదినూరి వెంకన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మాదాసి యాకుబ్, దళిత హక్కులనేత మనుబోతుల మల్లయ్య, కచ్చిర్‌బండ ప్రాంతవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ యువసేన ఆధ్వర్యంలో అన్నదానం



**నవతెలంగాణ-కాశిబుగ్గ**

ఎన్టీఆర్ శత జయంతి వేడుకల సందర్భంగా శనివారం ఎన్టీఆర్ యువసేన రాష్ట్రకన్వీనర్ పంజా రాంబాబు ఆధ్వర్యంలో కాశిబుగ్గలోని మదర్ తెరిసా ఆశ్రమంలో కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ సినిమా, రాజకీయ రంగాలలో అత్యున్నత స్థాయికి చేరుకున్న ఎన్టీరామారావు నేటితరం యువతకు స్ఫూర్తిదాయ కమన్నారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ యువసేన జిల్లా అధ్యక్షుడు కంచర్ల శివ, అభిమానులు శ్రీకాంత్, పోలేపాక బాలు, భరత్, శ్యామ్, బత్తిని రాజు, నర్సింగరావు, ప్రవీణ్, కిరణ్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

**శాయంపేట :** సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు దాసరి నరేష్, తెలంగాణ జాగతి రాష్ట్ర కార్యదర్శి అమ్మ అశోక్, ఎన్టీఆర్ ఫ్యాన్స్ ముల్కనూర్ మోహన్, సాయి, పవన్, నవీన్ పాల్గొన్నారు.

## పోస్టల్ బీమాను సద్వినియోగం చేసుకోవాలి

**నవతెలంగాణ-శాయంపేట**

కేంద్ర ప్రభుత్వము తపాల శాఖ ద్వారా అందిస్తున్న పోస్టల్ బీమాను 18 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కందగట్ల రవి అన్నారు. శాయంపేట గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివారం పోస్టల్ శాఖ నిర్వహిస్తున్న క్యాంపులో పోస్టల్ బీమా కరపత్రాలను సర్పంచ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా పోస్టల్ పేమెంట్ బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పోస్టాఫీస్‌లో రూ.200ల నగదుతో సేవింగ్ ఖాతా తీసుకొని, రూ.399లతో రూ.10 లక్షల బీమా సదుపాయాన్ని పొందవచ్చని సూచించారు. సేవింగ్ ఖాతాలలో ఉపాధిహామీ కూలీడబ్బులు, రైతుబంధు, ప్రధానమంత్రి కిసాన్‌డబ్బులు, విద్యార్థులకు స్కాలర్‌షిప్, ఆసరా పింఛన్లు కోసం వినియోగించుకోవచ్చని సూచించారు. పీఎం కిసాన్ డబ్బులు కొందరి రైతులకు బ్యాంకు ఖాతాల్లో జమ కావడం లేదని గుర్తించిన కేంద్ర మంత్రిత్వ శాఖ ఇటీవల పోస్ట్ ఆఫీస్ సేవింగ్ ఖాతాలు తీసుకోవాలని గైడ్లైన్స్ విడుదల చేసిందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ పోస్ట్ ఆఫీస్ లో సేవింగ్స్ ఖాతా ఓపెన్ చేసి పోస్టల్ బీమా సౌకర్యాన్ని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, ఉప సర్పంచ్ సుమన్, పంచాయతీ కార్యదర్శి రత్నాకర్, గ్రామస్తులు శంకరాచారి, విద్యాసాగర్, రాము, పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత నిర్మించుకోవాలి

**నవతెలంగాణ-శాయంపేట**

భూగర్భ జలాలను కాపాడుకోవడానికి ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత నిర్మించుకోవాలని స్థానిక సర్పంచ్ అరికిళ్ల ప్రసాద్ అన్నారు. మండలంలోని మైలారం గ్రామపంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ కార్యక్రమాలపై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా శనివారం మరుగుదొడ్ల, ఇంకుడు గుంతల నిర్మాణాలపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సునీల్, వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు

**నవతెలంగాణ-చెన్నారావుపేట**

ఫర్టిలైజర్ షాపు యజమానులు రైతులకు మాయమాటలు చెప్పి నకిలీ విత్తనాలు, పురుగుల మందులు అమ్మితే యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై తోట మహేందర్ హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫర్టి లైజర్ షాపులను సిబ్బందితో ఆకస్మిక తనిఖీలు చేశారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తుండడంతో రైతులు పత్తి, మక్కా, వరి విత్తనాలను కొనుగోలు చేసేందుకు వస్తుంటారని, వారికి అధిక దిగుబడులు వస్తాయని మాయమాటలు చెప్పి నకిలీ విత్తనాలు అంటగట్టినట్లు తెలిస్తే షాపులను మూసివేసి యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామన్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన వెంటనే జీఎస్టీ బిల్లులను తీసుకోవాలని రైతులకు సూచించారు.

పంట దిగుబడి వచ్చేంతవరకు ఆ బిల్లులను జాగ్రత్తగా భద్రపరచుకోవాలని తెలిపారు. మండలంలో నకిలీ విత్తనాలు అమ్మితే ఎవరైనా, ఎంతటి వారినైనా కఠినంగా శిక్షిస్తామని, ఎక్కడైనా ఎప్పుడైనా నకిని విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఎస్సై మహేందర్ తెలిపారు.

## కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయం

**నవతెలంగాణ-పర్వతగిరి**



త్వరలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వర్ధన్నపేట నియోజక వర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖయం అని కాంగ్రెస్ పార్టీ పర్వతగిరి మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్ స్పష్టం చేశారు. వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు హనుమకొండ లోని ఎర్రబెల్లి స్వర్ణ నివాసంలో శనివారం పర్వతగిరి మండల కాంగ్రెస్ నాయకులు స్వర్ణకు పూలబొకేతో శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. అనంతరం జాటోతు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ వర్ధన్నపేటలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేయాలని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వస్తుందని బడుగు, బలహీన వర్గాల అండగా నిలబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దళిత దండోరా వైరా కన్వీనర్ కుందూరు వెంకటరెడ్డి, ఎంపీటీసీలు సరోజన, అత్తి రేవతి, తూర్పు తండా ఉపసర్పంచ్ యుగంధర్ నాయక్, మహిళా అధ్యక్షురాలు సువార్త, ఎస్టీ సెల్ అధ్యక్షులు లక్ష్మీ నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షులు గొడుగు బిక్షపతి, వాణిజ్య సెల్ అధ్యక్షులు దారం పూర్ణచందర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మహంకాళి శ్రీనివాస్, ఎస్సీ ఎల్ కన్వీనర్ నరుకుడు రవీందర్, యూత్ అధ్యక్షులు ఉడుతల కష్ణ ఏనుగల్లు గ్రామపార్టీ అధ్యక్షులు గిద్దే దయాకర్‌రెడ్డి, అనంతారం గ్రామపార్టీ అధ్యక్షుడు పేర్వారం దేవేందర్, సీనియర్ నాయకులు కుమార్‌రావు, సూరయ్య, చంద్రు నాయక్, దేవా నాయక్, రాజేష్, మండల యూత్ నాయకులు నరెడ్ల సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారుడికి సర్పంచ్ పరామర్శ

**నవతెలంగాణ-పర్వతగిరి**

సీఎం కప్ - 2023 క్రీడా పోటీలో భాగంగా పర్వతగిరి మండల కేంద్రంలో ఈ నెల 16 న సీఎం కప్ క్రీడా పోటీలో పర్వతగిరిలో నిర్వహించిన కబడ్డీ క్రీడల్లో పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన కబడ్డీ క్రీడాకారుడు కాసర్ల రాజు కు పోటీలో కాలు విరిగింది.ఈ సందర్భంగా కాసర్ల రాజును శనివారం స్థానిక సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు రాజును పరామర్శించి ఆయనకు ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ మాడుగుల రాజు,ఉపసర్పంచ్ రంగు జనార్దన్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రంగుకుమార్,గ్రామ ప్రధాన కార్యదర్శి బోట్ల శ్రీకాంత్, వార్డు సభ్యులు చిన్నపెల్లి కుమార్, అర్షం కుమార్, యువ నాయకులు చిన్నపెల్లి అజయ్,బోట్లప్రశాంత్, పోలేపాక కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుడి కుటుంబానికి నాగుర్ల పరామర్శ

**నవతెలంగాణ-ఆత్మకూర్**

ఆత్మకూర్ మండలం గూడెప్పాడు గ్రామానికి చెందిన ఉద్యమకారుడు, ఎండీ.అంకుష్ ఇటీవల అకాల మరణం చెందగా అట్టి కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ఓదార్చి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమకారులను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. ఆపదలో ఆదుకుంటానని భరోసానిచ్చారు . ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి.బాబు, మియా(చిరంజీవి), లింగమూర్తి, లక్ష్మారెడ్డి, పాషా, నర్సయ్య, ఇమ్మానుయేల్, సాంబరెడ్డి, అఫ్జల్, అత్తర్ పాషా, ఉస్మాన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# 22 నుంచి జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలు

### డీవైఎస్ఓ అశోక్‌కుమార్



**నవతెలంగాణ-హనుమకొండ**

పల్లె మొదలు పట్టణం దాకా ప్రతిభావంతులైన ఆటగాళ్లను గుర్తించి ప్రోత్సహించాలనే సంకల్పంతో నిర్వహిస్తున్న సీఎంకప్ పోటీలో భాగంగా జిల్లా స్థాయి పోటీలను ఈ నెల 22 నుంచి నిర్వహించనున్నట్లు హనుమకొండ జిల్లా క్రీడలు, యువజన అధికారి గుగులోతు అశోక్‌కుమార్ తెలిపారు. స్థానిక జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో మూడురోజుల పాటు జరిగే ఈ క్రీడోత్సవాల్లో జిల్లాలోని అన్ని మండలాల నుండి దాదాపు 1700 మంది క్రీడాకారులు హాజరుకానున్నట్లు చెప్పారు. పోటీల విజయవంతానికి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా అధికారులతో కూడిన పలు నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రత్యేకించి భోజన నిర్వహణ, శానిటేషన్, మెడికల్, రిసెప్షన్, ప్రారంభ ముగింపు కార్యక్రమాల నిర్వహణ, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటితోపాటు క్రీడల నిర్వహణ, ఎంపికల కమిటీలో సంబంధిత క్రీడా సంఘాల బాధ్యులు, కోచ్‌లు, సీనియర్ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులని భాగస్వాములు చేసినట్లు చెప్పారు. వేసవి నేపథ్యంలో క్రీడాకారులకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఆయా తేదీల్లో క్రీడలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మూడురోజుల పాటు జరిగే ఈ క్రీడల్లో పాల్గొనే అన్ని మండలాల క్రీడాకారులు సకాలంలో హాజరయ్యేలా సంబంధిత ఎంపీడీవోలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. పోటీలను వివాదాలకు తావులేకుండా నిర్వహిస్తూ పారదర్శకంగా జిల్లాజట్లను ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. ఈ నెల 28 నుండి హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి సీఎంకప్ పోటీలో పాల్గొనే జిల్లా క్రీడాకారులకు ప్రత్యేకంగా క్రీడా దుస్తులు అందించనున్నట్లు చెప్పారు.

### సైన్ బోర్డుల ఏర్పాటు

వివిధ మండలాల నుండి విచ్చేసి క్రీడాకారులకు సౌకర్యం గురికాకుండా సంబంధిత క్రీడా మైదానాన్ని సులువుగా గుర్తించే వీలుగా ప్రధాన ద్వారం వద్ద సైన్ బోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రిసెప్షన్ కమిటీలో తొలుత ఆయా మండలాల కోచ్, మేనేజర్లు ఎంట్రీ ఫారంలు, ఆధార్‌కార్డుతో సమర్పించాలి. వివరాలు సరిగా ఉంటేనే ఆడేందుకు అనుమతించడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు క్రీడలు ఉదయం 7 గంటలకే ప్రారంభమవుతా యన్నారు. 22న కబడ్డీ, అథ్లెటిక్స్, బాక్సింగ్, హ్యాండ్ వాల్, బాస్కెట్ బాల్, హాకీ, 23న వాలీబాల్, జిమ్నాస్టిక్స్, స్విమ్మింగ్, ఆర్చరీ, 24న ఖోఖో, ఫుట్ బాల్, టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్, షఉటింగ్ , టేబుల్ టెన్నిస్, క్రీడాంశాలలో బాలబాలికల విభాగంలో పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

### 22న మంత్రులచే క్రీడల పారంభోత్సవం

ఈనెల 22న ఉదయం జరిగే ఈ క్రీడోత్సవాల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్, మండలి వైస్‌చైర్మన్ బండాప్రకాష్, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, ఎంపీలు పసునూరి దయాకర్, మాలోత్ కవిత, ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, ఎమ్మెల్యేలు, జెడ్పి చైర్ పర్సన్‌లు, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు మహ్మద్ అజీజ్ ఖాన్, క్రీడా సంఘాల బాధ్యులు హాజరు కానునట్లు చెప్పారు.

# ఉద్యోగులపై దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

### ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యోగ సంఘాల జేఏసీ



**నవతెలంగాణ-సుబేదారి**

ప్రభుత్వ ఉద్యోగుల నివాసస్థలాల కొరకు సీఎం కేసీఆర్ కడిపికొండలో కేటాయించిన భూమిలోకి వెళ్లిన ప్రభుత్వ ఉద్యోగులపై భౌతిక దాడిచేసి తీవ్రమైన పరుష పదజాలంతో దూషించిన అసాంఘిక శక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ముందు ఉమ్మడి వరంగల్ జిల్లాఉద్యోగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యోగులు భోజన విరామసమయంలో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వ ఉద్యోగుల ఇండ్ల స్థలాల కొరకు కడిపికొండలో టీఎన్‌జీఓస్ హౌసింగ్ సొసైటీకి కేటాయించిన 32 ఎకరాల ప్రభుత్వ భూమిలో బయటి వ్యక్తులు కబ్జాలకు పాల్పడుతున్న దృష్ట్యా కబ్జాలను నిలిపివేయ డానికి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్‌దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అందులో భాగంగా కడిపికొండలో ప్రభుత్వ ఉద్యోగులకు కేటాయించిన భూమిలో అన్యాక్రాంతమైతున్న భూమిని పరిశీలించుటకు అక్కడికి వెళ్లిన ఉద్యోగులను కొంతమంది అసాంఘిక శక్తులు పరుష పదజాలంతో దూషిస్తూ ఉద్యోగులపై తీవ్రమైన భౌతికదాడులకు పాల్పడ్డారని దాడులకు పాల్పడిన వ్యక్తులను వెంటనే కఠినంగా శిక్షించవలసిందిగా వరంగల్ ఉమ్మడి జిల్లా ఉద్యోగ సంఘాల జేఏసీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని వారి వెనుక ఎంత పెద్ద వాళ్ళు ఉన్నా ఊరుకునేది లేదని హెచ్చరించారు.

భౌతిక దాడులకు పాల్పడిన వారిని వెంటనే అరెస్టుచేసి శిక్షించే వరకు తమ ఉద్యమాన్ని తమ నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తామని 33 జిల్లాల్లో ఉద్యోగ సంఘాల జేఏసీ పక్షాన నిరసన కార్యక్రమాలు చేపట్టడానికి కేంద్రసంఘం అధ్యక్షులు మామిల్ల రాజేందర్,ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్లు మిగతా రాష్ట్ర ఉద్యోగ సంఘాల నేతలు కార్యాచరణ ప్రకటిస్తారని పేర్కొన్నారు.

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ అన్నమనేని జగన్ మోహన్ రావు, వరంగల్ జిల్లా టిఎన్జీవో అధ్యక్షులు గజ్జెల రామ్‌కిషన్ మాట్లాడుతూ ఉద్యోగులకు కేటాయించిన ప్రభుత్వ భూమిని ఎట్టి పరిస్థితుల్లో వదిలేది లేదని ఉద్యోగ సంఘాల జేఏసీ పక్షాన ,తెలంగాణ గెజిటెడ్ అధికారుల పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. భోజన విరామ సమయ నిరసన కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్‌ని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా టీఎన్జీవో కార్యదర్శి వేణుగోపాల్, బూరుగు రవి, జ్ఞానేశ్వర్, నాగరాజు, లక్ష్మణరావు,పుల్లూరు వేణుగోపాల్, కత్తి రమేష్, అశోక్, శ్యాంసుందర్,దాస్యనాయక్, వెంకట్రాంరెడ్డి,సారంగాపాణి తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం రైతుకు శాపం



**నవతెలంగాణ-ఆత్మకూర్**

మిషన్‌భగీరథ అధికారుల నిర్లక్ష్యం ఓ రైతు శాపంగా మారింది.. హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన పలకల సాంబరెడ్డికి ఆత్మకూరు శివారులోని పీర్‌బాబా దర్గా పక్కన జాతీయ రహదారిని ఆనుకొని మూడు ఎకరాల వ్యవసాయ భూమిఉంది. అందులో మొక్కజొన్న పంట సాగుచేస్తున్నాడు. మొక్కజొన్న విరిసి పంటచేనులో చిన్న కుప్పలుగా ఏర్పాటు చేశారు.. శనివారం చేనులోని చేసిన కుప్పలను తీసి మొక్కజొన్నల కంకులు పట్టి ధాన్యం బస్తాల్లో నింపుదామనుకున్నారు. కానీ శుక్రవారం రాత్రి పంట చేనును ఆనుకొని ఉన్న మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ కావడంతో పంటలోకి పూర్తిగా నీరు చేరి కంకులు నీళ్లలో తెలియాడాయి..శనివారం ఉదయం బాధిత రైతు పంట చేనుకు వెళ్లి చూసేసరికి మొక్కజొన్న కంకులు మొత్తం నీళ్లలో తేలుతూ కనిపించాయి.. దీంతో బాధిత రైతు సాంబరెడ్డి-లక్ష్మి దంపతులు ఆవేదన చెందుతూ బోరున విలపించారు..పంటచేతికి వచ్చే సమయానికి నీళ్ల పాలుకావడంతో కన్నీరుపెట్టారు.. పైపులైన్ లీకేజీ అవుతుందని పలుమార్లు చెప్పినా అధికారులు పట్టించుకోకపోవడంతో ఇలా జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.. ప్రభుత్వం తమను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.. సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు.

## గొల్ల కురుమలకు పెన్షన్ అందజేయాలి



**నవతెలంగాణ-రాయపర్తి**

యాభై సంవత్సరాలు నిండిన గొల్ల కురుమలకు నెలవారిగా పెన్షన్ అందజేయాలని జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో 22న వరంగల్ కలెక్టరేట్ ఆఫీస్ ముందు ధర్నా పోస్టర్ ను జీఎంపీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు చల్ల మల్లయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గొల్ల కురుమలకు పెన్షన్‌తో పాటు గొర్రెల పంపిణీలో భాగంగా నగదుబదిలీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. లబ్దిదా రులకు చెందాల్సిన డబ్బులు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో వేస్తే మధ్య దళారు లకు తావివ్వకుండా చూడాలన్నారు. కలెక్టరేట్ ముందు ధర్నా కార్యక్రమానికి గొల్ల కురుమలు అధికసంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో యాదవ సంఘం గ్రామ అధ్యక్షులు మర్రి వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్య దర్శి చందు మల్లేష్‌యాదవ్, నాగుల రాంబాబు, బండి లింగన్న, కుంట రమేష్, చందు లింగన్న, కసరబోయిన సంపత్, కుంట రాంబాబు, వేల్పుల రాజు, చిన్నాల యాకన్న, కుంట రామ్మూర్తి, కసరబోయిన ఐలయ్య, చందు మల్లయ్య, చందు అనిల్ పాల్గొన్నారు.

## తాగునీటి కోసం ప్రత్యామ్నాయ చర్యలు

**నవతెలంగాణ-పర్వతగిరి**

వేసవి కాలం దష్ట్యా తాగునీటి కోసం ప్రత్యామ్నాయంగా చర్యలు చేపట్టినట్లు మండలంలోని ఏబి తండా గ్రామ పంచాయితీ పరిదిలోని భూక్య హక్య తండాలో శనివారం స్థానిక సర్పంచ్ మాలోతు ప్రమీల గోపి నాయక్ చెడిపోయిన చేతి పంపులకు మరమ్మతులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కారోబార్ తిరుపతి, వార్డు సభ్యులు,గ్రామపంచాయతీ సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

## పర్యావరణంపై అవగాహన

**నవతెలంగాణ-దామెర**

దామెర మండలంలోని సింగరాజుపల్లెలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లో భాగంగా పర్యావరణంపై అవగాహన సదస్సును ర్యాలీని నిర్వహించారు. అనంతరం పర్యావరణం పై ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాణి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతిఇంటిలో మొక్కలు పెంచాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పుల రజిత, డాక్టర్ రాధా, అంగన్వాడి టీచర్ వాణి, ఏఎన్ఎం స్వరూప, ఎఫ్ఏ కుమారస్వామి, కారోబార్ కుమారస్వామి గ్రామస్తులు పాల్గొన్నారు.

## కామరాతి బీరప్ప స్వామి కళ్యాణంలో ఎమ్మెల్యే చల్లా దంపతులు

**నవతెలంగాణ-నడికూడ**

మండలంలోని కంఠాత్మకూర్ గ్రామంలోని శ్రీ కామరాతి బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవంలో పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి-జ్యోతి దంపతులు పాల్గొన్నారు. స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్, జడ్పీటీసీ సుమలత కరుణాకర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి, రైతు మండల కోఆర్డినేటర్ సుదాటి వెంకన్న గ్రామ ఉపసర్పంచ్ రాయుడు, దేవేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, గ్రామ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అఖండ హరినామ సంకీర్తన

**నవతెలంగాణ- శాయంపేట**

మండలంలోని సూరంపేట గ్రామానికి చెందిన శ్రీరామదాసు భజన మండలి సభ్యులు తిరుమల తిరుపతి దేవస్థానంలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో శనివారం అఖండ హరినామ సంకీర్తన చేశారు. శ్రీవారి అన్నమయ్య కీర్తనలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో భజన మండలి మండల అధ్యక్షులు మన్యం రాంరెడ్డి, బృంద సభ్యులు చీరాల సాయిరెడ్డి, రఘుపతి రెడ్డి, రాజు, రాజయ్య, కృష్ణయ్య, వెంకటేష్, రవిచంద్ర, శ్రీకాంత్, ప్రభాకర్ పాల్గొన్నారు.

## దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదం

**నవతెలంగాణ-నెక్కొండ రూరల్**



ఈ మండు వేసవిలో బాటసారుల, వాహనదారుల, ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో దోహదపడతాయని సర్పంచ్ మాదాసు అ నంతలక్ష్మి రవి అన్నారు. మండలంలోని అలంకానిపేట గ్రామపంచాయతీ, బాల వికాససంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కర్నూరపు శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. ఎండ తీవ్రత రోజు రోజుకు పెరుగుతున్న తరుణంలో తాగునీటి దృష్ట్యా చలివేంద్రం ఏర్పాటు చేసుకో వడం చాలా శ్రేయస్కరమన్నారు. నిత్యం బ్యాంకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు ఇతర గ్రామాల నుంచి వచ్చే వారికి చలివేంద్రం ద్వారా తాగునీరు అందించడం వారి దాహార్తిని తీరుస్తుందన్నారు.

ఈకార్యక్రమంలో బాలవికాస సంస్థ అధ్యక్షులు చీకటి శ్రీనివాస్, ఉపసర్పంచ్ గుంటుక నర్సయ్య, యాకలక్ష్మి ఉపేందర్, పసునూటి వెంకన్న, రైతు కమిటీ సభ్యులు మాదాసు వెంకటేశ్వర్లు, చైర్మన్ రాగిరి రవీందర్, యూత్ ఆర్గనైజింగ్ గార్లపాటి నిరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గాలివాన బీభత్సం.. ఇల్లు ధ్వంసం..

**నవతెలంగాణ-నల్లబెల్లి**



సాయంత్రం కురిసిన గాలివాన బీభత్సానికి మండల కేంద్రంలోని బుట్టి శ్రీనివాస్ తాపీమేస్త్రి కూలీ పని చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తుండగా గాలివాన బీభత్సానికి తన ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. ఇంటిపై కప్పు రేకులు పూర్తిగా గాలికి ఎగిరి పోగా ఇంట్లోని వస్తువులు, బియ్యం, నిత్యవసరాలు పూర్తిగా తడిసిపోయాయి చిందర వందరయ్యాయి. గాలివాన బీభత్సం కుటుంబాన్ని నిరాశ్రయులను చేసింది. కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.

## అన్నదాతలకి అండగా ఉంటాం : ఏసీపీ

**నవతెలంగాణ-ఎల్కతుర్తి**



అన్నదాతలకి అండగా ఉంటామని కాజీపేట ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన రైతులతో మాట్లాడు తూ రైతు మిల్లర్లు ఇబ్బంది పెడితే తమ దష్టికి తీసుకురావాలన్నారు. ధాన్యం తరుగు పేరుతో కోత పెడితే మిల్లులను సీజ్ చేస్తామని హామీ ఇచ్చారు. ఆరుగాలం శ్రమించి కష్టపడి పండించిన రైతన్నలకు ఇబ్బందిపెడితే ఊరుకోబోయేది లేదన్నారు. సిపి ఆదేశాల మేరకు పోలీసులు ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. సూరారం గ్రామం లో సైతం ఆయన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను, ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. కల్తీ విత్తనాల అమ్మినట్లయితే పీడీ యాక్ట్ నమోదు చేస్తామన్నారు. పోలీసులు రైతులకు ఎప్పుడు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది అయినా స్థానిక ఎస్సైకి సమాచారం అందించాలన్నారు. వెంటనే పోలీసులు స్పందిస్తారని పేర్కొన్నారు. ఆయన వెంట సిఐ ప్రవీణ్ కుమార్ ,ఎస్సై జక్కుల పరమేష్, హెడ్ కానిస్టేబుల్ రవికుమార్, సిబ్బంది వలి, మహేందర్, వెంకన్న తదితరులు ఉన్నారు.

## తెలంగాణ సాంస్కృతిక శాఖ డైరెక్టర్‌కు పితృవియోగం



**నవతెలంగాణ-శాయంపేట**

తెలంగాణ సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ తండ్రి డాక్టర్ మామిడి సుదర్శన్ అనారోగ్యంతో బాధపడుతూ శనివారం తెల్లవారుజామున మరణించాడు. గ్రామంలో ఆర్ఎంపీ వైద్యుడిగా సుదర్శన్‌కు మంచి పేరు ఉండడంతో కడసారి చూపు కోసం భారీ సంఖ్యలో గ్రామస్తులు, కళాకారులు చేరుకున్నారు. సుదర్శన్ మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కళాకారుల విన్యాసాల నడుమ అంతిమయాత్ర కొనసాగింది. టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణ రావు, డిసిఐ సంజీవరెడ్డి, హైకోర్టు న్యాయవాది మామిడి రూపేందర్, మాజీ స్పీకర్ ఓఎస్‌డి గడ్డం భాస్కర్, సర్పంచ్ కందగట్ల రవి, ఉపసర్పంచ్ సుమన్ సందర్శించి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**నవతెలంగాణ-చెన్నారావుపేట**

మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో మాజీ టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న తల్లి బాల్నే సారమ్మ ఇటీవల అనారోగ్యంతో మతి చెందిన విషయాన్ని తెలుసుకొని మతురాలి కుటుంబాన్ని శనివారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన బాధిత కుటుంబాన్ని అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట మండల కన్వీనర్ కంది కష్టారెడ్డి, ఓ డి సి చైర్మన్ రామస్వామి నాయక్, పిఎసిఎస్ చైర్మన్ మురారి రవి, మాజీ జెడ్పిటిసి బుర్రి తిరుపతి, మాజీ ఎంపీటీసీ మాదాసి కుమార్ స్వామి, తుటి శ్రీనివాస్, సర్పంచులు, ఎంపిటిసి తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్‌ను సందర్శించిన నేషనల్ అక్రిడేషన్ బోర్డ్ ఫర్ హాస్పిటల్స్ అండ్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్

**నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ**




హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్‌ను నేషనల్ అక్రిడేషన్ బోర్డు ఫర్ హాస్పిటల్స్, హెల్త్ కేర్ ప్రొవైడర్స్ కు సంబంధించిన డాక్టర్ శశికాంత్ పాటిల్, డాక్టర్ రాజీవ్‌భాస్కర్ నిఖతే శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ పాలకవర్గం వారికి స్వాగతం పలికి పూల బొకేను అందిం చారు. మొదట జనరిక్ మెడికల్ షాప్ సందర్శించి నాణ్యమైన మందులను అతి తక్కువ ధరలలో అందించడం, అనంతరం తలసీమియా సెంటర్ ను సందర్శించి రక్తం కొరత లేకుండా తలసీమియా పిల్లలను ఆదుకోవడం అభినందనీయమన్నారు. పిదప బ్లడ్ సెంటర్ రక్తసేకరణ, రక్త పరీక్ష, పంపిణి సమయంలో రక్తం నాణ్యత ప్రమాణాలు అంచనచేసి ఎన్ఏబి హెచ్ గుర్తింపు ఇవ్వడానికి శనివారం రోజున బ్లడ్ సెంటర్ ను పరిశీలించామని డాక్టర్ శశికాంత్ పాటిల్, డాక్టర్ రాజీ వ్ భాస్కర్ నిక్‌టే తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి.విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణగౌడ్, కోశాధి కారి బొమ్మినేని పాపిరెడ్డి, డాక్టర్ శేషుమాదవ్, పొట్లపల్లి శ్రీనివాస్‌రావు, డాక్టర్ సిహెచ్.సంధ్యారాణి, రెడ్ క్రాస్ మెడికల్‌ఆఫీసర్స్ కిషన్‌రావు, సిహెచ్.సత్యం, సిబ్బంది పాల్గొన్నారు.

## 22 నుండి ఆర్ట్స్ కళాశాలకు వేసవి సెలవులు

**నవతెలంగాణ-సుబేదారి**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు మే 22 నుండి జూన్ 11వరకు వేసవి సెలవులను ప్రకటించినట్లు ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న అయిలయ్య తెలిపారు. జూన్ 12 నుండి 2023 -24 విద్యా సంవత్సరం ప్రారంభమవుతుందన్నారు. ఈనెల 29 నుండి నుండి బీఏ, బీకాం, బీఎస్సీ మొదటి సంవత్సరం 2 (రెండవ సెమిస్టర్) పరీక్షలు నిర్వహించబడతాయని ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులకు టైంటేబుల్ ఆన్‌లైన్ ద్వారా పంపించడం జరిగిందన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## తరుగు నెపంతో రైతులను ఇబ్బంది పెడితే చర్యలు

**నవతెలంగాణ-రాయపర్తి**



ధాన్యం కొనుగోలు కేంద్రాలను వచ్చే రైతులను తరుగు నెపంతో ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వర్ధన్నపేట సీఐసదన్ కుమార్ నిర్వాహకులను హెచ్చరించారు. శనివారం వివిధ గ్రామాల్లోని ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు,నిర్వాహకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పరిస్థితులను బట్టి ఆసరా చేసుకుంటున్న నిర్వాహకులు, మిల్లర్లు మోసం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. వరి ధాన్యం బస్తాలపై తేమ పేరిట కోతలు విధిస్తే తమకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో కోతలు విధించే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ధాన్యం కాంటాలో కోత విధించినట్లు తెలిస్తే కఠిన చర్యలు ఉంటాయని మిల్లులను మూసేందుకు ఆదేశిస్తామని కూడా హెచ్చరించారు. టోకెన్ ప్రకారం కాంటాలు పెట్టాలని నిర్వాహకులకు తెలిపారు. ఆయనతో పాటు ఎస్సై బండారి రాజు, ఏఎస్సై సదానందం, కానిస్టేబుళ్లు సంపత్, రవీందర్, రమేష్, రాజు, ఉన్నారు.

## సీపీఐ నూతన కమిటీ ఎన్నిక

**నవతెలంగాణ-మట్టెవాడ**

దళిత హక్కులపోరాట సమితి వరంగల్, ఖిలావరంగల్ మండలాలకు నూతన కమిటీని తాళ్లపల్లి జాన్‌పాల్, సుధీర్ అధ్యక్షతన శివనగర్‌లోని తమ్మె ర భవన్ లో జరిగాయి. ఈ ఎన్నికల్లో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గన్నారపు రమేష్ నూతనకమిటీని ప్రకటించారు.వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షులుగా సంఘీ ఎలేందర్, ఖిలా వరంగల్ మండల అధ్యక్షులు, కార్యదర్శులుగా జన్ను రాజు, రాచర్ల రాజేందర్, వరంగల్ మండల అధ్యక్ష, కార్యదర్శులుగా శనిగరపు దేవరాజ్, జన్ను శంకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## తొర్రూర్‌లో ఆర్‌ఆర్‌ఆర్ కేంద్రాలు : రామచంద్రయ్య

**నవతెలంగాణ-తొర్రూరు**

తొర్రూర్ మున్సిపల్ పరిధిలోని వార్డ్‌లలో రీయూజ్, రెడ్యూస్, రీసైకిల్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్ర తెలిపారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డితో కలిసి వార్డ్ ఆఫీసర్, బిల్ కలెక్టర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్‌ను మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. మేరీ లైఫ్ మేరా స్వచ్ఛ షహర్‌లో భాగంగా ఈ ట్రిపుల్ ఆర్ కేంద్రాలు ఈనెల 20 నుండి జూన్ 5వ తేదీ వరకు 15 రోజుల వరకు ఉంటాయని, వాటి బాధ్యత వార్డ్ ఆఫీసర్, ఆర్పీలదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్, కౌన్సిలర్లు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఏన్నమనేని శ్రీనివాసరావు, కొలుపుల శంకర్, హెల్త్ అసిస్టెంట్ రాజు, జూనియర్ అసిస్టెంట్ శ్రవణ్, కిరణ్, వార్డ్ ఆఫీసర్లు పట్టాభి, కనకరాజు, వెంకన్న, రాంబాయి, బిల్ కలెక్టర్లు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా ప్రభుత్వం అవకాశం కల్పించాలి

**నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్**

యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ, బీఆర్ఎస్ క్రిస్టియన్ రాష్ట్రనాయకులు గోనె సోలోమోన్ రాజుకు ఎమ్మెల్సీగా ప్రభుత్వం అవకాశం కల్పించాలని తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్ అసోసియేషన్ నియోజకవర్గ ఇన్చార్జి నంగునూరు టెక్నా కోరారు. శనివారం నియోజకవర్గ కేంద్రంలో జరిగిన నియోజకవర్గ స్థాయి పాస్టర్ల సమావేశంలో ఆయనముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గాలలో క్రిస్టియన్లపై జరుగుతున్న దాడులపై నిరంతరం పోరాటం చేస్తున్న సోలోమోన్ రాజుకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యం. శ్యాంసన్, యం.కిరణ్, ఎడ్ల. మోజేస్, వి.కోర్నేల్,యస్.సుకుమార్, ఆర్. సుధాకర్, కె.థామస్, టి.ప్రవీణ్, కె.మోజేస్. యం.సీమోను, తిమోతి, కే. ఫిలిప్పు, వి.ప్రభు చరణ్, అన్ని మండలాల పాస్టర్లు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్**

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని చంద్రుతండాలో శనివారం జరిగింది. సీఐ రాఘవేందర్ తెలిపిన వివరాల ప్రకారం బానోత్ సుమన్ (27) అనే వ్యక్తి గతంలో ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ, జీవనం సాగిస్తున్నారని, జీతం సరిపోకపోగా, ఇంటివద్దనే ఉంటూ వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారని, పోషణభారమై ఇటీవలే ఉన్న బంగారం కుదువపెట్టినా సరిపోవడం లేదనే జీవితంపై విరక్తితో గత మంగళవారం తన వ్యవసాయబావి వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలిసిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పరిస్థితి విషమించి సుమన్ మరణించాడు. అతని భార్య స్వాతి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాఘవేందర్ తెలిపారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**నవతెలంగాణ-నెల్లికుదురు**

రాష్ట్ర క్యాబినెట్ వీఆర్‌ఏలను రెగ్యులరైజ్ చేయాలని తీర్మానం చేయడాన్ని స్వాగతిస్తూ సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించినట్లు వీఆర్‌ఏల సంఘం మండల అధ్యక్షుడు మద్దెల భాస్కర్ తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్లో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం సంఘం సభ్యులతో కలిసి శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు మండల వీఆర్‌ఏ జేఏసీ అధ్యక్షులు మద్దెల భాస్కర్, ఉపాధ్యక్షులు ఎండి.రహమాన్, కార్యదర్శి గుంటుక వెంకటేశ్వర్లు, కన్వీనర్లు గాదరబోయిన అచ్చయ్య, రెడ్డబోయిన ప్రకాష్, చట్ల కరుణాకర్, రమేష్, వెంకన్న, బిర్రు రామచంద్ర, కర్ణాకర్, సురేష్, అనిల్ పాల్గొన్నారు.

## బుగులోని దర్శించుకున్న జూనియర్ సివిల్ జడ్జి

**నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్**

శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామిని శనివారం వార కళ్యాణం పురస్కరించుకుని హన్మకొండ జిల్లా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శాంతి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ప్రధాన అర్చకులు వేద మంత్రోచ్చారణతో స్వాగతం పలికారు. అలాగే నగర మేయర్ గుండు సుధారాణి, ఇతర పెద్దలు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఈఓ లక్ష్మీ ప్రసన్న, ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, సీఐ సంతోష్ కుమార్, ఎస్సై బొల్లం వినయ్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు బి.రవీందర్ శర్మ, సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, అన్నదాతలు మల్కిరెడ్డి ముకెందర్ రెడ్డి, రమాదేవి పాల్గొన్నారు.

## 22 నుండి 24 వరకు జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలు

**నవతెలంగాణ-ములుగు**

సీఎం కప్ 2023 జిల్లా స్థాయి పోటీలు ఏటూరునాగారంలో ఈనెల 22 నుండి 24 వరకు జరుపబడతాయని జిల్లా యువజన క్రీడా అధికారి పివిఆర్ చారి శనివారం తెలిపారు. ఈ పోటీలలో మండల స్థాయిలో ఎంపిక కాబడిన పోటీలతోపాటు, ఆరు ఈవెంట్లలో క్రీడాకారులు నేరుగా క్రీడ మైదాన మనకు 15 నుండి 36 సంవత్సరాల వారు పేరు నమోదు చేసుకోవచ్చునని, ఆధార్ కార్డు తప్పనిసరి అని తెలిపారు. క్రీడా మైదానాలకు నేరుగా వచ్చి పాల్గొనే పోటీలు బ్యాడ్మింటన్, బాస్కెట్బాల్ (స్త్రీ,పు), బాక్సింగ్(పు) హ్యాండ్‌బాల్, స్విమ్మింగ్,(స్త్రీ,పు) రెజ్లింగ్(పు), జిల్లా స్థాయి పోటీల నిర్వహణ ఈ క్రింది షెడ్యూల్ ప్రకారం ఉంటుందని తెలిపారు. ఈనెల 22న బ్యాట్మెంటన్, బాస్కెట్బాల్(స్త్రీ,పు), ఫుట్బాల్(స్త్రీ,పు), 23న కోకో, బాస్కెట్బాల్, అథ్లెటిక్స్, హ్యాండ్ బాల్, స్విమ్మింగ్, బాక్సింగ్, రెజ్లింగ్ (స్త్రీ,పు), 24 న కోకో, ఫుట్బాల్ ఫైనల్స్ 100 మీటర్స్,వాలీబాల్, కబడ్డీ (స్త్రీ,పు) సర్టిఫికెట్ల ప్రధానం ఉంటుందని క్రీడాకారులు, విద్యార్థులు, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## 23న జరుగు సదస్సును జయప్రదం చేయండి



**నవతెలంగాణ-బయ్యారం**

ఈ నెల 23న మండలంలోని వినోబాబు నగరంలో జరుగు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గార్ల, బయ్యారం సబ్ డివిజన్ స్థాయి సదస్సుని జయప్రదం చేయాలని కోరుతూ శనివారం వినోబాబు నగరంలో ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశం పార్టీ గ్రామ కార్యదర్శి కొమ్మనబోయిన సదానందం అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ సబ్ డివిజన్ నాయకులు, గౌరారం ఏరియా ఆర్గనైజర్ మేకల ఉప్పలయ్య పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో వరుసగా రెండవ సారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజం పేరుతో దేశ ప్రజలని విభజించి పాలిస్తుందన్నారు. నరేంద్ర మోడి ప్రభుత్వం ప్రజల సమస్యలను విస్మరించి బడావ్యాపారస్తులకు, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. నూటికి 70 శాతానికి పైగా దేశ ప్రజలు వ్యవసాయం పై ఆధారపడి జీవిస్తున్నారు, దేశానికి వెన్నెముక అయిన వ్యవసాయ రంగాన్ని పూర్తిగా కార్పోరేట్ శక్తులకి కట్టబెట్టే విధంగా మూడు నల్ల వ్యవసాయ చట్టాలను తీసుకు వచ్చిందని, ఈ నల్ల వ్యవసాయ చట్టాలను రద్దుచేయాలని డిల్లీ కేంద్రంగా ఒక సంవత్సరానికి పైగా కోటి ముప్పై లక్షల మంది రైతులు ధర్నా చేస్తే ఈ ధర్నా ఫలితంగా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి మూడు వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకుందన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాయమాటలు చెప్పి రాష్ట్ర ప్రజలని అనేక విదాలుగా మోసం చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు కేసీఆర్ మాట్లాడిన మాటలకి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట్లాడుతున్న మాటలకి పొంతన లేకుండా ఉందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇల్లందులో జరిగిన బహిరంగ సభలో కేసీఆర్ మాట్లాడుతు ఎన్నికలు అయిన వెంటనే స్వయంగా నేనే ఈ ప్రాంతానికి వచ్చి పోడు భూములకి పట్టాలు ఇస్తాను అని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాటని అమలు చేయకపోగా అనేక సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు లేవు అనేపేరుతో నిర్దాక్షిణ్యంగా రాష్ట్ర ప్రభుత్వం గుంజుకుంటుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని అయన డిమాండ్ చేశారు. ఈ నెల 23 జరుగు సదస్సులో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.గోవర్ధన్, పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, పార్టీ సబ్ డివిజన్ కార్యదర్శి మోకాళ్ళ మురళి కృష్ణ పాల్గొంటారని ఈ సదస్సులో సబ్ డివిజన్ పరిదిలో గల పార్టీ, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల, గ్రామ నాయకులు దుస్సా వీరభద్రం, మాందాటీ శ్రీనివాస్, భట్టు మధుకర్, దుగ్గి సంజీవ, బాలమల్లు, సుమన్, పడిత్యా, అశోక్, వీరభద్రం, గుడ్ల సత్యనారాయణ, కోడి బుచ్చయ్య, వెంకన్న, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుడికి గ్యాస్ స్టవ్, సిలిండర్ అందజేత

**నవతెలంగాణ-ములుగు**

ఇటీవల కుటుంబ సమేతంగా సమ్మక్క సారక్క దేవతలకు పూజలు చెల్లించడానికి మేడారం విచ్చేసిన జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, న్యాయవాది సంకెనపల్లి రాముకు ఎన్‌హెచ్‌ఆర్‌సీ తాడ్వాయి మండల అధ్యక్షులు ఆలం శ్రీను స్వాగతం పలికారు. ఆరాధ్య దేవతలకు పూజా కార్యక్రమాలు, మొక్కులు చెల్లించారు. అనంతరం మండల అధ్యక్షుడు ఆలం శ్రీను ఇంటిని సందర్శించారు. సామాజిక ఉద్యమకారుడు, ఆదివాసి హక్కుల కోసం పోరాడుతున్న యువ నాయకుడు ఆలం శ్రీను ఇంట్లో కనీసం గ్యాస్ సిలిండర్ పొయ్యి లేకపోవడాన్ని చూసి వెంటనే జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్యకు సమస్యను వివరించి వెంటనే వారి ఆదేశాలతో గ్యాస్ సిలిండర్, పొయ్యి ఇవ్వడానికి నిర్ణయించుకున్నారు. ఈ మేరకు తాడ్వాయి మండల కేంద్రంలో ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మల్యాల మనోహర్ ద్వారా శనివారం గ్యాస్ సిలిండర్, పొయ్యిని కొనుగోలు చేసి ఆలం శ్రీనుకు అందజేశారు. జాతీయ మానవ హక్కుల కమిటీ సభ్యులను తన కుటుంబ సభ్యులుగా భావించి మానవత్వంతో స్పందించి మండల అధ్యక్షుడి పేదరికాన్ని చూసి ఉదార సహాయం చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు రాముకు ములుగు జిల్లా కమిటీ అధ్యక్షుడు రాజశేఖర్ నాయక్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, రాష్ట్ర నాయకులు ఎలకంటి రాజు, పోలోజు రామూర్తి, పిల్లల రాణి, చల్లూరి మహేందర్ జిల్లా నాయకులు ఏడుకొండలు, పర్వతాల రమేష్, అక్కపెల్లి అరవింద్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా తాడ్వాయి మండల అధ్యక్షులు ఆలం శీను మాట్లాడుతూ తనకు ఇంత గొప్ప సహాయం చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు రాముకు, జాతీయ చైర్మన్ డాక్టర్ మహమ్మద్ యాసిన్ కి, రాష్ట్ర అధ్యక్షుడు మొగుళ్ళ భద్రయ్యకు, ములుగు జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.



## పల్లాను కలిసిన ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు



**నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్**

రైతుబంధు సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డిని, చిల్పూర్ గుట్ట బుగులు వెంకన్న ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి జ్ఞాపికను అందించారు. ఇటీవల అమెరికా పర్యటన ముగించుకుని తిరిగి స్వదేశానికి వచ్చిన సందర్భంగా ఆయన ఎమ్మెల్సీని కలిశారు. చిల్పూర్ ఆలయ అభివృద్ధికి సహకారాన్ని అందించాలని గతంలో కోరిన విధంగా, మరోమారు సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి, ఆలయాన్ని మరింత అబివృద్ధి చేసేందుకు అవకాశం కల్పించాలని కోరినట్లు తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన పల్లా త్వరలోనే సీఎంను కలిసి ఆలయ అభివృద్ధి విషయమై వివరించి, తీపి కబురు అందిస్తానని హామీ ఇచ్చినట్లు శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## రైతుల ఉసురు తగిలి కేసీఆర్ సర్కారు పతనం తథ్యం

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రావు



**నవతెలంగాణ-తొర్రూరు**

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చి కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తే కేసీఆర్ సర్కారు అసమర్థత, చేతకాని తనం వల్ల కొనుగోలు చేయకుండా ఉద్దేశ పూర్వకంగా జాప్యం చేస్తూ మిల్లర్లతో కుమ్మక్కు అయి రైతులను నట్టేట ముంచుతున్నారని బిజెపి జిల్లా అధ్యక్షుడు ముద్దిరాజు రామచంద్రరావు ఆరోపించారు. శనివారం స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో పల్లెకుమార్ అధ్యక్షతన జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అకాల వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తడిసి పోయి మొలకెత్తుతుంది అని తెలిపారు.రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న కేసిఆర్ సర్కారుకు రైతుల ఉసురు తగిలి ఈ రైతు వ్యతిరేక ప్రభుత్వం అతి త్వరలో అంతం కావడం ఖాయమని జోస్యం చెప్పారు. తొర్రూరు మండలంలో మిల్లర్లు, ట్రాక్టర్‌కు పది వేలు వసూలు చేస్తూ రైతులను దోచుకుంటున్నారని, అధికారులు పట్టించుకోవడంలేదని, ఇప్పటికైనా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తక్షణమే స్పందించి రైతుల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్న మిల్లర్ల పై చర్యలు తీసుకొని వాటిని సీజ్ చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగే వరకూ బీజేపీ పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు పాకనాటి దామోదర్ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు, జిల్లా నాయకులు మోడపల్లి సోమన్న,పైండ్ల రాజేష్,కాగు నవీన్, సంతోష్, శివ, శ్రవన్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**నవతెలంగాణ-ములుగు**

ఈనెల 22, 23, 24 తేదీల్లో ఏటూర్‌నాగారంలో జరుగు మెగా వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉప వైద్యాధికారి డాక్టర్ విపిన్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య, అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ల ఆదేశాల మేరకు ఏటూరు నాగారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఈనెల 22, 23, 24 తేదీలలో మూడు రోజులపాటు మెగా వైద్య ఆరోగ్య శిభిరం ప్రతిమ క్యాన్సర్ హాస్పిటల్ వారిచే నిర్వహించబోతునారు. ముందస్తు సన్నాహాలు ఏర్పాట్లు కొరకు శనివారం డాక్టర్ విపిన్ సందర్శించి పరిశీలించారు. క్యాంపుకు సంబంధించి ఏర్పాట్ల గురించి తగు సూచనలు, సలహాలు వైద్య సిబ్బందికి అందించారు.ఈ మెగా వైద్య ఆరోగ్య శిబిరంలో అన్ని రకాలైన స్పెషలైజేషన్ పరీక్షలు జనరల్ మెడిసిన్, సర్జరీ, క్యాన్సర్ మొదలగు అన్ని రకాలకు సంబంధించిన వైద్యులు అందుబాటులో ఉంటారన్నారు. రోగ నిర్ధారణ పరీక్షలు రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు, ఎక్స్రే, స్కానింగ్ లాంటి సౌకర్యాలు కూడా ఇందులో ఉంటాయన్నారు.ప్రజలు ఈ ఉచిత ఆరోగ్య సేవలను ఉపయోగించుకోవాలని డాక్టర్ విపిన్ కోరారు.

## ఎరుకల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

**నవతెలంగాణ-తొర్రూరు**

ఎరుకల సామాజిక వర్గ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరం వీరస్వామి కోరారు.శనివారం డివిజన్ కేంద్రంలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో ఎరుకల సంఘం నాయకుడు, చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు నడిగడ్డ యాదగిరి, వారి కుమార్తె నడిగడ్డ శివానిల ప్రథమ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎరుకల కులస్తులు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని, వారు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఎరుకల కులస్తులు ఇప్పటికీ గంపలు అల్లడం, పందుల పెంపకం తోనే చాలీ చాలని జీవితాలను గడుపుతున్నారన్నారు.పందుల పెంపకం పై రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు విధిస్తూ ఎరుకలను ఇంకా అణగదొక్కాలని చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్స్ సభ్యుడు జలకం శ్రీనివాస్, మెగా పవర్ స్టార్ ఫ్యాన్స్ గౌరవ అధ్యక్షులు సయ్యద్ చాంద్ బాషా, సలహాదారులు ఎలగందుల సంతోష్ కుమార్, ప్రదీప్ రెడ్డి, కామటేకర్ జితేందర్,జక్కుల శంకర్, గట్ల సతీష్, కొండ్లి ఉమేష్, వెంకటేశ్వర్లు, నరేష్, కిరణ్, మహేందర్, రాజశేఖర్, అశోక్, ఎరుకల సంఘం నాయకులు రాయపురం సంపత్ రాయపురం శ్రీనివాస్, కోతాటి సంపత్,తోట ఎల్లేష్,మాదగాని ఎంకన్న, నడిగడ్డ సోమయ్య పాల్గొన్నారు.



## పేదింటి ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మీ పథకం వరం



**నవతెలంగాణ-కాజీపేట**

ఆడపిల్లల పెళ్లి తల్లిదండ్రులకు భారంకాకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణ లక్ష్మి పథకాన్ని అమలు చేశారని, పేదండి ఆడపిల్లలకు వరంలా కల్యాణ లక్ష్మి పథకం మారిందని ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. మండల పరిధిలోని 46,64 డివిజన్లకు చెందిన 13మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.13,01,508ల విలువగల చెక్కులను లబ్దిదారుల ఇంటింటికివెళ్లి ఎమ్మెల్యే శనివారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెండ్లిళ్ల తల్లిదండ్రులకు భారం కావద్దనే సీఎం కేసీఆర్ కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్లు మునిగాల సరోజన కరుణాకర్, ఆవాల రాధికా రెడ్డి, మెట్టుగుట్ట చైర్మన్ దువ్వ నవీన్, నాయకులకు కుందూరి రాజేష్ రెడ్డి, పోలేపల్లి రామ్మూర్తి, డివిజన్ అధ్యక్షులు బొల్లికొండ వినోద్ కుమార్, శ్రీకాంత్, ఉపేందర్, రమేష్, భిక్షపతి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గాదరి కిషోర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

**నవతెలంగాణ-దామెర**

దళిత బంధు విషయమై మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ నాయకులను కొడుకులంటూ అవమానపరిచిన ఎమ్మెల్యే గ్యాదర్ కిషోర్ తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని జిల్లా నాయకులు జిల్లెల్ల మురళి మాదిగ డిమాండ్ చేశారు. పులుకుర్తిలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి లో ప్రజల విశ్వాసం కోల్పోయి అసహనంతో ఉన్న కిషోర్ ప్రజల కోసం పోరాడుతున్న నాయకులను అవమాన పరుస్తున్నాడన్నారు. అహంకారం తగ్గించుకొని మాట్లాడకపోతే మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కిషోర్ అవినీతికి, అక్రమాలకు చిల్లర రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచాడన్నారు. కిషోర్‌ను వెంటనే బీఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని లేనిచో బహిరంగ క్షమాపణ చెప్పాలని లేని సందర్భంలో నియోజకవర్గంలో తిరగలేడని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో గోవింద్ కరుణాకర్ మాదిగ, గోవిందు రంజిత్ మాదిగ, జయపాల్ మాదిగ, రాకేష్, పుష్ప కుమార్, మైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## భారీగా కాలం చెల్లిన పురుగుమందులు, ఎరువులు స్వాధీనం



**నవతెలంగాణ-సంగెం**

గీసుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎలుకుర్తి గ్రామంలో శ్రీ విఘ్నేశ్వర సీడ్స్‌అండ్ ఫెస్టిసైడ్స్ ఎరువుల దుకాణంలో కాలంచెల్లిన పురుగుమందులు, జీవన ఎరువులను టాస్క్‌ఫోర్స్ సీఐ అల్లం రాంబాబు బృందం ఆధ్వర్యంలో తనిఖీలు చేసి పట్టుకున్నారు. గ్రామంలో నిరక్షరాస్యులైన రైతులకు కాలం చెల్లిన పురుగు మందులు, జీవన ఎరువులను ఎలాంటి రశీదులు ఇవ్వకుండా అమ్ముతున్నారనే ఖచ్చితమైన నిఘా సమాచారంతో దాడులు నిర్వహించి దాదాపు రూ.1,65,144ల విలువైన ఎరువులను పట్టుకున్నట్లు టాస్క్ ఫోర్స్ సిఐ అల్లం రాంబాబు తెలిపారు. వీటిని తదుపరి విచారణ నిమిత్తం గీసుగొండ పోలీస్‌లకు అప్పజెప్పడం జరిగిందన్నారు. నకిలీ విత్తనాలు, లూజు విత్తనాలు, సరైన సమాచారం ప్రింట్ చేయని ప్యాకెట్ విత్తనాలకు సంబంధించిన ఏదైనా సమాచారం ఉంటే 8712685282 కు ఫోన్ చేసి నిర్భయంగా తెలియపరచవచ్చునీ, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్, టాస్క్ ఫోర్స్ పోలీసులు, గీసుకొండ పోలీసులు, హోంగార్డులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణలో సహకరించాలి : ఎస్ఐ



**నవతెలంగాణ-సంగెం**

మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాల నివారణకు, ఆర్థిక నేరాల కార్యకలాపాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరిస్తూ సమిష్టిగా కృషి చేయాలని వరంగల్ జిల్లా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఎస్సై ఎం.మల్లేశం అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో మానవ అక్రమరవాణా, బాల్యవివాహాలు, ఆర్థిక మోసాలు, అసాంఘిక కార్యకలాపాలు తదితర అంశాలపై మండలంలోని కాట్రపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు పోలీస్ అధికారులు మాట్లాడుతూ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ గ్యాంగ్‌లు మాయమాటలు చెప్పి పిల్లల్ని, మహిళల్ని మోసం చేస్తున్నారని చెప్పారు. మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాల వలన మానవ హక్కుల ఉల్లంఘన, బాలల హక్కుల ఉల్లంఘన జరుగుతుందని, అన్యం పుణ్యం ఎరుగని అమాయకుల జీవితాలు బలవుతున్నాయని మొత్తం మానవ అక్రమ రవాణాలో 46 శాతం మంది మహిళలు, 19 శాతం మంది అమ్మాయిలు బాధితులుగా ఉన్నారని తెలియజేశారు. మిస్సింగ్‌కేసులు, మానవ అక్రమ రవాణా నిరోధానికి పోలీసులతో కలిసి అందరూ సహకరించాలని, సమాచారం తెలిస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్లు 1930, 1098, 100కు సమాచారం అందించాలని అన్నారు. ఈకార్యక్రమంలో వరంగల్ జిల్లా చైల్డ్‌లైన్ కో-ఆర్డనేటర్ వీరబాబు, ఏఎస్ఐ భాగ్యలక్ష్మీ, సంగెం ఎఎస్సై జైపాల్‌రావు, కానిస్టేబుల్ కిషోర్, చైల్డ్ లైన్ మెంబర్ రాహుల్, గ్రామ నాయకులు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ విధానాలను ఐక్యంగా ప్రతిఘటించాలి




**నవతెలంగాణ-దామెర**

దళితులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను ఆరిస్తున్న బిజెపి మతోన్మాద విధానాలను ఐక్యంగా ప్రకటించాలని డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం దామెర మండల కేంద్రంలో గొట్టపాక రవి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కులం మతం పేరుతో విద్వేషాలు రెచ్చగొడుతూ ప్రజల మధ్య చిచ్చు పెడుతుందన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తీసివేసి మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ల ప్రకారం ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటుపరం చేస్తున్న బిజెపి విధానాలు దళితుల సామాజిక న్యాయానికి పూర్తి వ్యతిరేకంగా ఉందన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ రెండో విడత దళిత బంధు నియోజకవర్గానికి 1500 మందికి ఇవ్వాలని, ఇంటి స్థలం ఉన్నవారికి సొంత ఇల్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దళిత బంధు పేరుతో ఎస్సీ కార్పొరేషన్ పెండింగ్ రుణాలు విడుదల చేయడం లేదని 2021, 22 పెండింగ్ రుణాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ సభ్యుల నియామకంలో నిర్లక్ష్యం విడనాడాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసులలో బాధితులకు రావలసిన ఎక్స్‌గ్రేషియా గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉంది నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్లేష్, జిల్లా కన్వీనర్ రెంటాల దేవా, నిమ్మల మనోహర్, రాము, సాంబయ్య, రాజేష్ , సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మెడికేర్‌లో కార్డియాలజీ విభాగం ప్రారంభం

**నవతెలంగాణ-కాజీపేట**

మెడికేర్ జనరల్ హాస్పిటల్ నందు నూతనంగా కార్డియాలజీ విభాగాన్ని నేడు ప్రారంభిస్తున్నట్లు ఆస్పత్రి డైరెక్టర్ ఫాదర్ చిన్నప్పరెడ్డి తెలిపారు. ఆస్పత్రిలో కార్డియాలజీ విభాగం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పీఠాధిపతి బిషప్ ఉడుముల బాల, వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు ఆరురి రమేష్, సెయింట్ పీటర్స్ ఎడ్యుకేషనల్ స్కూల్ చైర్మన్ నారాయణరెడ్డిలు హాజరై ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో కార్డియాలజీ విభాగాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

## పార్కింగ్ స్థలాన్ని వినియోగంలోకి తేవాలి



**నవతెలంగాణ-మట్టెవాడ**

వరంగల్ రైల్వేస్టేషన్‌లో ఆటోలకు కేటాయించిన పార్కింగ్ స్థలాన్ని వినియోగం లోకి తేవడంతో పాటు పుష్‌పుల్ ట్రైన్‌ని వరంగల్ వరకు నడిపించాలని బీజేపీ నాయకులు కుసుమ సతీష్‌బాబు వరంగల్ రైల్వే స్టేషన్ మేనేజర్‌ని కోరారు. బిజెపి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్‌ని సందర్శించిన ఆయన స్టేషన్ లోని ప్రయాణికులకు అసౌకర్యం కలిగిస్తున్న పలు సమస్యలపైన స్టేషన్ మాస్టర్‌కి విన్నవించి సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణకి ట్రాఫిక్‌కి అంతరాయం కలిగేలా వ్యవహరిస్తున్నారని రైల్వే స్టేషన్లో వారికి కేటాయించిన స్థలాల్లో కాకుండా రోడ్లపైన ఆటోలను పార్కింగ్ చేస్తున్నారని దీని వలన ట్రాఫిక్‌కి తీవ్ర అంతరాయం కలుగుతుందని ఆటో డ్రైవర్లు ఈ విషయాన్ని గ్రహించాలని కోరారు. వరంగల్ నుండి హైదరాబాదుకు రోజు వేలాదిగా ప్రయాణికులు తరలి వెళ్తారని వారి సౌకర్యార్థం గతంలో మాదిరిగా పుష్‌పుల్ ట్రైన్‌ని వరంగల్ వరకు నడపించాలని స్టేషన్ మాస్టర్‌ను కోరడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, వన్నాల వెంకటరమణ, బాకం హరిశంకర్, కనుకుంట్ల రంజిత్, ఎరుకుల రాఘునాథ్‌రెడ్డి, ఆడెపు వెంకటేష్, మైదం వీరస్వామి, కొత్తపెల్లి రాకేష్, మదాసు రాజు, కోట సతీష్, రాంబాబు, కొమాకుల నాగరాజు, డివిజన్ అధ్యక్షులు జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధ్యాపకుల ఇంటింటా ప్రచారం

**నవతెలంగాణ-మహదేవపూర్**

హదేవపూర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ నర్సయ్య ఆదేశాల మేరకుశనివారం అధ్యాపకులుమండలంలోని కుదురుపల్లి, ఎడపల్లి, బొమ్మపూర్ గ్రామాల్లో పదో తరగతి పాసైన విద్యార్థులను కలిసి కళాశాల ప్రత్యేకత మరియు గ్రూప్స గురించి వివరిస్తూ వారిని జాయిన్ చేసుకోవడం జరిగింది. కళాశాలలో MPc,Bipc,CEC,HEC, Mphw female voc గ్రూపులు కలవు. అదేవిధంగా ప్రభుత్వ కళాశాలలో ఉచితంగా పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయబడతాయి అని వివరించడం జరిగినది. అడ్మిషన్ పొందే విద్యార్థులు తగిన సలహాల కొరకు క్రింది ఈ నంబర్ 9989501002 సంప్రదించగలరని ప్రిన్సిపాల్ నర్సయ్య తెలిపారు.ఈ కార్యక్రమం లో అధ్యాపకులు ప్రసాద్, సమ్మయ. సదాశివ,రమేష్, సంధ్య, సదానందం పాల్గొన్నారు.

# పేదలందరికీ 58 జీవో ప్రకారం పట్టాలివ్వాలని ధర్నా



**నవతెలంగాణ-ఎన్జీవోస్‌కాలనీ**

సీపీఎంపార్టీ హనుమకొండ వెస్ట్ మండల కమిటీ ఆధ్వర్యంలో గోపాలపురం, సమ్మయ్య నగర్, ఇంజనీర్స్ కాలనీ, వాంబే కాలనీలలో కొన్నేళ్లుగా ప్రభుత్వ భూముల్లో ఇండ్లు వేసుకుని, నివాసం ఉంటున్న దళిత, గిరిజన, మైనార్టీ, బలహీన వర్గాలకు చెందిన నిరుపేదలకు 58 జీవో ప్రకారం ప్రభుత్వం పట్టాలివ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం హనుమకొండ తాసిల్దార్ కార్యాలయం ముందు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో భారీఎత్తున ధర్నా నిర్వహించారు ఈ ధర్నా కార్యక్రమానికి సీపీఎం హనుమకొండ మండల కార్యదర్శి వాంకుడోత్ వీరన్న అధ్యక్షత వహించగా, సీపీఎం జిల్లానాయకులు ఎం.చుక్కయ్య, టి.ఉప్పలయ్య, మంద సంపత్, ఎల్.దీప ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 1991లో సమ్మయ్య నగర్ 260 సర్వే నెంబర్లో 519 మంది గుడిసెలు వేసుకొనగా మరో 40 మందికి పట్టాలు ఇవ్వాల్సి ఉందన్నారు అలాగే 1995 నుండి ఇదే సర్వేనెంబర్ 260లో 25 మంది గుడిసెలు వేసుకోగా మరో 9 మందికి పట్టాలు ఇవ్వాల్సి ఉందన్నారు. 57వ డివిజన్ ఇంజనీర్స్‌కాలనీ నద్దినాల భూమిలో 2009 నుండి గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న వారందరికీ, ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, ఓటర్ గుర్తింపు కార్డులు, కరెంటు బిల్లులు అన్నిఅర్హతలు ఉన్న వ్రుటికీ, మిగిలిన వాళ్ళందరికీ పట్టాలు ఇస్తామని 2015లో ఒకసారి, 2022లో ఒకసారి ప్రభుత్వ రెవెన్యూ సర్వేయర్లు, ఇతర అధికారులు వచ్చి పేదలు నివాసమున్న ఇంటిని కొలతలు వేసి, ఇంటి ముందు ఫోటోలు తీసుకుని, ఆన్‌లైన్ చేయడం జరిగిందన్నారు. ఇటీవల ప్రభుత్వ ప్రజాప్రతినిధులు అక్కడక్కడ పట్టాలు పంపిణీ చేయడం జరిగింది కానీ ఈమూడు కాలనీలలో పట్టాలివ్వకుండా, అప్లయి చేసినవన్నీ రద్దయినాయని పేదలను మళ్లీ అప్లై చేసుకోవాలని కొంతమంది మధ్య దళారులు చెప్పగా, పేద ప్రజలు మళ్లీ అప్లై చేసుకోవడం జరుగుతుందన్నారు.

రద్దు కావడానికి కారణాలు రెవెన్యూ అధికారులు ఇప్పటివరకు చెప్పలేదు కాబట్టి శనివారం ధర్నా నిర్వహించి తహశీల్దార్ రాజేష్ కుమార్‌కు దరఖాస్తు ఇవ్వడం జరిగిందన్నారు సర్వే చేసినవన్నీ రద్దు కాలేదని, కొన్ని సర్వే నెంబర్లు పొరపాటుగా పడ్డాయని చెప్పారు. అదేవిధంగా గోపాలపురం ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 89లో గత సంవత్సరం క్రితం నుండి సుమారు పదిహేను వందల మంది గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న వారికి పట్టాలివ్వాలని డిమాండ్ చేస్తూ ఈ ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగిదన్నారు. వెంటనే సర్వేచేసి పట్టాలు ఇవ్వాలని, లేనియెడల సీపీఎం ఆధ్వర్యంలో పేదలందరిని సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమించాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఈకార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు, కుక్కముడి రవీందర్, పెద్ద వెంకటయ్య, మల్లెపు లింగమూర్తి, వల్లెపు రాజు, జీడిమెట్ల అరుణ, నాగెల్లి అనిత, బొట్ల లత, బొట్ల స్వామి దాసు, ఎన్. రజిత, జయశ్రీ, పేదలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా చేపట్టాలి : ఎమ్మెల్యే పెద్ది



**నవతెలంగాణ-నర్సంపేట**

ధాన్యం కొనుగోళ్ల వేగవంతంగా చేపట్టడానికి ఏజెన్సీలు, అధికారులు సమర్ధవంతంగా పనిచేయాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు.శనివారం క్యాంప్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో వ్యవసాయ శాఖ అధికారులు, కొనుగోలు, రవాణ ఏజెన్సీలతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా యాసంగి పంట సాగైందన్నారు. సీఎం కేసీఆర్ ముందు చూపుతో వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి 24 గంటల ఉచిత విద్యుత్తు సరఫరా, ప్రాజెక్టుల నిర్మాణం చేసి సాగు నీటిని అందించారన్నారు. నియోజకవర్గంలో పాకాల,రంగయ్య చెరువులోకి గోదావరి జలాలు తీసుకొచ్చామని, ఎస్సారెస్పీ కాల్వల ద్వారా చెరువులను నింపడం వల్ల ఒక లక్ష 20 వేల ఎకరాల్లో పంట సాగై రైతులు అధిక దిగుబడులు సాధించగలిగారని తెలిపారు. నియోజకవర్గంలో పీఏసీఎస్, ఐకేపీ, ఎఫ్‌పీవో, ఓడీసీఎంఎస్ ల ద్వారా 92 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.

రైతులు తెచ్చిన ధాన్యాన్ని వెను వెంటనే కొనుగోలు చేయడానికి టోకెన్‌లను ఇచ్చి కాంటాలు వేసి రైస్ మిల్లులకు తరలించాలన్నారు. రవాణ ఏజెన్సీలు తగిన వాహనాలను ఏర్పాటు చేయాలని ఇందుకోసం ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఎక్కడ ఆలస్యం, నిర్లక్ష్యం చేసినా రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని గుర్తించాలన్నారు. వర్షాలు కురిసేఅవకాశం ఉందని, త్వరిత గతిన కాంటాలు వేయాలని కళ్లాల వద్ద రైతులు తగు జాగ్రత్తలు తీసుకొనేలా అప్రమత్తం చేయాలన్నారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ వాత్సల్య , ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, సివిల్ సప్లయ్ డీఎం, డీఎస్‌వో జేడీ అగ్రికల్చర్, డీఏవో, ఏసీపీ, పీఏసీఎస్ చైర్మన్లు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

## జీలుగు విత్తనాలతో భూసారం పెంపు

**నవతెలంగాణ-టేకుమట్ల**

పంట పొలాలలో జీలుగు విత్తనాలు చల్లుకోవడం వలన భూసారం పెంపు ఉంటుందని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని రైతులు వరి పంట వేసే ముందు వరి పొలాల్లో జీలుగు విత్తనాలు తప్పనిసరిగా చల్లుకోవాలన్నారు. 30 కిలోల జీలుగు విత్తనాల బ్యాగు ధర సబ్సిడీ పోను రూ.842లకు మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం 1,2 లలో అందుబాటులో ఉన్నాయని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ బ్యాగు రెండున్నర ఎకరాలకు వస్తుందని వరి పంటకు 45 రోజుల ముందు దుక్కిదున్ని చల్లుకోవాలన్నారు.పూతదశలో దుక్కిలో కలియ దున్ను కోవాలని రైతులకు సూచించారు.

## కొనుగోలు కేంద్రాల్లో ఇష్టారాజ్యం

**నవతెలంగాణ-మహదేవపూర్**

హాదేవపూర్ మండలం చంద్రుపెల్లి గ్రామంలోని రైతులకు పండించిన దాన్యాన్ని అమ్ముకునేందుకు తీవ్ర అవస్థలుపడుతున్నామని రైతులు తెలిపారు. అక్కడి డిసిఎంఎస్ అధికారి రైతుల భూమిని ఆన్లైన్ లో నమోదు చేసుకోకపోతే సంచులు ఇవ్వడం లేదు. రైతుల భూమిని ఆన్లైన్ లో నమోదు చెయ్యడం డిసిఎంఎస్ అధికారి బాధ్యత. కానీ రైతుల భూమి ఆన్లైన్ లో నమోదు చేసుకొని రాక పోతే కొనమని అనడంతో రైతులకు ఎలాభూమిని ఆన్లైన్‌లో నమోదు చేసుకోవాలో తెలువక ధాన్యం ఎలా అమ్ముకోవాలో తెలువక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక జిల్లా కలెక్టర్‌ఈ సమస్యపై చర్య తీసుకొని పంటని సులువుగా అమ్ముకునేల చేయాలని చంద్రుపెల్లి గ్రామరైతులు కోరుతున్నారు.

## ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి



**నవతెలంగాణ-మహదేవపూర్**

మహదేవపూర్ మండలంలోని అన్నారం ఎంపీటీసీ పరిధిలోడిసిఎంఎస్ పరిధిలో నడుస్తున్నధాన్యంకొనుగోలు కేంద్రాల వద్దరైతులను ఇబ్బంది పెట్టి గోన్ని సంచులు రైతులు కావాలంటే ఓటీపి అడుగుతున్నారనిజిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అన్నారు ఎంపీటీసీమంచినీళ్ల దుర్గయ్య డిమాండ్ చేశారుఅన్నారం దాన్యం కొనుగోలు వద్ద సుమారు 20 25 లారీల లోడుపేరుకు పోయిందని రైతులకు గోన సంచులు అడిగితేఇవ్వడం లేదని మహాదేవపూర్ కి వెళ్లిరైతులు ఓటిపి తెలుసుకోవాలనిడీసీఎం చధికారులు దళారులు రైతుల ఇబ్బంది పెడుతున్నారనఆయన ఆరోపించారు శనివారం ఆయన అన్నారం దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడుతూ రైతులకు సకాలము తూకం వేయకపోవడం గోనెసంచ్చులులేకతాలూ పేరుతోరైతులను ఇబ్బంది పెడుతున్నారనిఆయన ఆరోపించారు వెంటనే జిల్లాకలెక్టర్ జోక్ చేసుకొని రైతులకు న్యాయం చేయాలనిఆయన కోరారుఒకపక్క రాష్ట్ర పౌరసర్పల శాఖ మంత్రి గంగుల కమలాకర్తాను పేరుతో రైతులను మోసం చేయొద్దని ఆదేశాలు ఇచ్చినప్పటికీ మంత్రి ఆదేశాలు బేకాతర చేస్తున్నారని ఆయన ఆరోపించారు రైతులకు న్యాయం చేయక పోతే మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న హెచ్చరించారు

## ట్రాక్టర్ యూనియన్ సభ్యుల ఆర్థిక చేయూత



**నవతెలంగాణ-చిట్యాల**

కైలాపూర్ గ్రామ పంచాయతీ శివారు శాం తినగర్ గ్రామానికి చెందిన దాన వీన తిరుపతి ఇల్లు ప్రమాద వశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి శనివారం కాలి పోవడంతో తక్షణ ఆర్థిక సాయం క్రింద తోటి ట్రాక్టర్ యూనియన్ సభ్యులు స్పం దించి రూ.40 వేలు ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యూనియన్ నాయకులు మడికొండ రవీందర్రావు మాట్లాడుతూ తోటి మిత్రుడి ఇల్లు ప్రమాదవశాత్తు కాలిపోవడం చాలా బాధా కరమని విచారణ వ్యక్తం చేశారు సందర్శించి అతనిని పరామర్శించి భరోసా క ల్పించి తక్షణ సహాయం కింద 40000 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు ఇల్లు కాలిన రెండు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో ట్రాక్టర్‌యూనియన్ నాయకులు చింతకుంట రామాయపల్లె కైలా పూర్ చెందిన ట్రాక్టర్ యూనియన్ సభ్యులు తమకు తోచిన సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో డ్రైవర్లు యజమాను తదితరులు పాల్గొన్నారు.

## వెల్‌నెస్ సెంటర్‌గా గుర్తించాలి

**నవతెలంగాణ-మహాదేవపూర్**

మహదేవపూర్ మండలంలోని మహాదేవపూర్ అంబట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సూరారం ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలోని సూరారం గ్రామ పంచాయితి, రాపల్లి కోట గ్రామ పంచాయితిల ఆధ్వర్యంలో శుక్రవారం సూరారం గ్రామ సర్పంచ్ నాగుల. లక్ష్మారెడ్డి సెక్రటరీ గా అధ్యక్షత వహించి "జన ఆరోగ్య సమితి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ జన ఆరోగ్య సమితి తీర్మాన సమావేశంలో సూరారం ఆరోగ్య ఉప కేంద్రంను వెల్‌నెస్ సెంటర్‌గా గుర్తించి ప్రత్యేక సదుపాయాలతో ఆరోగ్యసేవలు అందించుటకై కావలసిన వైద్య వస్తు పరికరాలు కొనుగోలు ఖర్చు చేయుటకొరకు జన ఆరోగ్య సమితి సమక్షంలో ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగినది. హాజరు అయిన జన ఆరోగ్య సమితి తీర్మాన కమిటి సభ్యులు సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డిఆరోగ్యశాఖ సూపర్వైజర్ మసకలి అసిస్టెంట్ టు సత్యనారాయణఏ ఎనఎం లు కనకదుర్గ శైలజగ్రామ కార్యదర్శి అంజలి అంగన్వాడి టీచర్ శోభఆశ వర్కర్లుకరోబార్ రాజమౌళి ఉన్నారు

## ఘనంగా బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవం

**నవతెలంగాణ-మల్హర్‌రావు**

మండల కేంద్రమైన తాడిచెర్లలో బొడ్రాయి ప్రతిష్టాపన వేడుకలు అత్యంత వైభవోపేతంగా శనివారంముగిశాయి. దేవతామూర్తి విగ్రహాలను, నృత్యాలు, మంగళహరతులతో ఊరేగింపుగా తీసుకొచ్చారు. గ్రామ దేవతలైన బొడ్రాయి, భూలక్ష్మీ, మహాలక్ష్మీ, పోచమ్మ, పోతారాజుల విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహించునట్లుగా కమిటీ సభ్యులు చెప్పారు.మొదటిరోజు గోపూజ,యాగశాల ప్రవేశం, మహాగణపతి గౌరి పూజ, రెండవరోజు మండప పూజ, మూలమంత్ర హెూమం, శనివారం విగ్రహ ప్రతిష్టాపన, గర్భశుద్ధి కార్యక్రమాలు నిర్వహించునట్లుగా తెలిపారు.విగ్రహ ప్రతిష్ఠ అనంతరం మధ్యాహ్నం కాపురం బ్లాక్-1 ఉపరితలంలో బొగ్గు తవ్వకాలు చేపట్టిన ఏఎమ్మార్ కంపెనీ ఆధ్వర్యంలో 3వేల మంది సందర్శకులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు..ఈ కార్యక్రమానికి గ్రామంలోని సందర్శకులు పెద్ద సంఖ్యలో హాజరై తీర్ద ప్రసాదాలు స్వీకరించి, దేవతామూర్తుల కపకు పాత్రులు అయ్యారన్నారు.శనివారం రాత్రి 9 గంటల నుంచి ఆదివారం ఉదయం 4 గంటల వరకు గ్రామ కట్టడి (బలి) ఉంటుందన్నారు. ఆ సమయంలో గ్రామ ప్రజలు ఎవరు బయటకు వెళ్లకూడదని, బయటి వారు ఉరిలోకి రకూడదన్నారు.

## మన జీవనశైలి మార్చేద్దాం

**నవతెలంగాణ-మహదేవపూర్**

తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి వరంగల్ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం పర్యావరణహిత జీవనశైలిపై అవగాహన కార్యక్రమము నిర్వహించారు. పర్యావరణంపై ప్రతి గ్రామ పౌరుడికి అవగాహన అవసరమని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బి.రాణిబాయి, జెడ్పీటీసీ గుడాల అరుణ,గ్రామ కార్యదర్శి సమ్మయ్య, జిల్లా గ్రంథా లయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, నాయకులు, గ్రామస్తులు, గ్రామ పంచా యతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లుల సంఖ్య పెంచాలి : ఎంపీపీ



**నవతెలంగాణ-మల్హర్‌రావు**

ధాన్యం వేగంగా విక్రయించడానికి రైస్ మిల్లుల అలర్ట్ పెంచాలని మండల ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం మం డల కేంద్రమైన తాడిచెర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూపాల పల్లి జిల్లాలో 288 పైగా, మండలంలో 12 కొనుగోలు కేంద్రాలు ఉంటే ధాన్యం విక్రయించడానికి ప్రభు త్వం కేవలం 6 రైస్ మిల్లలను మాత్రమే కేటాయిస్తే ధాన్యం కొనుగోలు చేయడానికి ఎలా సాధ్యమవుతుందో చెప్పాలని ప్రశ్నించారు. రై తు లు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని విక్రయించడానికి కొనుగోలు కేంద్రాల్లో పోస్తే రైస్ మిల్లుల అలెర్ట్, లారీలసకాలంలో రాక నిర్వాహకులు కొనుగోలు చేయకపోవడంతో రోజుల తరబడి కల్లాల్లో రైతులు పడిగాపులు కాస్తున్నట్లుగా తెలిపారు. రైస్ మిల్లుల అలర్ట్ మెంట్ తక్కువగా ఉండటంతో లోడింగ్ తో వెళ్లిన లారీలు రోజుల తరబడి ఆన్ లోడ్ కాక రైతులు ఇబ్బందులకు గురువుతున్నట్లుగా వాపోయారు. రైతులు పం డించిన ప్రతి వరిధాన్యం గింజ కొనుగోలు చేస్తామని ప్రభుత్వం గొప్పలు చెప్పడ మే తప్పా ఆచరణకు నోచుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రక్కనున్న పెద్దపల్లితోపాటు ఇతర జిల్లాల రైస్ మిల్లుల అలర్ట్ చేసి ధాన్యం సేకరించడంలో వేగం పెంచాలని విజ్ఞప్తి చేశారు.లేదంటే రైతుల పక్షాన కొనుగోలు కేంద్రాల్లో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



**నవతెలంగాణ-చెన్నారావుపేట**

షాందాసిని ఫౌండేషన్ సాయి బాబా షిరిడి సహకారంతో శనివారం మండల పరిధిలోని కోనాపురం గ్రామంలో శ్రీధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కళ్ళెపు శోభారాణి ఆధ్వర్యంలో సర్పంచ్ వెల్ది సుజాతసారంగం ముఖ్యఅతిథిగా పాల్గొని నీరుపేద పిల్లలకు, వృద్ధులకు దుప్పట్లు, నోట్ బుక్స్, కంబాక్స్‌లు, పలకలు, పెన్నులు, పలురకాల పండ్లు పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ సుజాత, సంస్థ చైర్మన్ శోభారాణిలు మాట్లాడుతూ షాందాసిని ఫౌండేషన్ సాయిబాబా షిరిడి వారు మా సంస్థతో పాటు భారత దేశ వ్యాప్తంగా ఎన్నో స్వచ్ఛంద సంస్థలకు వారి అమూల్యమైన సహకారం అందిస్తూ నిరుపేదలకు, అనాథలకు, అభాగ్యులకు, వృద్ధులకు ఎన్నో రకాల వస్తువులు, రేషన్ అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతూ ఎనలేని నిస్వార్థ సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెలుతున్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ నరసింహారావు, వార్డ్ మెంబర్ చిలివేరు చిరంజీవి, మాజీ సర్పంచ్ శోభ, తిరుమలేష్, సంస్థ కోఆర్డినేటర్ ఈదునూరి రమేష్, యువజన సంఘ సేవకులు కళ్లెపు ప్రణీత్, కిరణ్, హేమంత్, అరుణ్, వినయ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే చల్లా

### నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**నవతెలంగాణ-నడికూడ**

మండలంలోని నర్సక్కపల్లి గ్రామంలో 25 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని శనివారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని, బీఆర్ఎస్ పార్టీ తో అభివృద్ధి సాధ్యమని, గ్రామ పంచాయితీలు బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో మెరుగు పడ్డాయి. పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. కుల వృత్తులను ప్రోత్సహిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్. ప్రభుత్వమని అని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజల సంక్షేమ కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. పల్లెలను సుందరీకరణ చేయడం కోసం అనేక పథకాలు, నిధులు విడుదల చేస్తున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం. తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలు దేశంలోనే అగ్ర స్థానంలో నిలుస్తున్నాయని దానికి కారణం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనలే మనకు అవార్డుల రూపంలో అందిస్తున్నాయని తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ వీఆర్ఏలను రెగ్యులరైజ్ చేయడానికి ఉత్తర్వులు జారీ చేయడంతో కృతజ్ఞతగా వీఆర్ఏలు ఎమ్మెల్యేని సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే కూతురు వివాహ వేడుకకు అందరూ రావాలని ఆహ్వాన పత్రిక చల్ల దంపతులు నాయకులకు, గ్రామస్తులకు అందజేశారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తిప్పర్తి సాంబశివరెడ్డి, ఎంపీటీసీ బుర్ర దీప దేవేందర్, ఎంపీపీ మచ్చా అనసూర్య రవీందర్, జడ్పీటీసీ కోడపాక సుమలత కరుణాకర్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దురుశెట్టి చంద్రమౌళి, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఎంపీఓ అఫ్జల్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బొల్లె భిక్షపతి, నాగిరెడ్డి, జైపాల్ రెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు బొల్లారం అనిల్, పరకాల యూత్ మండల అధ్యక్షుడు సనత్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎంపి భూషణ్ సెరన్ సింగ్‌ని అరెస్ట్ చేయాలి

### ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొరిమి సుగుణ



**నవతెలంగాణ-భూపాలపల్లి**

బిజెపి ఎంపీ శేష్ భూషణ్ సెరన్ సింగ్‌ను వెంటనే అరెస్టు చేయాలని ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొరిమి సుగుణ డిమాండ్ చేశారు. శనివారం కలెక్టర్ కార్యాలయలో భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో బీజేపీ ఎంపీ భూషణ్ శరణసింగ్‌పై చర్యలు తోసుకోవాలని వెయ్యి మంది తో కూడిన సంతకాలతో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కోరిమి సుగుణ మాట్లాడుతూ మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు గురిచేసిన బిజెపి ఎంపీ శరణ్ సింగ్ ను వెంటనే అరెస్టు చేసి,కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. అంతేకాకుండా అతనిని ఎంపీ పదవి నుండి బర్తరపు చేయాలని కోరారు.గత నెల రోజుల నుండి మహిళా రేజర్లు క్రీడాకారులు ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా పోరాటం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడంలేదని తెలిపారు. మహిళా రేజర్ల కమిటీ నుండి పూర్తిగా భూషణ్ శరణ్ సింగ్ తొలగించాలని డిమాండ్ చేశారు. మహిళా రేజర్ల కు న్యాయం జరిగే వరకు మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోరాటాలు చేస్తామని సుగుణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పుప్పాలవనిత, పొనగంటి లావణ్య, పెద్దమముల సంధ్య, పల్లెర్ల రజిత, చోటు, షాజియా తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బపై అప్రమత్తంగా ఉండాలి

**నవతెలంగాణ-కాటారం**

వేసవి కాలంలో వడదెబ్బపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బి ఆర్ ఎస్ సబ్ డివిజన్ యూత్ అధ్యక్షులు కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రోజు రోజుకు ఎండలు పెరుగుతున్నందున ప్రజలు వడదెబ్బకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు. వడదెబ్బ కారణంగా శరీర ఉష్ణోగ్రతలు తీవ్రంగా పెరగడం, తీవ్రమైన తలనొప్పి, నాడివేగంగా కొట్టుకోవడం, శరీరంలోని నీటి శాతం కోల్పోవడం, నాలుక ఎండిపోవడం లాంటి లక్షణాలు ఉన్నట్లయితే సన్ స్ట్రోక్ గురైనట్లు గ్రహించాలని తెలిపారు. మధ్యాహ్నం 12గంటల నుండి నాలుగు గంటల మధ్యలో ఎట్టి పరిస్థితిలో ఇండ్ల నుంచి బయటకు రావద్దని, చిన్నారులు, వయోవృద్ధులు ఇంటికి పరిమితం కావాలని పేర్కొన్నారు.

ఎండలో పనిచేసే కార్మి కులు తరచుగా నీటితోపాటు ఓఆర్ఎస్ ద్రవణాన్ని తీసుకోవాలని తద్వారా వడ దెబ్బ నుండి శరీరాన్ని కాపాడుకోవచ్చునని అన్నారు. ప్రజలు తగు జాగ్రత్తలు తీసు కొని ఈ వేసవి కాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. గత పది రోజులు గా ఎండ తీవ్రత విపరీతంగా పెరిగిందని అవసరమైతేనే ప్రజలు బయటకు రావాలని అన్నారు. రైతులు సాధ్యమైనంతవరకు ఉదయం పని చేసుకుని మధ్యా హ్నం విశ్రాంతి తీసుకోవాలని అన్నారు. జాగ్రత్తలు పాటించడం వల్ల వడదెబ్బ నుండి దూరంగా ఉండొచ్చునని సబ్ డివిజన్ ప్రజలకి విజ్ఞప్తి చేశారు.

నవతెలంగాణ
ములుగు, జనగామ, మహబూబాబాద్
ఆదివారం 21 మే 2023
8

## కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి

**నవతెలంగాణ-మహబూబాబాద్**

గొర్రెల, మేకలు పెంపకం దారులకు రెండో విడత గొర్రెల పంపిణీ నగదు బదిలీ కోసం మే 22 తేదీన కలెక్టరేట్ ముందు నిర్వహించే ధర్నాలను జయప్రదం చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ పిలుపు నిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకం మొదటి విడత పూర్తయి మూడు సంవత్సరాలు దాటుతున్న రెండో విడత గొర్రెల పంపిణీ చేయలేదన్నారు. గొల్ల కురుమలు జిల్లాలో కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాకు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని వారు పిలుపు నిచ్చారు.

## ఆర్థిక సహాయం



**నవతెలంగాణ-నెల్లికుదురు**

బాల్యం నుంచి పదవ తరగతి వరకు కలిసిమెలిసి చదువుకున్న తోటి స్నేహితుడు పక్షవాతంతో బాధపడుతుండడంతో మిత్రులు స్పందించి ఆర్థిక సహాయం అందించారు. ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామానికి చెందిన పోలోజు రాంబాబు కొంతకాలంగా పెరాలసిస్‌తో బాధపడుతున్నాడు. ఈయనతో బాల్యం నుంచి కలిసిమెలిసి విద్యాభ్యాసం చేసిన 1985-86కు చెందిన 10వ తరగతి బ్యాచ్ మిత్రులు శనివారం 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో తిరునగరి కృష్ణమాచారి, ఎక్సైజ్ హెడ్‌కానిస్టేబుల్ వద్దిరాజు వెంకటేశ్వర్లు, సీనియర్ జర్నలిస్టు పంజాల వాసుదేవ్, వద్దిరాజు చిన్న వెంకన్న, బైరు మల్లేశం గౌడ్, పరిపాటి నర్సిరెడ్డి, సిహెచ్ యాకన్న ,బైరు వెంకటేశ్వర్లు, డి.యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

**నవతెలంగాణ-నెల్లికుదురు**

మహబూబాబాద్ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరుపాటి వెంకటరెడ్డి జెడ్పీటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు తెలిపారు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం ప్రభుత్వ దావాఖానలో రోగులకు పళ్ళను పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జెల్లా వెంకటేష్, స్థానిక సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి, ఎంపీటీసీ వెన్నకుల వాణి శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ కాసం లక్ష్మీ చంద్రశేఖర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా మండల కోఆర్డినేటర్లు బాలాజీ నాయక్ వెంకటేశ్వర రెడ్డి, యాసం రమేష్, మండల కోఆప్షన్ సభ్యుడు రహిమాన్, నాయకులు బోళ్ళ లింగమూర్తి, సోషల్ మీడియా ఇన్చార్జిలు ఎడ్ల మహేష్, మట్టా వెంకటరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, రైతు కోఆర్డినేటర్లు, యూత్ మండల నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### రక్తదాతలకు ప్రశంసా పత్రాలు...




**నవతెలంగాణ-మహబూబాబాద్**

మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ జన్మదినోత్సవ వేడుకలు శనివారం మహబూబాబాద్‌లో అట్టహాసంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా మహబూబాబాద్ పట్టణంలోని ఐఎంఏ హాల్‌లో 306 మంది యువకులతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదాతలకు ఎమ్మెల్యే శంకర్ నాయక్ సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి ప్రశంస పత్రాలు అందజేశారు. ఎమ్మెల్యే జన్మదినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ పట్టణంలో శ్రీరామ మందిరంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, కొరివి మండల కేంద్రంలో శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం, గుండాతిమడుగు గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. పట్టణంతో పాటు వివిధ గ్రామాలలో మండలాలు నియోజకవర్గ వ్యాప్తంగా భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. 23వ వార్డులో వార్డు కౌన్సిలర్ మారినేని శ్రీదేవి రఘు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పేదలకు పంచారు 24 వ వార్డులో మారినేని వెంకన్న ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు, మార్నేని వెంకన్న, నాయిని రంజిత్, గుండా రాజశేఖర్, తేళ్ల శ్రీను, చిట్యాల జనార్ధన్, గోగుల రాజు, మార్నేని రఘు, సుధాగాని మురళి , యాళ్ల మురళీధర్ రెడ్డి, గుండ్లపెల్లి వీరేందర్, నవీన్, యశ్వంత్, భరత్ పాల్గొన్నారు.

## సోమన్నను దర్శించుకున్న జడ్జి



**నవతెలంగాణ-పాలకుర్తి**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామిని రంగారెడ్డి జిల్లా కోర్టు సీనియర్ సివిల్ జడ్జి కొలకలపల్లి ఆంజనేయులు కుటుంబ సభ్యులతో శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు .అనంతరం అర్చకులు జడ్జి దంపతుల స్వామివారి శేషవస్త్రాలతో సన్మానించి ప్రసాదం అందజేశారు.ఈకార్యక్రమంలో ఈఓ బి.లక్ష్మీ ప్రసన్న, అర్చకులు దేవగిరి లక్ష్మన్న, నాగరాజు, సిబ్బంది అశోక్,అగ్రి లీగల్ ఎయిడ్‌క్లినిక్ పిఎల్‌వి కనుకుంట్ల కన్నయ్య, అశోక్ పాల్గొన్నారు.

## పసరలో ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలు



**నవతెలంగాణ-గోవిందరావుపేట**

మండలంలోని పసర గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా శనివారం విద్యుత్ సబ్ స్టేషన్ ఏరియాలో పిచ్చి మొక్కల తీసివేసే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సర్పంచ్ ముద్దబోయిన రాము కార్యదర్శి శరత్ బాబులు తెలిపారు. ఈ సందర్భంగా కార్యదర్శి శరత్ మాట్లాడుతూ ఈనెల 22 వరకు ఈ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను యధావిధిగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గ్రామపంచాయతీ పరిధిలో వీధులలో పిచ్చి మొక్కలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. మురుగునీరు నిలువ ఉన్న ప్రాంతాలను కూడా గుర్తించి శుభ్రపరచనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పారిశుధ్య లోపం ఉన్న ప్రాంతాలను గుర్తిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు యల్లముల అనూష రాజశేఖర్, పంచాయతీ సిబ్బంది కుమార్, సీతారాములు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జోరు గాలి... హోరు వాన... బీభత్సం









**నవతెలంగాణ-గోవిందరావుపేట**

జోరుగాలి హోరు వాన మండలంలో బీభత్సం సృష్టించాయి.శనివారం సాయంత్రం 6 గంటల నుండి ఏడు గంటల వరకు గాలివాన బీభత్సం సృష్టించింది. మచ్చాపూర్ సమీపంలోని ఆదిత్య ఇండస్ట్రీస్ బాయిల్డ్ రైస్ మిల్ షెడ్ గాలికి లేచిపోయింది. ఇలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో యాజమాన్యం ఊపిరి పీల్చుకుంది. మండలంలోని పసర గ్రామంలో పోలీస్ స్టేషన్ సమీపంలో సయ్యద్ ఆసీన ఇంటిపై చెట్టు కూలింది. పెద్ద శబ్దం రావడంతో కుటుంబ సభ్యులంతా బయటకు పరుగులు తీశారు. ఇంట్లో ఉన్న సరుకులు బట్టలు అన్ని తడిచిపోయాయి. రహదారుల్లో పెద్దపెద్ద వృక్షాలు నేల వాలి రాకపోకలకు అంతరాయం కలిగించాయి. విద్యుత్ సరఫరాకు కూడా అంతరాయం ఏర్పడింది.

### కాల్వపల్లిలో కూలిన ఇండ్లు, ఇరిగిపోయిన వీధిలైట్లు

**నవతెలంగాణ-తాడ్వాయి**

ములుగు తాడ్వాయి మండలంలోని కాల్వపల్లి గ్రామంలో శనివారం సాయంత్రం గాలి దుమారం చెలరేగింది. శనివారం సాయంత్రం ఒక్కసారిగామబ్బులు కమ్ముకొని చల్లటి గాలులు వీచిన మరుక్షణమే గాలి దుమారం చెలరేగింది. గాలి దుమారం బీభత్సానికి కాల్వపల్లిలో ఇళ్లపై ఉన్న రేకులు కొట్టుకుపోయాయి. సుమారు 25 నుండి 30 ఇళ్లు నేలమట్టమయ్యాయి. కడవెండి రాజు అనే వ్యక్తి ఇంటిపై తాడిచెట్టు పడడంతో తీవ్ర గాయాలయ్యాయి అతన్ని వైద్యం కోసం హాస్పిటల్‌కి తీసుకెళ్లారు. వీధిలైట్ల మొత్తం విరిగిపోయాయి. ఇంజన్లో కరెంటు ఉంది కానీ వీధులలో రహదారులు చీకటిగా మారాయి. రహదారులు మొత్తం చెట్లు పడిపోయి నానా బీభత్సంగా మారాయి.

### సహాయక చర్యలు అందించిన తాడ్వాయి సర్పంచ్

తాడ్వాయి మండల కేంద్రంలో సర్పంచ్ ఇరుప సునీల్ దొర కాల్వపల్లిలో గాలి దుమారం, వర్ష బీభత్సం సృష్టించిన విషయం తెలుసుకుని హుటాహుటిన కాల్వపల్లికి చేరుకొని రోడ్డుపై ఉన్న చెట్లనున్నరకి రహదారులు క్లియర్ చేసి సహాయక చర్యలు చేపట్టారు. చెట్లు మీద పడి గాయపడిన వారిని వైద్య నిమిత్తం హాస్పిటల్‌కు పంపించారు. కాల్వపల్లి గ్రామంలో గాలి బీభత్సానికి ప్రమాదానికి గురైన ఊరిని గ్రామస్తులను కాపాడినందుకు సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, వారి స్నేహ బృందానికి గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. కాగా గాలి ద్వారానికి నష్టపోయిన కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందించాలని తాసిల్దార్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు.

## కంటతడిపెట్టిన 'వద్దిరాజు' కుటుంబం



**నవతెలంగాణ-నెల్లికుదురు**

మండలంలోని రావిరాలకు చెందిన గోరంట్ల భద్రయ్య(52) శుక్రవారం రోడ్డు ప్రమాదంలో చెన్నైలో మృతిచెందగా శనివారం ఆయన మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకురాగా గాయత్రి గ్రూప్ అఫ్ కంపెనీలో పనిచేసే భద్రయ్య మరణ వార్త తెలుసుకున్న రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, సోదరులు కిషన్, దేవేందర్, వెంకన్న కుటుంబ సభ్యులు, మహబూబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్, మహబూబాద్ ఎంపీ మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి మృత దేహాన్ని సందర్శించి తీవ్ర దిగ్భాంతి వ్యక్తం చేశారు. ఎంపీ రవిచంద్ర, కిషన్ సోదరులు అంతిమయాత్రలో పాల్గొని స్వయంగా పాడేమోసి దాహన సంస్కారాల్లో పాల్గొన్నారు. ఎంతో నమ్మకస్తుడిగా ఉండే భద్రయ్య మరణం ఎంతో కలిచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

### మృతదేహాన్ని సందర్శించిన పలువురు...

భద్రయ్య మృతదేహాన్ని మార్క్ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ మర్రి రంగారావు, జడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రరావు, జిల్లా ఉపాధ్యక్షులు నల్లని పాపారావు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎదల్ల యాదవరెడ్డి, వైయస్సార్ టిపి ఉమ్మడిజిల్లా అధ్యక్షుడు నాడేం శాంతి కుమార్, మున్నూరు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, ఖమ్మం జిల్లా టి యూడబ్ల్యూజే(143)యూనియన్ అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు పార నాగేశ్వరరావు, ఎంకెజేయూ జిల్లా గౌరవ అధ్యక్షులు మద్ది వెంకటేశ్వర్లు, సర్పంచ్లు ఉబ్బని అనిల్, దార్ల రామ్మూర్తి, కేసముద్రం సహకార సంఘం అధ్యక్షులు దీకొండ వెంకన్నతో పాటు పెద్ద ఎత్తున ప్రజలు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి బియ్యం అందజేత



**నవతెలంగాణ-తాడ్వాయి**

గత రెండు రోజుల క్రితం మండలంలోని వీరాపూర్‌లో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పెనక విశ్వనాథం కుమారుడు పెనక వినోద్ మృతిచెందగా వారి కుటుంబాన్ని శనివారం మండల ప్రత్యేక అధికారి, జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య సందర్శించి ఓదార్చారు. ప్రత్యేక అధికారి అప్పయ్య వారి కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. విద్యార్థి పెనక వినయ్ దశదినకర్మకు అరకింట బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి అప్పయ్య మాట్లాడుతూ విద్యార్థి పెనక వినోద్ కుటుంబానికి ప్రభుత్వం నుండి రావలసిన సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీరెల్లి సర్పంచ్ జాజ చంద్రం, రంగాపూర్ సర్పంచ్ ఇర్ప అశ్విని సూర్యనారాయణ, బిఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షులు నూశెట్టి రమేష్, ఐబిడిఈ సదయ్య, ఎంపిఓ జాల శ్రీధర్‌రావు, రిటైర్డ్ ఎంపిఓ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ రెహమాన్, బిఆర్ఎస్ నాయకుడు బాసాని రామకృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అసంఘటిత కార్మికులకు అండగా న్యాయ సేవాధికార సంస్థ



**నవతెలంగాణ-ములుగు**

అసంఘటిత కార్మికులకు అండగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఉంటుందని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి.మాధవి తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కార్మిక శాఖ సమన్వయంతో బండారుపల్లిలోని ఇటుక బట్టీలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి మాధవి ఇటుక బట్టీలలో పనిచేస్తున్న వలస కూలీలతో మాట్లాడి, అక్కడ వారికి అందుతున్న సౌకార్యాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న వలస కార్మికుల పనివేలలు, జీతభత్యాలు, విద్యుత్ సౌకర్యం,ఆహారం, మంచి నీటి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే వారికి కులీ డబ్బులు సమయానికి వస్తున్నాయా, అందరికీ బ్యాంక్ అక్కౌంట్స్, ఆధార్ కార్డులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అసంఘటిత కార్మికులకు ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సు అవగాహన కార్యక్రమంలో మాధవి మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం అనేది సామాన్యుడి చట్టబద్దమైన హక్కు అని, అవసరమైనప్పుడు నిరుపేదలు ఈ ఉచిత న్యాయ సహాయం వినియోగించుకోవాలని జడ్జి కార్మికులకు సూచించారు. అనంతరం జిల్లా సహాయ కార్మిక అధికారిణి వినోద మాట్లాడుతూ అసంఘటిత రంగంలోని కార్మికులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ కార్మికులు తమ పిల్లలు చిన్న వారైతే స్థానికంగా ఉన్న అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని, పెద్ద పిల్లలని స్థానికంగా ఉన్న పాఠశాలలకి పంపాలని సూచించారు. పనికి మాత్రం పంపవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి జె.ఓంకార్, అవుట్ రీచ్ వర్కర్ భూక్య రాజు, కార్మిక శాఖ సిబ్బంది, ఇటుక బట్టీ యజమాని వెంగయ్య,70 మంది ఒడిషా వలస కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ వెల్నెస్ సెంటర్ తనిఖీ చేసిన డాక్టర్ అప్పయ్య



**నవతెలంగాణ-తాడ్వాయి**

మండలంలోని రంగాపూర్ హెల్త్ వెల్నెస్ సెంటర్‌ను జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య, స్థానిక సర్పంచ్ ఇర్ప అశ్విని సూర్యనారాయణతో కలిసి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎం.ఎల్.హెచ్.పి, వైద్య సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా అల్లెం అప్పయ్య మాట్లాడుతూ వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. పేద ప్రజలకు నమ్మకం కలిగించేలా నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. ప్రజల ఆరోగ్యం ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు.